కావ్యకుండిక

కావ్య సందోహము

(

ప్రథమ సంపుటి

894827
SUB

ఎప్రోలు సుబ్బారావు

لا دا

కావ్యకుండిక

షష్ట్యబ్దపూర్తి ముద్రణము



AOUA102B112

కావ్య కుండిక

రాయప్రోలు సుబ్బా రావు

DR. B.R AMBEDKAR OPEN UNIVERSITY
UNIVERSITY - LIBRARY
N10572

V.R. NARLA MEMORIAL LIBRARY
V.R.NARLA
D.P.R.I.
Acc. No.
10572


. లలితా కుటీరము .
మారేడుపల్లి . సికంద్రాబాద

సర్వ స్వామ్యములు కవివి

మష్టి పూర్తి ముద్రణ 1953

894.8271
SUB

సాహితీ సమితి ప్రకాశితము



. భారతీ . ప్రెస్ . తెనాలి .

ఇదం గురుభ్యః పూర్వేభ్యో
నమోవాకం ప్రకాస్మహే
వందేమ దేవతాం వాచం
అమృతా మాత్మనః కలామ్ !

సహస్ర పరమా దేవీ
శతమూలా శతాంకురా
తనోతి రసమంగల్యం
విశ్వం కవి విపంచికా,

★

అనుక్రమణిక

		పుట
	ఆంధ్రావళి :	1
౧.	ఉగాది వందనము	5
	శ్రీముఖ	5
	ధాత	7
	బహుధాన్య	9
౨.	ప్రబోధము	11
	జన్మభూమి	13
	పుస్తకము	15
	ఆంధ్రమాత	17
	తమ్ముడా !	20
	ఆంధ్ర !	23
	తెనుగు తల్లి	29
	ఆచారము	32
	తెనుగు మాన్యము	35
	కీలకము	39
౩.	ప్రతిభా చక్రము	41
	శ్రీ రవీంద్ర కవి	41
	శ్రీ శివ శంకర శాస్త్రి	44
	శ్రీ సరోజినీ దేవి	46
	ఆచార్య రాధాకృష్ణ	48
	కృష్ణరాయ - నాగేశ్వరులు	51
	రామ లింగా రెడ్డి	56
	కలియుగారునుడు	58

		పుట
౪.	సాధు శోధన	60
	మహాత్త	60
	ప్రతిబింబము	62
	బుద్ధ భిక్ష	63
	ఉత్తరాశ్వాసము	67
౫.	గేయ గుచ్ఛము	69
	వసంతము	69
	సంక్రాంతి	74
	ప్రభాతము	78
	యాత్ర	81
	పాల బొన	84
	చిల్క	85
	సత్తాకజయంతి	91
౬.	జడకుచ్చులు	93
	శుక్తి	95
	పూజ	99
	విరహవీథి	101
	పిలుపు	102
	మధుమాలి	103
	ప్రవాసరాధిక	107
	సభీ సంవరణము	109
	ఒక మాట	113
	తిలకము	116
	గీతాం దేహి	119
	ధ్యాని బుద్ధ ప్రతిమ	122

	పుట
ధ్యాన గీతము	123
వసంత వికాసము	130
శేష చైత్రము	134
పూవు	136
మేఘము	139
కవిత	141
ఎవరు ?	144
కోయిల	159
కనకము	166
ధ్వన్యాలోకము	175
రాధ పిలుపు	182
అమృతవార్త	184
౭. లలిత	189
౮. తృణ కంకణము	225
౯. కష్ట కమల	251

ఆంధ్రావళి

٩٥٤٠٩٦

मातृ गीता

नमो मंगळश्री महामातृभूमे
नमो भारताख्या सवित्रीललामे

नम स्ते हिमाहार्य धम्मिल्लतारा
नम स्ते त्रिवेणीभरक्षीरधारा

अलं दीप्यते तावकीना पताका
त्रिवर्णायिताकूत चक्रप्रतीका

ज्वलन्ती तवक्षात्र शस्त्रास्त्रमाला
वृणीते स्वयं शांति मक्रूरशीला

ध्रुवं ते प्रजा रामराज्यं स्वतंत्रम्
परं ते ह्यहिंसा मुखस्त्रीय मंत्रम्

प्रशाम्यंतु चान्नाम्बरक्षामखेदाः
विनश्यंतु राष्ट्रप्रजामित्रभेदाः

अशोकं भवे दार्तिजुष्टं प्रपंचम्
चिरं वर्धतां भारतीयं चरित्रम्!

*

గురువులు, శబ్ద బ్రహ్మ
స్వరూప లలితా శ్రయులు, రసవదిష్టార్థ
స్ఫుర దమృత కంఠులు, కవీ
శ్వరులు, తదుద్బుద్ధ చరణ చరితము నెంతున్.

తాతల్ తండ్రులు ధర్మకర్మ
పరతంత్ర స్వప్రవృత్తిన్ నిజ
ఖ్యాతిన్ గాంచిరి; కాని మామక
తపఃకల్యాణి ఈయాంధ్ర
భాషాతోద్యశ్రుతిలో లయించినది,
అస్మన్నవ్య వాచా సరః
ప్రాతఃపద్మ మరంద భాండ మిదె
అంబా! స్వీకరింపంగదే!

*

౧

ఉగాది వందనము

శ్రీ ము ఖ

ఋతువున కొక్కరూపు సవరించి, అహర్నిశ లన్ తెరల్ యథో
చితముగ లేచి వ్రాలగ, కుశీలవులై నటియింప ప్రాణిసం
హతి సుఖదుఃఖరంగముల, నాదియు నంతము లేక సాగు నీ
స్తుతిమ దదృష్టకాల నయచోదన కంజలి నిత్తు నర్మిలిన్.

చిన్ని తెలిచుక్క లద్దిన వన్నెపాగ
లెగయ సిగలన్, సుగంధ సమృద్ధి నఖిల
దిశలు తలదిమ్ము లోవ, నే తెంచె నింబ
వృంత సుమ తోరణములతో శ్రీముఖంబు.

నవకము పుక్కిలించెను వనస్పతు లెల్లెడ, పుల్కరించె ప
ల్లవకులరాగరంజన మెలర్పగ కొమ్మలు, కన్నెతీగె లు
త్సవరతి నవ్వినట్లు వనధామములన్ కుసుమించె కుల్కచున్;
కవిసె కిలార్చుచున్ వయసుకావరమే ప్రకృతిన్ సమస్తమున్.

ప్రసవించిన యెలతీవెల
పసిపాపల పొత్తు లాఱు బఱిచిన పగిదిన్,
మిసమిసల చిగురుటాకులు
పసుపారెడు ఎఱుపు మెఱయ వటవృక్షములన్.

పది నెల లాయె బండెబడి వాకిలి మూసి రసాలవాటికన్
మెదలక యున్న కోయిల సమీరుని చక్కిలిగింతగుంఫనల్
కదపగ, మేలుకాంచి కలకంఠముతో నవనీతగోస్తనీ
మృదుమధురంబుగా కలవరించు మధూదయపర్యుషస్సులన్.

*

ధాత

నింబ కుసుమింప, మావి పిందియల మురియ,
చెఱుకు పాలీయ, శ్రుతు లభ్యసింప పికము,
పూలు పసుపాడ, కుంకుమన్ బూయ కొమ్మ,
వచ్చు నీ ధాత శుభములు తెచ్చుగాత!

మామిడి చూలు మోయ, నవమల్లిక పుష్పిణిగా, పయోధర శ్యామలగాగ ధాత్రి, లలితార్చనలన్ నవరాత్రు లొప్ప, ముక్తా మిహికావళిన్ సరసి తాల్ప, జరాచ్ఛదముల్ త్యజింప నా రామ వనస్పతుల్, ఋతుపరంపర చక్రము దిగ్రభమించెడిన్.

కొమ్మల సిగపూలు కుప్పింత లిడ వన
ప్రియగీతికల కభినయము సూపి,
స్తబ్ధమాంసల మైన చైతన్య ముడికి లా
ఘవ మంద తపనయోగంబు సలిపి,
మెఱుగుచెంగులు త్రుళ్ళ మింట కారాడు కా
దంబినికి మృదంగతంతు నేర్పి,
ముక్తదుర్దిన లైన పుణ్యపద్మినులకు
పరమహంసల స్నేహభావ మొసగి,

పంటవలతికి తెలితలంబ్రాలు వోసి,
వృద్ధతరుల కాకులపాటుసిద్ధి నిచ్చి,
పాటవమున నీ షష్ఠాంక నాటకంబు
నాడి భరతవాక్యము పాడవయ్య ధాత!

*

బహుధాన్య

శిఖుల పువుల్ ధరించి విహసించెడు కొమ్మలు, ముమ్మరించె ది
జ్ముఖముల కోకిలాధ్యయనఘోష, మధువ్యసనోపలాలనం
బఖిలచరాచర-ప్రకృతి నాముకొనెన్, బహుధాన్య సూచనా
సుఖ యగు నీ యుగాది దిన శోభనలక్ష్మికి దోయిలింపుమా!

ఓ ధ్రులం గలసిపో నెల్లక యల్లాడు
బ్రహ్మపురోపాంత బంధుజనము,
ద్రవిడ దేశాంతరత్రస్తమై మాతృభా
షా ఔమమున క్రుంగు స్వకులజనము,
కర్ణాటక ద్వేషకబళితకంఠమై
అగచాట్ల నడగారు ఆప్తజనము,
బలవ దవిశ్వాసబద్ధమై పెడబోవు
రాయలసీమానురక్తజనము,
అతిచిరంతనావిచ్ఛిన్నమయిన ఆంధ్ర
జాతి భూతచరిత్రను సంస్మరించి,
తద్భవిష్యదభ్యుదయసంధాన మొంచి,
కలుపవమ్మ! ఏకముగా, ఉగాదితల్లి!

డాళింపుడీ ! యుష స్నానాలతోడ న
వ్యానాంతరంగమాలిన్యములను,
ధరియింపుడీ ! వినూతనవస్త్రములతోడ
దేశ సంవర్ధనాధీన దీక్ష,
మ్రింగుడీ ! కటూష్ణమిశ్రపాకముతోడ
రిక్తవాదజ్వరారిష్టతపన,
ఆలింపుడీ ! గ్రహకాలచారముతోడ
మానవోద్యోగతంత్రానువృత్తి,
గతము విస్మరించి, పురోభిహితము నెంచి,
పచ్చబడిన వాకిండ్లతో, పర్వశుభము
లయిన ఆశాముఖాలతో, నామతింపు
డీ ! యుగాదిపండుగత్తల్లి నెల్లజనులు !

*

౭

ప్రబోధము

అమరావతీపట్టణమున బౌద్ధులు విశ్వ
విద్యాలయములు స్థాపించునాడు,
ఓరుగల్లున రాజవీరలాంఛనముగా
పలుశస్త్రశాలలు నిలుపునాడు,
విద్యానగర రాజవీధులన్ కవితకు
పెండ్లిపందిళ్లు కప్పించునాడు,
పొట్నూరికి సమీపమున ఆంధ్రసామ్రాజ్య
దిగ్విజయస్తంభ మెత్తించునాడు,
ఆంధ్రసంతతి కేమహితాభిమాన
దివ్యదీక్షాముఖస్ఫూర్తి తీవరించె,
ఆ మహావేశ మర్థించి యాంధ్రులార!
చల్లు డాంధ్రలోకమున నశ్రుతలు నేడు.

తనగీతి అరవజాతిని గాయకులనుగా
దిద్ది వర్ధిల్లిన తెనుగువాణి,
తనపోటులు విరోధితండంబులకు సహిం
పనివిగా మెఱసిన తెనుగుకత్తి,

తన యందములు ప్రాంతజనుల కభిరుచివా
సన నేర్ప నలరిన తెనుగు రేఖ,
తనవేణికలు వసుంధరను సస్యశ్యామ
లను జేయ జెలగిన తెనుగుభూమి,
అస్మదార్ద్రిమనోవీధి నావహింప
జ్ఞప్తి కెలయించుచున్నాడ ! చావలేదు
చావలే దాంధ్రజనమహోజ్జ్వలచరిత్ర
హృదయములు చీల్చి చదువు డో సదయులార !

కృష్ణాతరంగపంక్తిన్ ప్రొక్కి త్రుళ్లింత
నాంధ్రనౌకలు నాట్యమాడునాడు,
ఇంటింట దేశిసాహిత్యదీపములతో
నాంధ్ర తేజస్సు తీపారునాడు,
సుకుమార శిల్పవస్తుప్రపంచమునందు
నాంధ్రనైపుణి పంతమాడునాడు,
సమదసేనావ్యూహజయపతాకలక్రింద
నాంధ్రపౌరుషము చెండాడునాడు,
చూచి, సంతోషమున తల లూచి, గర్వ
మూచి, ఆంధ్ర పుత్రీ పుత్ర లందగలరు
శాంతి, నందాక లేదు విశ్రాంతి మనకు;
కంకణవిసరనల కిది కాల మగునె?

*

జన్మభూమి

ఏ దేశ మేగినా, ఎందు కాలిడిన,
ఏ పీఠ మెక్కినా, ఎవ్వ రే మనిన,
పొగడరా నీతల్లి భూమి భారతిని,
నిలుపరా నీ జాతి నిండు గౌరవము.

ఏ పూర్వపుణ్యమో, ఏ యోగబలమొ,
జనియించినాడ వీ స్వర్గ ఖండమున;
ఏ మంచి పూవులన్ ప్రేమించినావొ,
నిను మోచె ఈ తల్లి కనకగర్భమున.

లేదురా ఇటువంటి భూదేవి యెందు
లేరురా మనవంటి పౌరు లిం కెందు.
సూర్యుని వెలుతురుల్ సోకునందాక,
ఓడల జండాలు ఆడునందాక,
అందాక గల ఈ యనంతభూతలిని
మనభూమివంటి చల్లని తల్లి లేదు;
పాడరా నీ తెన్గు బాలగీతములు,
పాడరా నీ వీరభావభారతము.

తమ తపస్సులు ఋషుల్ ధారపోయంగ,
శౌర్యహారము రాజచంద్రు లర్పింప,
భావసూత్రము కవిప్రభువు లల్లంగ,
రాగదుగ్ధము భక్తరత్నముల్ పిదుక,
దిక్కులకెగదన్ను తేజస్సు వెలుగ,
రాళ్ళ తేనియ లూరు రాగాలు సాగ,
జగముల నూగించు మగతనం బెగయ,
సౌందర్య మెగబోయు సాహిత్య మలర,
వెలిగిన దీ దివ్యవిశ్వంబు పుత్ర!
దీపించె నీ పుణ్యదేశంబు పుత్ర!
పొలముల రత్నాలు మొలిచెరా యిచట,
వార్ధిలో ముత్యాలు పండెరా యిచట,
పృథివి దివ్యౌషధుల్ పిదికెరా మనకు,
కానల కస్తూరి కాచెరా మనకు,
అవమాన మేలరా! అనుమాన మేల
భారతీయుడ నంచు భక్తితో పాడ!

*

పుస్తకము

నిండారు బొమ్ము నఖండగోదావరిన్
దాగిన చాళుక్యనాగరికత,
పాడైన పెనుకోటగోడల దీర్ఘ ని
ద్రలువోవు కాకతి ప్రాభవమ్ము,
పల్లెపదాల జీవము నిల్పికొన్న ప
ల్నాటివీరుల రక్తనాళపటిమ,
కడలేక యేడ్చు తుంగాభద్ర కెరటాల
మణగిన ప్రాజ్య సామ్రాజ్యభరము,
హృదయములు విన పలుకక చదువు చెప్పు
పుస్తకతపస్విని తెనుంగుపూలపొదల
నిలిచి సేవాశుకమ్ములన్ పిలిచి పిలిచి
తిరుగ పాడించు గాత జాతీయగీతి.

ఆచారమునకు దాస్యము చేయుచును వంట
యిలు దాటి రాని పూర్ణేందుముఖుల,
ఉదయాస్తమయములు నెడలిచెమ్మట లోడ్చి
క్షేత్రసేవలు చేయుసేద్యగాండ్ర,

బ్రతికినన్నాళ్లు తీరనికస్తి రెక్కలు
విరిచి జీవించెడు పేదజనుల,
తను వచో వీధులన్ తాకరా దనుచు దు
ర్గతుల ద్రోసిన చెప్పరానివాండ్ర,
పూలతో నిండి కమ్మదనాలు చిమ్ము
పుస్తకనికుంజపుంజాళిపొంత బిలిచి,
'నా జనము, నాదు దేశ' మనంగ జాలు
ఇంత జ్ఞానభిక్షొదాన మిమ్ము తల్లి!

ఆంధ్రుల శిల్పవిన్యాసంబు చూపించు
కలిమి గోపురములన్ గల దటించు,
ఆంధ్రనాగరికకళ్యాణచిహ్నములైన
గానసాహిత్యముల్ గల వటించు,
ఆంధ్రభాగ్యమ్ము మోయగ గౌతమీ కృష్ణ
దరులను నావలు తిరిగె ననుచు,
ఆంధ్రవీరులకు స్వర్గాతిథ్య మిచ్చి పా
టలు పాడిన యుగమ్ము కల దటించు,
చెప్పి యొప్పించు పుస్తకశ్రీకుమారి
యందగింపగ గల యాలయములు గట్టు
డాంధ్రదేశమునం దెల్ల నాంధ్రపుత్ర
లాప్తమానవసంఘసేవానురక్తి.

*

ఆంధ్ర మాత

శ్రీ లింపొందగ యావదాంధ్ర జనమాతృష్ణాతలీ నూత్న తే
జో లీనామృత మూని, తద్బలవదౌత్సుక్యంబునన్ తావకో
ద్వేలప్రాక్తనకీర్తిగీతముల నర్థిన్ పాడు నీ పుత్ర పు
త్రీ లోకమ్మున కేమి దెల్పెదవు సందేశంబు నాంధ్రావనీ!

ఆశల్ కౌతుక పూర్ణచంద్రికలు పూయన్, దుర్దినాచ్ఛాద మా
కాశమ్మున్ విడిపోవ, నూతనకళోత్కర్షాప్తియై మాతృ పూ
జా శోభల్ దయివారు నీశుభదినోత్సాహంబు నీక్షించి, నీ
యాశీర్వాదము లిమ్ము పుత్రకుల కంబా! యాంధ్ర దేవీమణీ!

తేటల్ దేరెడు కాంతిపూరముల నుద్దీపించు ముత్యాల ము
ప్పేటల్ వోలె త్వదీయకంఠమున శోభింపుల్ నిగారించు, చే
నాటన్ జీవనశోషణల్ గనని కృష్ణా గౌతమీ భద్రలన్
గాటంపుం దమి స్రావువార లిదె కాంక్షాక్షీర మాంధ్రావనీ!

ఆ చాళుక్య నృపాలరత్నముల వియ్య మ్మంది, శ్రీ కాకతి
క్ష్మాచక్రేశుల లాలనల్ వడసి, కృష్ణప్రాజ్య సామ్రాజ్యపీ
ఠీ చంచజ్జయకన్యతో సరసగోష్ఠిన్ ప్రొద్దువో బుచ్చు నీ
ప్రాచీనాభ్యుదయమ్ము నెన్నెదరు గర్వస్ఫూర్తి తల్లీ! సుతుల్.

ఉద్యన్మోహనమై, కుమారజనగరోద్రేకమై, ఈ త్రిలిం
గోద్యానాప్తమధూదయ మ్మగు నవీనోత్సాహపున్ వేళ, నా
విద్యారణ్య యుగంధరాదుల యశోవీర్యప్రభావమ్ము లీ
విద్యాస్నాతకు లాసచేసెదరు, దేవీ! సంప్రసాదింపవే.

జాతీన దేశగర్వమును చక్కన దిద్ది, మహాంధ్రమండలీ
భారము శ్లాఘనీయముగ పాలన చేసి, సమానరాష్ట్రముల్
కూరిమి నాసజేయ తెనుగుం బుడమిన్ గయిసేయరయ్య, దీ
క్షారతి నాంధ్రపుత్రులు! జగజ్జనధర్మమె దృష్టి నిల్పుచున్.

ఉల్లాసమ్మున మాతృసేవ పయిపై నుట్టూత లూగంగ, నా
పల్లీపక్కణదిగ్గిగంతరతలీ పర్యంతవేంగీభువిన్
చల్లుండాంధ్రమహోదయ్యమ ప్రథమపూజాపుష్పముల్; ప్రేమపుం
ద్రాక్షం గట్టుడు యావదాంధ్రజనసంతానమ్ము నాపై హితుల్.

రణరక్తబంధురారుణమైన ఖడ్గతి
క్కన కత్తి కడిగిన కదనభూమి,
అమృతాంకురవికాస మయిన యా సుకవి పో
తనలేఖిని ప్రశాంతి గనినచోటు,
భాషాకుమారి కబ్రపు పెండ్లియి మైన
కృష్ణరాజ్యము వెలింగిన తలమ్ము,
నానావిదేశ నౌకానీక విపులాశ్ర
యం బైన రేవు రూ పటీనతావు,
పా డయి, శిలావశిష్టమై, ప్రాప్తకాల
మనుభవించుచు నుండియు నక్కటకట!

బ్రతికిచెడ్డయాంధ్రుల పూర్వవైభవములె
చాటుచున్న, వాలింపుడు శాంతమతుల!

కల దంధ్రోద్యమ వల్లరీ కుసుమరసౌబంధ నైపథ్యతుం
దిలబౌహాబహులాంజలుల్ భరతధాత్రీ ఛత్ర సింహాసన
స్ఖలితచ్ఛాయల నుజ్జ్వలింపగల భాగ్యం బిం ఆ సాంగ మం
గళకళ్యాణము పాడ పుత్రికలె వేడ్కన్ వత్తు రానాటికిన్.

సంతోషింపగదమ్మ! ఆంధ్రజననీ! సారస్వతస్నాన వి
శ్రాంతిప్రీతుల, నీదు పుత్రకుల, దీక్షాబద్ధులం జూచి; ని
శ్చింతన్ సోదరులార! ఈ జననిపూజింపుండు బ్రహ్మోర్వణో
దంతవ్యక్తమనోబలమ్మున తథా స్తంచున్ ఋషుల్ పల్కగన్.

*

తమ్ముడా

శ్రీలు పొంగిన జీవగడ్డయి,
పాలుపాటిన భాగ్యసీమయి,
వ్రాలినది ఈ భరతఖండము
భక్తిపాడర తమ్ముడా!

వేదశాఖలు పెరిగె నిచ్చట,
ఆదికావ్యం బందె నిచ్చట,
బాదరాయణ పరమఋషులకు
పాదుసుమ్మిది చెల్లెలా!

విపినబంధుర వృక్షవాటిక
ఉపనిషత్సుధు వొలికె నిచ్చట,
విపులతత్త్వము విస్తరించిన
విమలతల మిదె తమ్ముడా!

సూత్రయుగముల శుద్ధవాసన,
కావ్యయుగముల శౌర్యచండిమ,
చిత్రదాస్యముచే చరిత్రల
చెఱిగిపోయెనె చెల్లెలా!

మేలికిన్నర మేళవించీ,
రాలు కరగగ రాగ మెత్తీ,
పాలతీయని బాలభారత
పదము పాడర తమ్ముడా!

నవరసమ్ములు నాట్య మాడగ
చివురుపలుకులు చెవులవిందుగ
కవిత లల్లిన కాంతహృదయుల
గారవింపవె చెల్లెలా!

దేశగర్వము దీప్తి చెందగ
దేశచరితము తేజరిల్లగ
దేశ మరసిన ధీరపురుషుల
తెలిసి పాడర తమ్ముడా!

పాండవేయుల పదునుకత్తులు
మండి మెరసిన మహితరణకథ
కండ గల చిక్కని తెనుంగుల
కలిసి పాడవె చెల్లెలా!

లోక మంతకు కాక పెట్టిన
కాకతీయుల కదనపాండితి
చీకిపోవని చేవపదముల
చేర్చి పాడర తమ్ముడా!

తుంగభద్రా భంగములతో
పొంగి నింగిని పొడిచి త్రుళ్లి
భంగపడని తెనుంగునాథుల
పాట పాడవె చెల్లెలా!

*

ఆంధ్ర

ఉపనిష న్నీమాంస నోరంత స్రోద్దుల
నవధరించిన పురాణాంధ్రజాతి,
సీతమ్మ అతికష్టగీతాలు వినలేక
అడవులు పట్టిన ఆంధ్రజాతి,
కురుపాండవుల కత్తికోతల భాగధే
యము పంచికొన్నట్టి ఆంధ్రజాతి,
యవనధాటీ ప్రవాహమును బంధించి ఆ
ర్యావర్త మరసిన ఆంధ్రజాతి,
జయవదితిహాస సూత్రభాష్యములు నేడు
త్రవ్వి యెత్తిన స్రాత ఔాదండకవిలె
జదుకోవలసెను నమ్మజాలనట్టి
కట్టుకథలట్లు, సహాయింపగలవె ఆంధ్ర !

మగధసామ్రాజ్యసీమలు నీ సితచ్ఛత్ర
ముక్తాఫలచ్ఛాయ మునుగునాడు,
అల కళింగోపాంతమందు నీ కంఖాణ
ఖురధూళి నెఱసండె గురియునాడు,

కర్ణాటరాజ్యరంగముల నీ కవులకు
బ్రహ్మరథంబులు పట్టునాడు,
తంజాపురోద్యాన కుంజమ్ములందు నీ
సంగీతమధుధార పొంగునాడు,
అతిభయంకర శౌర్యధైర్యప్రసక్తి
రస వశంకర నాగర రాగరక్తి
ఏకమై పాకమై ప్రవహించినట్టి
ఆ యఖండప్రభావ మే మాయె నాంధ్ర!

ప్రాకృతపదమంజరీ కంఠముల హాలు
డమృతకావ్య ప్రసాదములు పంచె,
బౌద్ధసూత్రార్థముల్ ప్రవచించి నాగార్జు
నుం డహింసాధర్మకాండ నిలిపె,
కన్నడనుడికి వంకలు తీర్చి పంపడు
తొలకరి రచనకు త్రోవదీసె,
సాహిత్యకలశంబు క్షాళించి పండిత
రాజు క్రొండవుల క్షీరములు నించె,
అన్యభాషల దూరదేశాంతరముల
నుద్ధరించి ప్రకాశించియును, నిజాంధ్ర
జాతి తంతువిచ్ఛేదంబు సలుపలేదు;
లేదె నీలోన తత్ప్రభాలేశ మాంధ్ర!

తర్కమహాసముద్రమ్ము నాపోశన
బట్టె అన్నంభట్ట పండితుండు,

యావదాయుర్వేద జీవనీయచికిత్స
లు గదించె బసవరా జగదవేత్త,
జండెమ్ము తెగ్రించి శూత్రమ్ము నెగయించె
అనపోత శర్మ దేశాభిమాని,
గోలకొండకిరీటకోటికాంతులు దిద్ది
రక్కన్న మాదన్న లపరగురులు,
అఖిలపురుషార్థఫలసిద్ధి నందినారు
ఆధిదైవికభౌతికాభ్యంగణముల
నీ పితామహ మాతామహోపనిధులు
మాయనీయ కాంధ్రులసంప్రదాయ మాంధ్ర!

నాదధేనువు పిండి నవనీత మందించె
త్యాగరాజ స్వామి తన్మయుండు,
లీలాతరంగిణీ కూలతీర్థానందు
డయ్యె నారాయణు డమృతమూర్తి,
శ్రీకృష్ణు కాలిగజ్జెల మ్రోతల లయించె
పదముల క్షేత్రయ్య పాటకాడు,
కావ్యమాంగల్యరేఖారుచుల్ మెఱుగార్చె
మల్లినాథ విదగ్ధవల్లభుండు,
సృష్టి నూచు సంగీతసాహిత్యకలల
నుగ్గుబాలతోడుత త్రావి యుమిసి రాంధ్రు;
లా జగన్మోహనాస్త్రము లభ్యసింప
దక్షిణము నుత్తరము జూడ దగునె ఆంధ్ర!

వితిగివచ్చిన ప్రాణవిభునకు పసు పిచ్చి
వేడినీళ్లను తోడె కోడ లొకతె,
కత్తులతిరునాళ్ల గవయ వచ్చిన నాథు
గొఱకచ్చునుడి దోలె కూతు రొకతె,
కులకట్టుల కృశించి కూల నున్న విశాల
రాజ్యచక్రము త్రిప్పె రాణి యొకర్తు,
కవికోకిలమ్మదూక్తి సవదరించెను తేనె
నుడికారమున ఆడుపడు చొకర్తు,
విమలసాహససౌకుమార్యములు వెలయ
దిజ్నితంబంబులందు చిత్రించినారు
తమచరిత్ర విచిత్రపత్రముల నాడు;
తలప వెట్టు లా జాతి చైతన్య మాంధ్ర!

గడ్డపాఱలు గోగుకాడలవలె ముళ్ళు
వేసినారట కొండవీటిరెడ్లు,
తెలివెన్న రాసులతీరున నల్లకొం
డలు చీల్చినారు పల్నాటిగండ్లు,
శివుడు గంగనుబోలె చెరువుగండిప్రవాహ
మాపినా రద్దంకి కాపుమగలు,
వాకెడేసి శిలాకవాటముల్ గ్రుద్దుల
గదిపినారట తెలంగాణభటులు,
అట్టి బలభద్ర లీభూమి బుట్టినారు
విజయకన్యక వీరగోరజము బూయ,

పులికడుపు చలిచీమలపుట్ట యయ్యె
చూడవోయి ప్రాల్తాలికల్ వీడి ఆంధ్ర!

పూజింపరే రెడ్డిరాజులు వీరశృం
గారహారమ్ములు కొన్క లిచ్చి,
సేవింపరే కమ్మ సేనాపతులు శత్రు
రక్తకుంకుమల నరణ మొసంగి,
వెలయింపరే వెల్మవీరులు బెబ్బులి
బిడ్డలై పరసీమ గొడ్డువోవ,
అర్చింపరే బ్రాహ్మణాచార్య లుభయ భా
షా వ్యవసాయ సస్యమ్ములెత్తి,
ఈ మహాంధ్రదేశ భగవతీమతల్లి
నాదినుండి సామ్రాజ్య సమాప్తిదాక;
కులము దడివిరె? పొలిమేరగోల బడిరె?
బోయవలె తల్లిపల్లకీ మోయు మాంధ్ర!

పెనుజడల్ విరబోసికొని తాండవం బాడు
ఈర్ష్యాపిశాచి నట్టింటిలోన,
సవతిబిడ్డవిధాన నవయు తల్లి తెనుంగు
విశ్వవిద్యాలయ వీధులందు,
దోషశల్యమ్ములే తోచు నుత్సాహసం
పన్నవ్యసాహిత్య పాలనమున,
పిన్న లూర్ధ్వముఖంబు పెద్ద లధోదృష్టి
ఉభయభాగోపాస్తి నుత్తచూపు;

ఈ యభావవేదాంత మే మీాయగలదు,
చావుబ్రదుకులు తేలు నీ సంధియందు,
'నాదుజాతి - నాదేశము - నాదుభాష'
అను అహంకార దర్శన మందు మాంధ్ర!

*

తెనుగుతల్లి

శ్రీకాకుళస్వామి సిగపై సువాసించె
తెల్లని ఆంధ్రుల మల్లెపూలు,
ఒడ్డెరాజుల జీవగడ్డ గ్రక్కదలంగ
కోరాడె మత్తాంధ్రకుంజరములు,
చీకటిమన్నెముల్ ఛేదించి నవధాన్య
ముల నెత్తె ఆంధ్రుల పోపుకెడ్లు,
చిలుక సరస్సులో శృంగారనౌకల
నడిపె ఆంధ్రుల యింటి పడుచుజతలు,
ఉత్కలాశానితంబమ్ము లొత్తి హత్తె
ఆంధ్రుల యశోదుకూలసితాంచలములు;
తమ్ముడా! మాయనిత్తువే తల్లివన్నె?
చెల్లెలా! చిన్నబుత్తువే తల్లిచిన్నె?

నాగార్జునాద్రి కంఠముల గండూషించె
పలుభాష్యబంధమై తెలుగుశిక్ష,
ప్రాకృతాశ్రమ వాటికాకులమ్ముల నాకె
తీయమామిడి యంట్లు తెనుగుకవిత,

బౌద్ధ ధర్మరహస్యభావముల్ పరమ తా
త్వికదృష్టి విడదీసె తెనుగు ప్రతిభ,
కొండలోయలలోన కోమలలావణ్య
మలరార చిత్రించె తెనుగుకుంచె,
గంగ తలనుండి కావేరి కాళ్లదాక
వెలిగె దిజ్మోహనమ్ముగా తెలుగుతీవి,
తమ్ముడా! మాయనిత్తువే తల్లివన్నె?
చెల్లెలా! చిన్నబుత్తువే తల్లిచిన్నె?

పంజాబునుండి కప్రపు మొక్కలను దెచ్చి
పెరటి తోటలలోన పెంచినారు,
పచ్చి జవ్వాజి గోవానుండి రప్పించి
దంతంపు జాడీల దాచినారు,
కొండవీటి గులాబి గుత్తుల అత్తర్లు
కీలు తిత్తులలో బిగించినారు,
అసలైన పారసీకాశ్వాల నలవార్చి
విజయయాత్రల స్వారి వెడలినారు,
సాంగజీవిత కళ్యాణ శాఖిక్రింద
నిలిచి ఆనందదేవతన్ గొలిచినారు,
తమ్ముడా! మాయనిత్తువే తల్లివన్నె?
చెల్లెలా! చిన్నబుత్తువే తల్లిచిన్నె?

మోటుపల్లీ తీరమున లంగ రేసి ఓ
డలు సుంక మర్పింప నిలుచునాడు,

రాయలసీమ రా రాయబొర్లు వసించి
చిత్ర చరిత్రల్ రచించునాడు,
పాకాలచెరువు చెంపల పండు ధాన్యముల్
అన్యదేశాధీశు లడుగునాడు,
అద్దంకి కోడెల నాబోతులకు నయి
దూరాగతులు కొని త్రోలునాడు,

ఖండ ఖండాంతరములన్ ప్రకాశమయ్యె
తెనుగుతల్లి లాలాటికా తిలకదీప్తి
తమ్ముడా! మాయనిత్తువే తల్లివన్నె?
చెల్లెలా! చిన్నబుత్తువే తల్లిచిన్నె?

నందనోద్యాన సౌందర్యమ్ము నెగబోయు
గోదావరిముఖాన కోనసీమ,
సుఫలసంపత్సస్య సురభియై మెఱయు కృ
ష్ణా రసశ్యామ గుంటూరు సీమ,
ధవుని పోరి కదల్చి కవిని నేరిమి గెల్చి
మీరిన జాణ నెల్లూరి సీమ,
ఆంధ్రదిగ్విజయపతాకాలంకృత మ్మైన
రతనాలయంగడి రాయసీమ,
నేల నాలుగు చెఱుగుల నిగ్గుదేలె
రాణ సూయాణమై తెలంగాణరేఖ,
తమ్ముడా! మాయనిత్తువే తల్లివన్నె?
చెల్లెలా! చిన్నబుత్తువే తల్లిచిన్నె?

ఆచారము

తీరు తీరుల నలంకారముల్ మ్రుగ్గులన్
చిత్రించు మవ్వంపు చేతిమేల్మి,
పూసలతో బొమ్మపోసినయట్లు చ
క్కని కుట్టుపను లల్లు కౌశలంబు,
కైవారములు లేకయే వలయము లట్ట
దళరేఖల నమర్చు కలికితనము,
పాడేటి రాటాల పాలు తీసిన రీతి
సన్నదారము దీయు జాణతనము,
తెనుగునాటి కులస్త్రీల ననుదినంబు
సన్నసన్నగ నణగారి చచ్చుచున్న
దకట ! ఈ గృహజీవదీపికలు నిలువ
స్నేహనిధికి భిక్షాటన సేయ రేమొ !
ఏడాది పొడుగున నింత తీటిక లేక
చేలలో కష్టించు సేద్యకాండ్ర,
పెద్దపురాణాల విన నోచుకొనక యూ
రికి దూరు లగు దురదృష్టజనుల,

ఉప్పుకల్లుకు గూడ నెడ లమ్మవలసిన
ఆధార శూన్యులా అనదవాండ్ర
ఇంటి బానిసచాకిరే సర్వ మని తూర్పు
పడమర లెఱుగని పల్లెసతుల,
ఎవ్వ డింక తాంబూర వాయించుకొనుచు
దరిసినడుపు ప్రజాహ్లాదతంత్ర మెపుడు?
అన్నకాటక మటు లుండ నావహించె
భూమి నానంద దుర్భిక్షమును సఖుండ!

వినువారి కన్నీరు వినువాకగా బొంగ
సీతమ్మ కష్టాలు సెప్పిచెప్పి,
వెట్టిగొల్లడు గూడ నుట్టూత లూగంగ
వీధిభాగవతాలు వేసివేసి,
ముసలివాండ్రను మీసములు త్రిప్పి కా కెక్క
వీరబొబ్బిలి కథల్ వినిచి వినిచి,
ఆబాలగోపాల మావేశమున త్రుళ్ళ
పల్నాటియుద్ధాలు పాడిపాడి,
పల్లెపల్లెను ప్రాణాలు పచ్చగిల్ల
జాతిసుఖము పోషించితి సర్వకాల
మెచ్చట సురింగిపోతివో బిచ్చకాడ?
కవివి పాటకుడవు నీవె గావె సఖుడ!

బువ్వమ్ముబంతులన్ కవ్వించి వయసు కా
వర ముబ్బ పడతులు పాడలేరు,

గొబ్బి తట్టెడువేళ గూడ ప్రాయపుకన్నె
లరమర లే కాడ మఱిచినారు,
తద్దెపండుగుల సైత ముయాల లూగుట
మోటుగా ముగ్ధలు మూసినారు,
రుక్మిణి మొదలుగా రుచిగొన్న బొమ్మల
పెండ్లిండ్లు బాలలు విడిచినారు,
ఏ నిరపరాధ మగు క్రీడ లింతవఱకు
జాతిముఖతిలకము లైన చానలందు
పెంచె నానంద సౌందర్య సంచయమును,
ఆ శుభము లస్తమించెడి నరయ రేమొ?

*

తెనుగు మాన్యము

వంశిన్ వంచి, మృణాళమున్ మెలిచి, పక్వద్రాక్ష నెండించి వా
గంశల్ మార్దవమాధురీ సుభగవిన్యాసంబు జిల్కన్, దశ
త్రింశల్లక్షజనప్రసన్నరసనా దేవాలయాభ్యంతర
స్రాంశుస్ఫారనగీత మైన తెనుగుంబల్కున్ ప్రశంసించెదన్.

పాలక్రొవ్విగాగడల్ పచ్చివెన్నయి విచ్చి
తీయని నునుపూస లాయె నేమొ?
కమ్మని మకరందకణములు స్నేహించి
చిన్నారిపలుకులై చిక్కె నేమొ?
పూలలావణ్యంబు పొంగి చక్కదనాల
పిండెలై రుచు లెక్కి పెరిగె నేమొ?
సెలయేటి యుయ్యాల కులుకుటొయ్యారముల్
ముద్దుముచ్చట లయి ముదిరె నేమొ?
పాటకును పద్యమునకు నబ్రముగ నెదిగి
చవికి చాతుర్యమునకు సాజముగ సాగి,
సోరునకు పొత్తునకు చాలి పొందిపొసగు
మా తెనుగుతల్లి మెడ కిడే మల్లెదండ.

నన్నయభట్టు భారతమునన్ జతియించెను సంస్కృతంబుతో
కొన్ని తెనుంగు లేరి తనకూర్పున కొప్పినయంత; కాని యా

వన్నిబిడాంధ్రలోకముఖభాషితమై, శ్రుతిసేవ్యమాన జీ
వన్నవనీతమూ తెనుగు పాలసముద్రము పుక్కిలించెనే!

ఈనిన ఆలమందగతి, ఇంపు లిగిర్చి ఫలించినట్టి యు
ద్యానముపోల్కి, సస్యరమ యాడెడి వేదికబోలు నీ తెలం
గాణమునం దనంత సుముఖస్వరజీవనమైన శబ్దసం
తానము నేలె తిక్కనవిధాత తెనుంగుల జాతు లేర్పడన్.

సంధికి వచ్చి, పంపకపుసంగతి నంతయు గట్టిపెట్టి, ఆ
యంధుని వార్ధకంబె పరిహారము అన్నిటి కంచు జూపి, శాం
తిం ధరియించు టొప్పని ధ్వనించెడి పట్టులగూడ, వైఖరీ
గంధము మోసె తెన్గునుడికారమె తిక్కన సిద్ధవాక్కునన్.

తలకోను రాజ్ఞహేంద్రవరతార్కికులన్ పడదిట్ట, నర్మసూ
క్తుల నుసికొట్టుజాణల నెదురొక్కన, హర్షుని ప్రౌఢకన్యకున్
తళుకు పసిండికంచ మరణం బిడగా, కవిరాజు పాలిటన్
మెలగదె కామధేను వయి నిండుతెనుం గఖిలార్థసాధనన్.

భ్రమరపదంబులందు భగవత్ప్రకృతి ప్రణయానురాగ త
త్త్వమును సమన్వయించి, పసిపచ్చికమేయుచు తప్పిపోవు వ
త్సములకు కృష్ణగానమున దారులు సూపి, సుధాధునీతరం
గమృదుమృదంగభంగి కవికాంతుడు పోతన విన్చె తెన్గునన్.

మొగ్గలు నవ్వి పువ్వు లగుపోల్కి, ప్రబంధకవాటపంక్తులన్
నిగ్గుతెనుంగుతోరణపు నిండుకళల్ సొగసార, రంగులన్

మ్రగ్గినచిత్రసౌష్ఠవము, రాగములన్ రవళించుహాయియున్,
బిగ్గ గవుంగలింప దొకొ పెద్దన భవ్యశిరీష భారతిన్.

త్రిభువనసుందరీకులకిరీటము సత్య; తదీయ గర్వసా
రభము, పరాభవజ్వరభరంబును, వాసెనకట్టుచీర, కో
పభవనవాసమున్, కటికిపానుపు, గృష్ణునిరాక, ధూర్తవా
గభినయలక్షణంబు లలరారవె తిమ్మన ముద్దు తెన్గులన్.

పొలమును సాగదున్ని, పసిమొక్కలునాటి, ధురీపయస్సులన్
మెలపుగ ద్రిప్పి, పెంపు గమనించి, సుపర్వవిపాక మందు గో
సి, లలితపుం బరంజముల చిక్కనిపాలను కాచి, శర్కరో
పలములు పంచె నీతెనుగు వాకిట సూరనకావ్యపుత్రికల్.

తంబురతీవెలన్ తొణకుతానము, వల్లకి పల్లవించురా
గంబులు, పిల్ల వేణువుముఖంబున గుల్కు సుఖస్వరాళి, యే
కం బయిన ట్లొయారి నడకన్ బహుళాభరణాళి యాడి పా
డం బయకారి తెన్గురవలన్ జవకట్టడె భట్టుమూర్తియున్.

సరళపదాల భావమయసాహితి నేలిరి సత్కవీశ్వరుల్;
స్వరమయరాగకీర్తనల స్థాయిసుఖం బెలయించె నాద త
త్పరు డయి త్యాగరాజు; భగవత్కళ దిద్దిరి రంగురేకలన్
నిరుపమసిద్ధహస్తు లగు నేర్పరిశిల్పు లజంత లోయలన్.

పరిణతవాక్కు లస్మదనవద్యకలాకవితాపితామహుల్
స్థిరముగ నిచ్చి రీతెనుగు దీయనిమాన్యము, నిందు నూత్నవ

ల్లరులను, క్రొత్తయంట్లను, ఫలద్రుమజాతుల నాటి పెంతు సం
బరమున నే వనప్రియలు మంచెలపై నెలుగెత్తి పాడగాన్.

అందదు నిర్వికారము నిరంజనమా పరతత్త్వ రేఖ; ఆ
నందమె నిర్గుణాన సగుణానను ప్రాప్యమ యాట, మాతృమూ
ర్తిం దరిశింతు నీ ప్రకృతి దివ్య శుభావరణాన, తత్పయో
బిందువు లాను బిడ్డవలె వింతస్వతంత్రముతో నహర్నిశల్.

*

కోకిలకము

ఎన్నాళ్ళ కొచ్చావె చిన్నారి చిలక !
కన్నారి చూచిన ట్లున్నాది చిలక
దానిమ్మ గని నిన్ను తలపోస్తి చిలక
లే నిమ్మ దరి కేగలే కొస్తి చిలక !

బింబాల చూచి కంపించానె చిలక
తాంబూర శ్రుతి కెంతో దడిశానె చిలక
వంశకీర్తన విని వణికానె చిలక
మదిలోని రొదలకే అదిరానె చిలక !

అద్దాల కెదురుగా అడలానె చిలక
చిత్రాలు కనులకున్ చెఱ లాయె చిలక
వెన్నెల తేలకే వెఱచానె చిలక
కొమ్మలతో చెల్మి కొలిమాయె చిలక !

గువ్వ జంటల చూచి గునిశానె చిలక
సందెరాగము గాంచి జంకానె చిలక
అడవి పూవులతావి కలిసానె చిలక
గందంపు నీడలన్ కాగానె చిలక !

తల యెత్త తారకల్ ఉలికించె చిలక
చెవి యొగ్గ కోయిలల్ చెండాడె చిలక
పదుచు కోర్కెలులోన ఉడికించె చిలక
లజ్జ దాగుదుమూత లాడించె చిలక!

ఉత్తరమ్ము లిఖింప నుంకించి చిలక
కలగి వీధులలోన మెలగితిన్ చిలక
మొగలి పూ బొదలలో మునిగితిన్ చిలక
తీయ పొత్తులకునై తిరిగితిన్ చిలక!

నా చేతు లంటి స్విన్నము లయ్యె చిలక
చక్కని గేదంగి తెక్కలున్ చిలక
నా యూర్పులకె వాడి నలు పెక్కె చిలక
నవనవలాడు పల్లవపాళి చిలక!

చైతన్య మయ మైన జగతిలో చిలక
వెదకితిన్ దూతకై విసు వేది చిలక
తల లూచె జాలితో తరు లెల్ల చిలక
సరసులున్ కదలకే దురపిల్లె చిలక!

మెలగడే యతనికై మేఘుండు చిలక
కదలదే నలునకై కలహంస చిలక
కలికి దాత్యము చేదు కాబోలు చిలక
సుదతి ప్రార్థన మెంత చులకనో చిలక!

*

3

ప్రతిభా చక్రము :

శ్రీ రవీంద్ర కవి

పకపక నవ్వేటి పసిబాల పెదవులన్,
పొడుపు వన్నెలు పూచు పడతి క్రొవ్వన్నులన్,
చనుబాలు జడిగొనే జనని నిండు మొగాన,
ప్రేమ కళాంశలే వీక్షించి నావు
కోమల హృదయాన గురుదేవ! నీవు.

ఋతవాదనము సల్పు ఋషుల మంత్రములలో
భువనముల్ పొగయించు పోత యంత్రములలో,
బ్రహ్మాండగర్భ గహ్వర సుప్తమై యున్న
ప్రాణ బలంబులన్ భాగించినావు,
సూక్ష్మదృష్టి రవీంద్ర! సుకవీంద్ర! నీవు.

సురభిళ కుసుమ మంజులకుంజ కులములో,
అత్యమూల్యము లైన ముత్యాల సరులలో,
ఆవేశ మధుకోశ మయిన గీతాంజలిన్
చైతన్య రుచులనే సవరించినావు
సూక్తి సూత్రమునందు సుకవి రవీంద్ర!

భానుభానువులందు ఫలియించు తేజస్సు,
పవన తాండవమందు ప్రవహించు ప్రాణంబు,
ప్రియ రసోపాసనన్ పెరుగు ప్రేమాంకుర
దోహదంబున కయి దోయిలించితివి,
ఆనంద వీథీవిహారివై సుకవి!

జ్ఞానయోగులు గోరు ఆనంద సంసిద్ధి,
కర్మయోగులు పొందగల స్వర్గ సౌఖ్యంబు,
భక్తియోగులు ఆసపడెడు కైవల్యంబు,
శాంతి నికేతనాశ్రమ సాలముల నీడ
సాధించితివి విశ్వ సౌందర్య పూజ!

కత్తులు దూసేటి కాళ రాత్రులలోన,
ఆకలి దహియించు ఐశ్వర్యముల మధ్య,
పండిన ఫలవృక్ష వాటిలో నెలుగెత్తి
కోయిలవలె ప్రేమ కూజితంబు లొనర్తు,
సకల మానవలోక శాంతికై సుకవి!

హృదయ ద్యుతులతో డ రేఖింతు రూపాళి,
నాత్మశ్రుతుని గల్పి ఆలపింతువు గీతి,
భవదీయ వర్చస్సు బలియు నావరణాల
అలసేను కంఠంబు, సొలసేను లేఖినియు
సహృదయాంబరశరచ్చంద్ర! రవీంద్ర!

విరియునే జాతుల విద్వేషతమ మెల్ల ?
ఆఱునే దేశాల అర్థదాహ మొకింత ?
మాతృదేశం బిచ్చు మధురాన్నపానాల
స్వేచ్ఛగా సుఖియింతురే యెల్ల ప్రజలు
ఆ యనంతుని లీల లనుభవించుచును ?

*

శ్రీ శివ శంకర శాస్త్రి

కన్నె చెక్కిళ్లలో కవియు రంగులు తీసి
చిఱుసిగ్గురూపాలు చిత్రించు నెఱజాణ,
సోదరీ సుస్నేహ సుఖరక్త బంధాల
ప్రేమసాధనసిద్ధి గామించు శుభశాలి,
ప్రాణేశ్వరీ పాదపద్మ చక్రము పొంత
ఆనందసూత్రార్థ మన్వయించు తపస్వి
కవి యీను; కవి లేక, కథ లేక, కళ లేక
ఈ యాత్ర ఏతీరు తీయ మోయి కవీంద్ర !

రజనిసందిలి వీడి రాలేక రాలేక
వెనుకముం దాడేటి విరహ గంధవహుండు,
నిండు తొక్కలక్రింద నిదురించు నెలకూన
లను లేప పాడేటి ననుపుల్లుబాలెంత,
తూర్పు వాకిలి ముందు తొగరు వన్నెల నూలు
అలవోక వడికేటి అరుణాంశుక కుమారి
నీ స్వప్న నగరాల, నీ పచ్చ వాకిండ్ల
సవదరించుత రుచుల్ శివ శంకర కవీంద్ర !

తొలి తొల్కరింపు చక్కిలిగింతలకు లొంగి
తను సువాసన లిచ్చి తనుపు మెత్తని తల్లి,

బొగ్గు తున్క-లు లోన వ్రగ్గి సగ్గిసలాడ
రతనాల కాన్పులన్ రాణించు కళ్యాణి,
సఫల పుష్పఝర సరసాన్న భోగాలు
దిన దినంబును ప్రసాదించు పంటల దేవి,
ఈ తెలంగాణంబు ఈ తేనె మాగాణి
నీ మృదూపాసనన్ నిలువ నిమ్ము కవీంద్ర!

ఆ వేదబుక్క-లన్, ఆ మంత్ర వాక్క-లన్
అంది యందక యున్న యజ్ఞపూరుష రేఖ,
ఉపనిషత్సూత్రాల, యోగాది శాస్త్రాల
నిలిచి నిల్వక మించు నిర్వికల్ప బ్రహ్మ,
తర్క వాదాలలో, తత్త్వ భాష్యాలలో
చూచి చూడగరాని శుద్ధ విజ్ఞానాంశ
వీడ వీడగ లేక నేడు పట్టితి నిట్లు
తల్లి చల్లని కొంగు తండ్రిజాడ నెఱుంగ!

*

శ్రీ సరోజినీ దేవి

చైత్ర పల్లవముల సరిక్రొత్త రుచులలో
పరిమళం బెగభోయు బాలమామిళ్లలో
తీయగా రాగాలు తీసేటి కోయిల
హృదయంగమ శిరీషమృదుమంజు ఘణితి
నేర్పె నేమొ సరోజినీ దేవి ! నీకు.

తామర తూండ్లలో ధవళ తల్పము మీద
అల లూప హాయిగా నాడుచూ పాడుచూ
విశ్వమోహనముగా విహరించు కలహంస
నేర్పె నేమొ సరోజినీ దేవి ! నీకు
ముద్దుల మూటలౌ నిద్దంపు నడల !

పన్నీటి సెలయేళ్లు ప్రవహించి నట్లుగా,
సన్న తంతులవీణె సవరించి నట్లుగా,
పాడినా వానంద బంధ సుందరగీతి
స్వాదు పదావళీ సామ్రాజ్యమునకు
రాణివై, కవన కల్యాణివై నీవు.

పా లెండిపోయిన పాడి యావుల చూచి,
పూత పూయని గొడ్డుబోతు తీవల గాంచి,
అనుతాపమాలలన్ ఆగ్రహజ్వాలలన్

వర్షించితివి సుప్రభారతుల్ లేవ
కామాక్షీవై, మహాకాళివై నీవు !
దౌర్భాగ్య భారత తంత్రతంతులు త్రెంప,
సౌభాగ్య భారత జాతకమ్ము రచింప,
సౌందర్య మూతవై, స్వచ్ఛందదూతివై
భోగిపండుగ పాలు పొంగింపగా వచ్చి
నావె సరోజినీదేవీమతల్లి !

*

ఆచార్య రాధాకృష్ణ

పృథివీగోళ ముషఃప్రసన్న సుజలాప్తిన్ ముక్త మాలిన్యమై
పృథులాన్న స్ఫురదోషధీమహిమలన్ రేకొత్త, ప్రాణాంబర
ప్రథమోచ్ఛ్వాస మనన్ధ్వనించెతొలిఏబ్రహ్మానువాకంబు, త
న్మధురాలాపమె మాఱుమ్రోగెడిని రాధాకృష్ణ వాగ్వల్లకిన్.

యజ్ఞమే సకల ధర్మార్థ సాధక మంచు
విధియించు వైదిక విద్యుక్తి,
జ్ఞాననిష్ఠయె సమస్త ప్రాప్యములకు సూ
త్రం బను ఉపనిషత్తత్త్వసూక్తి,
కర్మసంసిద్ధి యొక్కటె ఆద్యపరమార్థి
మనెడి మీమాంసక న్యాయపంక్తి,
భక్తియోగమె మానవసముద్ధరణమార్గ
మని చాటు గీతామహావచస్సు,

ఏ యవిచ్ఛిన్న ధారాప్రమేయరాగ
మం దభిన్నభిన్నశ్రుతు లయి లయించు,
నా యతీత విజ్ఞాన సమన్వయమును
తెలిపినావు రాధాకృష్ణ ధీవతంస !

కాలము చక్రమట్లు తిరుగన్ తలక్రిం దగు పట్టుడాకులన్
బోలెయుగ ప్రమాణపథమున్ భ్రమియించెడు, ప్రాచ్యలక్ష్యముల్

తూలెను దృష్టిభేదములతో, నెగబోయు బ్రతీచ్యభావ వా
తూలము స్థూలయంత్రముఖదూషితమై రభసింప లోకముల్.

ప్రకృతి గర్భము గోసి, శాస్త్రములు చీల్చి,
వెదకుదురు పరిశోధకుల్ విసుగు లేక
శక్తితంత్రప్రయోగ కౌశలము కొరకు
జ్ఞానకృషి కెందు నమృత బీజములు లేవి.

త్రవ్వుదురు బొగ్గుకొఱకు పాతాళములను,
వెదకుదురు పొట్టకై నవద్వీపములను,
పగలు రే లయి రేలును పగలు గాగ;
యంత్రమహిమయై నిండు బ్రహ్మాండ మెల్ల.

కామ్యచోదిత మయిన విజ్ఞానదీక్ష
వెదకును ప్రయోగకల్పన విధముమాత్ర,
చూడదు తదుపసంహార సూత్రసరణి;
మారణ మెటేంగి, రేది నివారణంబు ?

రేగు నతిసంచయేచ్ఛ, తీండ్రించు కాయ
సుఖపిపాస, ప్రజ్వలియించు నిఖిలనియమ
వృత్తవిచ్ఛేద నాస్థ, ఈ వికృతియందు
దారి చూపగలా డొక్కతాత్త్వికుండె !

క్రైస్తవ ధర్మవాజ్ఞయ మహోదధి బోవు
పడవకు చుక్కాని పట్టినావు,

జినబుద్ధదేవభాషిత రత్నములను శా
ణిత మొనర్చితివి తద్ద్యుతుల నరయ,
ప్రకృతిశోధకుల తాత్త్వికభావకూపంబు
లను ఘటీయంత్రముల్ వైచినావు,
ఆర్యదార్శనికుల అద్వైతవీథుల
జ్ఞాన భిక్షాటన సలిపినావు,
శాంతి చెడి, కన్ను చెదరి, లక్ష్యము కుదురక
సంశయాత్మక మయిన యీ సమయమందు,
యోగ్యు డెవడు నీకంటె నీ యువజనంబు
నుద్ధరింప రాధాకృష్ణ యోగశాలి !

*

కృష్ణరాయ నాగేశ్వరులు

సృష్టి విపర్యసింప, గ్రహరీతు లథోముఖమై చెడన్, క్రియా
నిష్ఠత భూతముల్ కళవళింప, త్రిశూల ముఖాగ్ని మాలికా
జుష్టములై దెసల్ మసల, శుద్ధసమాధి నటించు తాండవ
ద్రష్ట వినిస్పృహాభినయ రాగము బ్రోచుత సూత్రధారులన్.

అసిధారాశిత మైన యర్జున తపోయజ్ఞాగ్ని దీపించి, తై
జస ధారాదృతతోయతోషిత సుసస్య శ్యామల క్షేత్రమై,
కసటుల్ పాయగ బౌద్ధధర్మ నయదీక్షన్ బొంది, ఈ కృష్ణవే
ణి సమస్తాంధ్ర కథాకిరీటముఖ మాణిక్యంబుగా భాసిలున్.

భారత మాతృకంఠమున బ్రావడ కింత సముద్యతద్యుతిన్
మీఱు ప్రభావమాల నడిమిన్, సుకుమార విదగ్ధ కల్పనా
పూరణముగ్ధమై కొలికిపూసగ నెప్పు మహాంధ్రనాయక
స్ఫారఫలాంశ, తత్కళ కుషస్సగు గాత తెనుంగుతోటలోన్!

కత్తివోలె ననిష్ట రంగములు చీల్చి
తూలిక విధంబున నభీష్ట తోరణముల
నందగింప, శ్రీకృష్ణరాయని కలంబు
మాఱు, నిగ్రహానుగ్రహ మహిమ మాద్రి.

ఆంగ్ల దండ్యాచార్య డగు 'అరవిందుని'
బహ్వర్థ పద భావభంగి తెలుప,

పరతంత్ర భాష్య ప్రవక్తయా 'విపిన చం
ద్రుని' నవ్యవాదము తెనుగు చేయ,
'చిత్తరంజనుని' విశిష్టనీతివ్యాహా
మునకు పూర్వోత్తరములను చూప,
'మోహనదాస' వాక్పుష్పములం దహిం
సా మధుసారము సంగ్రహింప,
నేర్చు శ్రీకృష్ణ రాయని నిర్భయ స్ర
చండలేఖిని వేషభాషలు హసింప,
ఆంధ్రులకు నవ్యభావన నలవరించి,
ఆంధ్రమున తీక్ష్ణగుణశైలి నభిఘరించి–

అతి వికారములుగా నగపడు 'వంగ చి
త్రముల' యాంతర్య సౌందర్య మెన్న,
పాశ్చాత్య పౌరస్త్య బహుళ వాఙ్మయముల
సామ్య వైషమ్య బీజములు వెదుక,
ప్రాతకొత్తలు జతపడక భేదించు ధ
ర్మానువాకములన్ సమన్వయింప,
అర్థవంచిత మైన యభినవ రాజ్యాంగ
ముల దృష్టి దోషమున్ పుడిసిలింప,
అంబరం బంటిపోవు నూహాజగత్తు
నర్థవదాక్య జాలములందు బట్ట,
సాధనయు సాధకుడు నయి సంస్కరించు;
'కృష్ణ' నుద్దీప్త మొనరించు 'కృష్ణు' కరము.

ఆర్థికప్రణాళికను, పరమార్థతత్త్వ
మాలికను గూడ నేకప్రమాణదృష్టి
నారయుచు భక్తపరిభాష ననువదించు
శ్రద్ధ తొలక నాగేశ్వర రాయ కలము.

భోగరతిప్లుతం బయి, యమోఘరుచిం బడి అర్థబద్ధమై
యూగెడి వర్తమానజగదుల్బణ వైఖరి గాంచి, పశ్చిమా
శాగతి బట్టి పోవు ధనశైవలినిన్ మరలించి; తార్జన
త్యాగము లొక్కటే యగును స్వార్థవిహీనున కంచు దెల్పగన్.

నాగలికట్టు కొనం బడు భూదేవి
సస్యములను పెంచి జనుల కొసగ,
బహుపార్థివ ప్రాణబలసంగ్రహ మొనగ్చు
ఫలరూపమున తరుల్ ప్రజల కీయ,
తాను తపించు నుదధియు వర్షాకృతిన్
ప్రాణికోటికి పయఃప్రాప్తి చేయ,
విధినిషేధములు పోవిడుచు కృశానుండు
లోకకర్మల పవిత్రీకరింప,
కర్మచక్రారపంక్తి చక్కన గదల్ప
చాలనోపకరణ మగు సంచయేచ్ఛ
నీ యమృతకల్పనము లేక నిర్ధనాంధ్ర
దేశ మేమూల బడెనో నాగేశ సుకృతి !

అడిగిన లే దను నుడు వెన్నడేని నా
ల్కకు రాని యర్థార్థి కల్పశాఖి,

రచియింతు మనుచు చేరగ శతపత్రముల్
వ్రాయకుండని కావ్యరసికనూహ్యి,
చిత్రింతు మనుచు వచ్చిన పిడికిళ్లి నీ
యక పోవనీని కళాభిమాని,
ఆశ్రమస్థాపన మన్న వేయాఱు స
మర్పింప కుండని త్యాగరాజు,
ఖండ ఖండాంతరమునుండి గంగబోలె
నింటి కేతెంచు ద్రవ్యవాహినికి పెక్కు
గండ్లు గొట్టి సంతోషించు కర్మయోగి;
ఈశ్వరుం డీయ డేల నాగేశ్వరునకు.

గ్రంథాలయముల నాకర్ణించు శారదా
శ్రుతి యైన కవుల యమృత వచస్సు,
గోపురాగ్రముల మేల్కొనియున్న కలశ రే
ఖల నూర్ధ్వమూర్ధ సాంగత్య మెంచు,
ఐశ్వర్య సిద్ధియం దనుభవించు దరిద్ర
లయిన భారతుల యర్ధాన్నభుక్తి,
నీతి సూత్రములు పేనిన హస్తముల నహిం
సా తంతు కరణ కౌశలము నెరపు,
నిందను వదలి వక్రోక్తిని త్యజియించి,
ధృతి నజాత శాత్రవపథ మెన్నుకొంటి;
వాభిజాత్యము 'పత్రిక' యభ్యసింప
పుత్రికవలె, నాగేశ్వర సూత్రధారి!

గీర్వాణమును ద్రోసి లీలించె ధర్మ మా
ర్గ మశోక నృపమౌళి ప్రజల భాష,
అఖిల వైష్ణవ మతాధ్యయనంబు రామాను
జ స్వామి ద్రవిడభాషనె విధించె,
భాష్యపంక్తులు వీడి పాడిరి శైవ ద
ర్శనము కర్ణాటకుల్ షట్పదులను,
పంచమ వేదమున్ బంధించె వాగను
శాసనుండు తెనుంగు బాసయందు,

ఈశ్వరుని సొ త్తయిన జ్ఞాన మెల్ల ప్రజల
కెల్ల యెడల సేవ్యమే యను నెఱుక కలిమి;
నఖిల పౌరకర్మల కా రహస్య మిపుడు
సర్వతోముఖ కారణ శక్తి యయ్యె:

*

రావులింగా రెడ్డి

చైత్రపల్లవ దూతి చక్కిలిగింతలన్
గుస్తరింపగ పాడు కోకిలంబు,
జలక మాడిన నభోజనని ఘనాలక
లాఁబు విప్పినవేళ నాడు నెమిలి,
పండువెన్నెల జున్ను బాలు చేపిన రేల
'స్వరజతుల్' వల్లించు భ్రమర బాల,
దానిమ్మ పగడాల కానుపు గనునప్డు
నామకీర్తన సల్పు రామ చిలుక,
ప్రాణిలోకము, రసవదిష్టార్థర క్తి
నవశ మగునప్డె యున్కత్త యగును కవిత;
రచన లేక, రాగము లేక, రసము లేక,
ఈ జగద్యాత్ర శోభిల్లునే సుధీంద్ర !

కావ్య సౌభాగ్య రేఖలను మీమాంసించి
తెఱవని వాకిండ్లు తెఱచినావు,
ఆంగ్ల భాషీయవాహన మధిరోహించి
గిలకొట్టి కదను త్రొక్కించినావు,
కఱకు మెత్తదనాలు కలిసి పైకొన వాద
వేదికాగ్రముల కవ్వించినావు,

అతి నవీనుడ వయ్య అనుగుతల్లి తెనుంగు
నుడికారపుం జవిన్ మురిసినావు,
ఉత్తమాధ్యాపకుడ వయి రొప్పినావు,
విశ్వవిద్యాలయము మోసి వెలసినావు,
సహృదయస్వామివై కళల్ సాకినావు,
కట్టమంచి రసాల శాఖా ఫలంబ !

మత్స్యగంధి సమీపమందు ముగ్ధుం డయ్యె
ధీరవచస్వి భట్టారకుండు,
సంజయ వాక్యోగ్ర చాలనన్ పొడకట్టె
చోద్య చోదకభాషి సోమయాజి,
రెడ్డిరాజుల చాటురీతి వీధుల దోచె
నవరసమూర్తి శ్రీనాథ సుకవి,
శాలీను ముఖమున సాక్షాత్కరించె న
వ్యక్రాంతదర్శి సూరన్న ప్రోడ,
లక్ష్యలక్షణ రూపకల్పనలయందు
ద్యోతమగు నుదాత్తుల సంప్రయోగరేఖ;
అట్లె బింబించెదవు భవదాత్మ సురభి
శ్యామల వచోముకురమందు రామలింగ !

*

కలియుగార్జునుడు

కూరిమి వీర దంపతులకున్ జనియించిన భారతీయు లా
చారతపోధురీణు లయి సాధన చేసి గడించి రే ద్విష
ద్దారణ దారుణం బయిన ధర్మధనుస్సు, తదీయతేజ మిం
పారగ గాచుతన్ కలియుగార్జును అప్పయధన్వి నెప్పుడున్.

విన్నాము కడుపులో నున్న కండలు కద
లంగ భారత రణరంగ చరిత,
చెవి యొగ్గినాము పుచ్చినశల్యములు మాంస
గింప రామాదుల యంపకోత,
ఆలించితిమి గుండె లదర పల్నాటి వీ
రుల గండ్రగొడ్డండ్ర రోషపదము,
అవధరించితిమి కన్నవవేడి యెఱు పెక్క
రాజపుత్రుల యల్లెత్రాళ్ల మ్రోత
భావమున; నంతె కాని మా పాపవశత
చూచినది లేదు, చూడగా నోచ లేదు;
నేటికి ధనుస్సు నెత్తి సంధించినావు
మా యదృష్టం బిదియె అప్పరాయ ధన్వి!

వ్రాసిన వ్యాసవాక్యముల భావభరం బెఱుగంగ లేని స
న్న్యాసుల, మిట్టి నీమగతనమ్మునకుం దగు వీరగౌరవో

ల్లాసము నెట్లు సల్పగ గలారము, మాటలు లేని మాదు వి
శ్వాసమె పచ్చకప్రపు నివాళిగ గైకొను మప్పరాణ్ణణీ !

వల్లె చెప్పిన వేదపన్నాలు వర్ణించి
బాణదేశికు డైన ద్రోణుశక్తి,
మంత్రోదకముల నిర్మల మైన చేదోయి
రక్తాంజ లిడిన భార్గవుని దీక్ష,
అమృతతేజోభూత మయిన గంటము వీడి
కత్తి దాలిచిన తిక్కన యశస్సు,
గోచీ వదల్చి కంగుల వీరకాసె గ
ట్టిన 'అనపోత' ధీరుని తపస్సు,
బ్రాహ్మణుడ వయి ధనువు చేపట్టి నట్టి
నీ భుజాయుగళీపీఠి నిలుచు గాత !
ఆంధ్రలోక ద్రోణాచార్య డనెడి కీర్తి
మోయుదువు గాత శ్రీ అప్పరాయ ధన్వి!

*

౪

సాధుశోధన

మహాత్మ

అడవి స్మృతి తప్పి పడిపోయి నట్టి బుద్ధ
దేవునకు పాలు వోసె నే దివ్యమాత,
ఆ సుజాత నీ గొంతులో అమృతరసము
పోయ దేల నేడు నదృష్టముగ మహాత్మ!

రెండువే లేండ్ల కవల నీ ఋషులభూమి
నెత్తినా వహింసాధ్వజ మెత్తుగాను
చావ నున్న హింసాపిశాచమున కింత
దేహమును కోసి బలి యిచ్చితివె మహాత్మ!

పృథువు పిండిన జీవనౌషధులు దాల్చి
అలరు ఈ పుణ్యలోకవాతావరణము
భవదమల కాయసిద్ధికి వచ్చు గాక
వలసినట్లు లహర్నిశమ్ములు మహాత్మ!

లక్ష్మి కైదండ యిచ్చి లాలన మొనర్చు
ఏనుగును పీన్గు చేసి హసించు సింహ
ములను జూలుతో లాగితి పొదుగులోని
కవుర! పాల్ద్రావి వర్ధిల్లు మని మహాత్మ!

పగలచే తెగటారవు పగ లటంచు
పుత్రభేదక శ్మల మైన భూమిమీద,
వంచినాడవు శిరసు ప్రపంచ మదర
కంటక కిరీటమునకు వేడ్క-ను మహాత్మ!

కాళ్లు చేతులు నెత్తురు కాఱ శిలువ
మీద 'అపరాధిజనుల క్షమింపు' మనుచు
ఈశ్వరుని వేడికొన్న ఆ యేసు క్రీస్తు
కీర్తి తనవారి కింత దక్కె-నె మహాత్మ!

గురులవేదిక కవల, భూవరుల సింహ
పీఠముల కెత్తుగా నిలిపితివి ధర్మ
మకుటమును, ప్రేమదీపము మండుచుండ;
అహహా భారత భాగ్య మే మన మహాత్మ!

మాతృగర్భ వ్రణంబును మాన్ప శస్త్ర
మంది తీవు, నీ తను వంకెనా విసంబు?
ఊర్ధ్వ నక్షత్రలోకమం దున్న సిద్ధ
పురుషు లద్దాని నేల మాన్పరు మహాత్మ?

సత్య మెడల నసత్యకోశంబు నుండి,
జ్యోతి ప్రజ్వరిల్ల గ తమస్సును పెకల్చి
మృత్యుకరమున అమృత పాత్రికను కొంటి;
కర్మయోగ సూత్రములు తెగవో మహాత్మ!

*

ప్రతిబింబము

ఎందు కింత క్రూరంబుగా నెడల పెడల
చీల్చి చిందరవందర చేసివైతు
వ్రేలబడిన యీ కుటిల తమాల శిఖల
నిలువుటద్దాన కెదురుగా నిలిచి నెలత ?

జొంపములు గొన్న యెలదోట శోకపెట్టి
చి క్కెడల్చు ఘాతుకులు నా స్మృతికి వత్తు
రబల ! పరిమళపిచ్చిల మయిన నీదు
నీలసూత్ర కులాయ దుష్పాలనమున.

మృదుల రుచి రుచిరము లయి కదలికల యొ
యారమల్ గురియగ మనోహరము లైన
ఈ సుబద్ధ పుష్పంధయన్యాస మేడ ?
వెలది, నీచేతి ధవళ లవిత్ర మేడ ?

ముసురు మో మని కినిసితో, కొసలు సాగి
వెను దగులు నంచు గోపింతో వెలది ! యేల
అణచి స్నేహము లేక యీ యంజనాద్రి
కాటుకపులుంగు మెఱుగు రెక్కలను ముడుతు ?

సందెగాలికి చెదరు నాషాఢమేఘు
పింఛములవలె నటు నిటు విరిసి కలియు
నట్టి యీయతసీకును మార్దశయ్య
నగునె, వెల్ల అంపముమీద నాఅవేయ ?

బుద్ధ భిక్ష

ధర్మ ధేనువు చేపగా దాయగట్టి
జగతి బిడికె నెవం డహింసాపయస్సు,
నా తపస్వివరేణ్య నామామృతంబు
వీధివీధుల బడి పంచిపెట్టుకొనుచు-

కాళ్ళు కందగా కట్టిన గడప లెల్ల
నెక్కి- దిగితిని పగ లెల్ల నీ పురాన,
పిలిచి నో రార చేయూర భిక్ష పెట్టు
గ్రామవాసి యొకండును కానరాడు.

వృత్రవధ కీర్తనము చేయు వేదవాణి
నధ్యయన మొనరించు బ్రాహ్మణజనంబు;
సృష్టిచేతన మెల్ల నార్ద్రీకరించు
మహాదహింస కే పగిది బ్రహ్మణ్య మిచ్చు?

చంప చే యెత్తు కటికికసాయి యసికి
నవ్వుచు శిరస్సు వంచిన పువ్వు పెడద
జన మనోనుజీవిత పయఃపూర మైన
మండు హింస నేటికి పరిమార్ప లేదొ!

ఊరి నలుప్రక్క లండును నుదయవేళ
కదలి, చీమలపుట్టల వెదకి వెదకి,

మంచి బియ్యము చల్లు సంసారు లకట,
మారినారు మతద్వేష మలిన మంటి!

వేసవి దినాల పక్షి దప్పికలు దీర్ప
ప్రమిదలను మంచి నీ రోస్సి బయటి గోడ
మదురులందున బెట్టు బ్రాహ్మణ పురంధ్రి
లకట, యిపు డేల యిటు లదయాత్మ లైరి?

లేళ్ళ మేతకు పచ్చికబీళ్లు పెంచి
విడిచిపెట్టు కర్షకులు లోభింత్రు నేడు
కరుణమాలి తోటల కెల్ల కంచె వేసి;
మారెనె అశోక ధర్మ చక్రారపంక్తి?

తొట్టిలో పసిపాపను, దొడ్డిలోని
బాలవత్సమున్, తోటలో పచ్చిమొక్క
నేక వత్సలదృష్టితో సాకినట్టి
ప్రియకుటుంబిను లెల్ల రే మయిరో నేడు!

తీయ నీయ లేదు తేనె తెట్టెలనుండి,
త్రుంప నీయ లేదు తొడిమె ననలు,
కోయ నీయ లేదు కొమ్మలన్ ఫలములు,
ఎటుల మాఱెనో యహింస నేడు!

కావి గొన్న పరివ్రాజికా కులంబు
సుఖముగా చైత్యములయందు సుప్తి నెందు;

రాళ్ళ నిలువున ప్రియదర్శి వ్రాసినట్టి
ధర్మ పంక్తులు ధూళిలో దాగె నేడు.

కొఱికివేయుచున్నది చలి నరము లెల్ల
స్రాయమున నున్న నన్నె సర్వాంగకముల;
కాన్పు లుడిగిన యీ గోవు కదల లేక
వణకు చున్నది నా వచఃఫణితి పగిది.

డొక్క లంటుకు పోయె, కండ్లు ముసుగు వడు
నీ పయస్విని నక్కటా యెట్లు చూతు!
చలికి కప్పుద మన్న వస్త్రంబు లేదు
ఒక్క కావికౌపీనము దక్క నాకు.

అనుచు విలపించుచుండె సన్న్యాసి యొకడు
లేవ లేని ఒక్క ముసలిగోవు పొంత,
ఆంధ్ర రాజేశ్వరీ కంఠహార మయిన
ధాన్యకటకమునం దొక శూన్యవీధి.

మేత తేలేదు, వృద్ధ గోమాత బాధ
చూడలేదు స్రాణములు కొట్టాడుచుండ;
ఏమి తోచక చేకోయి నెత్తి గోమ
తల్లిని కవుంగలించె వత్సము విధాన.

బుంగతో నీళ్లు మోసుక పోవుచున్న
పేదరా లోర్చు చూచె హృద్భేదక మగు

నా మహార్తిసంక్రాంతి నిం కేమి చెప్ప
కలదో యేమొ సూత్రాత్మ జగత్తునకును !

ముందు వెనకల వచ్చుచున్ పోవుచున్న
పౌరులను జూడలే దామె, వారిమీద
చినిగిపోయిన తనమేనిచీర విప్పి
బుద్ధభగవాను పేరు చెప్పుచును కప్పె.

*

ఉత్తరాశ్వాసము

పసరుంబచ్చిక లిచ్చమై తిని, సరఃస్వాదూదక మ్మాని, ర
మ్య సరిత్కూలములందుపంచుకొనిరోమంథమ్ములన్ సల్పు మా
పసులన్ బట్టిరి శత్రు; లావుల మరల్పన్ లేక వెనాకొడి, యె
ట్లు సమర్థింతువునీదుచర్య? నగుబాటుల్ మ్రింగెదే రచ్చలోన్?

ఆలున్ పాలును లేక గోష్ఠములలో నట్టాకటన్ వత్సముల్
సోలున్, చూడగ లేక గోపకులునున్ క్షోభింతు రీపాటి; కీ
యాలమ్మం దరులన్ వధింపక భయ వ్యత్యస్త చిత్తుండవై
కాలుం గేలు గదల్ప, వీ పిఱికిర క్తం బేడ రాబిడ్డకున్?

ఆశల్ మీఅగ నిన్ను బంపి రరికూటాటోపమున్ మీటి గో
రాశిన్ వీటికి గ్రమ్మరింతు వని; శత్రు మ్మంది చక్కాడు; లే
దా శంకింపక తేరిమున్నెగలమీదన్ రమ్ము; నారీజనుల్
కాశల్ గట్టి తెగింపరే నరులు బిక్కంబోవు దుస్సంధులన్!

సరసాంతఃపుర శిష్టకన్యలకు లాస్యక్రీడలన్ నేర్పు కా
పురుషుం డేడ? భయద్రణోచిత భుజాపుంభావ సాధ్యాశుగా
చరణం బేడని సందియంపడకు; మ స్మద్బాణసంజాత మీ
కురుసేనాహరిణాంకమండలము మ్రింగున్ చూతురాహా క్రియన్.

మగవా డాడుది గాక క్షాత్రజనసామాన్యాభిమానమ్ములన్
తగులం బెట్టితి దేశకాల పరచింతన్, సాహసోత్సాహముల్

తెగె తుత్తున్కలు గాగ, భారతకథాదీపంబె చల్లాఱిపో
వు గతుల్ పట్టిన ఏటికో పిదప నీవున్ నేను పాడుర్వి పై?

పన్నెండేండ్లు కటుప్రవాసగహనావాసార్థి నల్లాడి, ఈ
సన్నన్ చచ్చియు చాని చందమున అజ్ఞాతమ్ము పోద్రోసి, ర
క్తాన్నమ్ముల్ బలిగోరుచున్నవి మదీయక్రూరశస్త్రాస్త్రముల్
మిన్నుల్ దన్నుశమీమహీరుహము పైమేల్గొల్పుమో ఉత్తరా!

చావన్నన్ భయమేల క్షత్రియుల? కస్వాధీనవృత్తమ్ములే
చావుల్, చావులకన్న కష్టములు; అస్తశ్రీపురుష ప్రౌఢ ల
క్ష్మీ వైధవ్యము నేన చూచెదనె? ఇస్సీ క్లీబమీమాంస చే
తో విద్యుత్కలనన్ గ్రసించెడు నిరర్థం జేగు లోకం బెదో!

ఆతిఘోర మ్మగు దుస్తపస్సునన దివ్యాస్త్రమ్ములబ్బెన్, బహూ
కృతిగా నిచ్చిరి మెచ్చులాడి ధవళగ్రీవాభిరామాశ్వ శో
భితమాస్యందనమున్; కటా! కడకునిర్వేదవ్యథా ధూమధూ
పితమై మాయునె పాండుమధ్యమ భుజాభీలప్రభావద్యుతుల్?

*

౫

గేయ గుచ్ఛము

౧

వసంతము

(రవీంద్ర గీతి కనువాదము)

నేను వచ్చా నమ్మ నేను వచ్చానె
ఆలసింపక రారె యాడు కొందాము.

ఏడాది తొలికాగి లెచట దాచారె?
నా పూలపల్లకీ నే పొంత నిడిరె?
తేనె వసంతాల తీర్థమ్ము లాడి
పసుపు కోకలు పిరుం దసియాడ దాల్చి;
నేను వచ్చా నమ్మ నేను వచ్చానె:
ఆలసింపక రారె యాడు కొందాము.

వేకువే వికసించు వేసాల మొల్ల!
ప్రొద్దు ప్రొద్దున పూయు ముద్దైన రోజా!
మవ్వముల్ రువ్వేటి మధ్యాహ్న మల్లె!
అందాలు పిదికేటి సంజె సంపంగి!

పరిమళం బెగబోయు పచ్చగోరంట !
పైరగాలికి నవ్వు పడుచు గేదంగి !
నేను వచ్చా నమ్మ నేను వచ్చానె :
ఆలసింపక రారె ఆడు కొందాము.

చూచినా మోయి కుచ్చుల పూలరంగ !
నీ ముద్దురూపు వన్నెల కోడెకాడ !
చిగురు పాగాచెంగు లెగిరి జీరాడ
పడుచు ప్రాయము తీవి పగిలి పోవంగ
తొపుచీరెల మావి దాపలి దిశల
విరజాజి పందిళ్ళ వెలపలి పొదల
నిన్ను జూచా మోయి నెఱజాణ తునక !
నీకు చిక్కా మోయి పోకిళ్ళ పుట్ట !

* *

ఎవ్వారే నను బల్కరించేరు ఇచట
మురళి వాయిస్తు నే పోవుచుండగను ?

మావికొమ్మను నేను మన్మథాకార !
నిలుపజాలని రక్తి నిన్ను పిల్చేను.
నిన్ను జూడక మున్నె నీ దివ్యమూర్తి
నా చిత్తబల మెల్ల దోచెం గదోయి !

నీ పూత వాసనల్ రాపాడి నన్ను
నాగర్వ రాగంబు లాగెం గదోయి !

ని న్నెఱుంగక నుండె నిన్ను భావించి
ప్రేమించినా నోయి బేలనై స్వామి!
మావికొమ్మను నేను మన్మథాకార!
నిలుపజాలని రక్తి నిన్ను పిల్చేను.

* *

తొలిజాము చల్లగా తొలగిన పిదప
ఆటపాటల రక్తి యలసిన వెనుక
వీథిలోపల ధూళి వేడి యెత్తంగ,
కడవల నీరాన కాకు లేగంగ,
వేసవి తలసూప నే సొక్కి సోలి
నిష్క్రమించేవేళ నిలుతురే మీరు?
ఎవ్వరే నను బల్కరించేరు ఇచట
మురళి వాయిస్తు నే పోవుచుండగను?
నేను వస్తా నోయి నేను వస్తాను,
మొగ్గమల్లెను నేను మురిపాల మొలక!

నీ యుత్తరీయంపు నీడ వెంబడిని
నీ కప్పురపు తమ్మినిగ్గు నందికొని
నీ నిల్వు తిలకమ్ములోన చెమ్మగిలి
నీ రాగమాలలో దారమై పెనగి
వలపుతో కడదాక నిలిచి యుంటాను
ఆసతో నందాక అంటి యుంటాను.

* *

సన్నజాజిని నేను సరసాలచైత్ర!
తేనెచిన్నికాను నేను తియ్యాలతునక!
నీ సిగపూలలో వాసనై యణగి,
నీ కంఠమాలలో రేకునై కలసి,
పూలు రేకులు కూడి పొలుపారుదాక,
తమ్మి తూడును కూడి తనివొందుదాక,
నీ వాక్కు కర్థమై నే వెల్లుతాను,
నీ చూపుపాపనై నే నటిస్తాను.

ఎడబాట్లు కలిగేటి యెండకాలమున
నను వీడక కృశించు ననరాణి యెవతె?
నా వేణువును కరుణమ్ముగా నూది
అప్పగింతలు పాడు నార్ద్రికాలమున
ఎల్లెడ కారాకు లల్లాడువేళ
అంటియుంటా నెవ్వ రవుదు నా దండ?

* *

గన్నేరు మొగ్గనే గరువాలగడ్డ!
నిన్ను మోహించాను నిండారు కూర్మి.
నీదు కౌగిట నన్ను నిలువని మ్రోయి,
నీ శయ్య నన్ను రాణింప నిమ్రోయి,
నీ నవ్వు చల్వలో నానని మ్రోయి,
నీ లాలనసుఖాన సోలని మ్రోయి!

నేను వస్తా నొాయి నేను వస్తాను :
వచ్చి నీ వెనువెంట వలచి యుంటాను.
మందారమును నేను మాధ్వీపిపాసి !
నీదు పచ్చనిరూపు నే కోరినాను.
ఏ కిన్నెర స్వరాన నెలు గెత్తి మమ్ము
పిలిచితో ఆ ముద్దు పిలుపు లోపలనె
కలదు నీదు వియోగ గద్గదస్వరము.
నే నెఱుంగుదు నొాయి నే నెఱుంగుదును;
నేను పోల్చితి నొాయి నేను పోల్చితిని.

ఎందుకో ఆలస్య, మెందుకో అలత,
ఎందుకో సందేహా, మెందుకో కలత ;
అందుకో వోయి మోహన సూత్రధారి !
నా ప్రేమపూజ లందపు దండ గట్టి.

*

౨

సంక్రాంతి

వచ్చింది వచ్చింది పచ్చ సంక్రాంతి,
వచ్చింది వచ్చింది లచ్చి సంక్రాంతి,
తేనెవాకలు పాఱు తెనుగు వాడలకు
అందాలు పొంగేటి ఆంధ్ర భూములకు.

వచ్చింది వచ్చింది పచ్చ సంక్రాంతి,
వచ్చింది వచ్చింది లచ్చి సంక్రాంతి,
పంట రాసులపైన పవళించి లేచి
తేట తటాకాల తీర్థమ్ము లాడి.

వచ్చింది వచ్చింది పచ్చ సంక్రాంతి,
వచ్చింది వచ్చింది లచ్చి సంక్రాంతి,
వన్నె ముగ్గులు పెట్టి వాకిళ్ళ ముందు
పూదేనెతో వారు పోతాము రారె;
వెల్లజాదుల మీఱు వీధి వేదికల
గంపలతో పండ్లు నింపుదము రారె.

వచ్చింది వచ్చింది పచ్చ సంక్రాంతి,
వచ్చింది వచ్చింది లచ్చి సంక్రాంతి,

అరటి స్తంభాలతో అందగింతాము
బంతి పూదండలన్ భాగించుదాము
తామ రాకులతోడ ద ళ్ళల్లుదాము
కలవ కాడలతోడ మెలికె లేతాము.

వచ్చింది వచ్చింది పచ్చ సంక్రాంతి,
వచ్చింది వచ్చింది లచ్చి సంక్రాంతి,
చందనం బపరంజి బిందెలన్ నింపి
పసుపు కుంకుమ లాకుపళ్లాల బోసి
పొన్నాకు విస్తళ్ళ భోగంబు పెట్టి
ఆరగింపు మ టంచు ఆమతింతాము.

వచ్చింది వచ్చింది పచ్చ సంక్రాంతి,
వచ్చింది వచ్చింది లచ్చి సంక్రాంతి,
కళ్యాణకంతి ఈ కన్నె సంక్రాంతి
భోగాలబాల ఈ భోగి సంక్రాంతి
వేడుకల్ విప్పార తోడి తెత్తాము
ప్రియ మైన పాటలన్ పిలిచి వత్తాము.

రా వేమె రా వేమె రాగాల కొమ్మ!
రా వేమె రా వేమె రతనాల బొమ్మ!

3

ఆ నీలనగరిలో అందాలవాడ
అందాల వాడలో అది తెల్ల మేడ
ఆమేడదాపునా అమృతంపు కొలను
కొలనిలో చక్కగా కులికేటి పూలు
పూలలో పొంగేటి పాలధారలను
నీ వెండిగిన్నెలో నింపి నెమ్మదిగా
మా చిన్నిపాపకు మాపు రేపుల్లు
చల్లగా తెచ్చియ్య చందమామయ్య!

*

౪

తెల్లకుచ్చుల పాగ అల్లల్ల నసియాడ
చిన్ని గొట్టెల మేపు చిన్నారిగొల్లాడ !
పరుగెత్తి పొయ్యేవు పడిపోయిన ల్లేమొ
పెరు గమ్మ బోయె నీ పెండ్లామ, లే దింట;
నీ జున్నుపా లెల్ల త్రావేమె యింతలో ?
నిలుచుండు కాసంత పలు కున్న దో మామ !
మునిగిపో లేదు నీ ముత్యాల భవనంబు,
పాతిపో లేదు నీ పాడిగొట్టెల మంద.
నిదురపో మాతండ్రి నిదురబో యోయి !
నిదుర బోయె జగంబు నిఖిలప్రాణులతో !
సిరిసిరి జాబిల్లి చెఱిపేటి మోము
పాసిన పుష్పమై మాసెరా తండ్రి !
మల్లె గుత్తులు పాఱజల్లు చెక్కిళ్లు
పిల్లరావి చిగుళ్ళ మళ్లాయె తండ్రి !
పాలు పొంగేటి నీ బంగారు కండ్లు
వాలారు నీలాలు రాలెరా తండ్రి !

*

V.R. NARLA MEMORIAL LIBRARY
V.R.NARLA
D.P.R.I.
Acc. No.

౫

ప్రభాతము

వెండిగొలుసులు లంకె లేసి ప్ర
చండ మగు నీ నీలి తెరలను
తూర్పువాకిలి తలుపు రెక్కల
తొలగ లాగెద రెవ్వరో?

నిదుర విడి ఆశా నితంబిని
నీలవేణి విదల్ప రాలెడి
మల్లెపూవుల పగిది జాజెను
అల్లనల్లన తారకల్.

వండు కుంకుమ కలిపి తీర్చిన
పచ్చి మ్రుగ్గుల అల్లికలవలె,
ఉపరిగత వాతాయనమ్ముల
నుండి అరుణిమ లగపడెన్.

ప్రథమపుత్రోదయము వేళను
భాసిలెడి సంపన్నగృహ మటు
లతివికాస సుఖాభిముఖ మయి
అలరె బో జగ మంతయున్.

RAJARAM.R.V I.R.9.0 .OH .DA

దూరమంచు నిలిచి సూటిగ
తోర మగు బంగారు వలలను
తమ్మి కొలకుల విసరి వేయుచు
తారసించెద రెవ్వరో ?

కాల నాటకమందు ప్రథమాం
కమున సుకవి ఉషఃప్రవేశము
అనుఘటించిన శుభముహూర్తం
బగు నెకో ఈ సందెయున్ !

ఈ మహోత్సవ మధుమదవ దభి
రామ సూక్తము సంత జెప్పగ,
ఇగురు మ్రింగి నిరుక్తి నెటిగిన
పొగరు ద్విజకులమే తగున్.

శీతపీడకు నునుపు మాయగ
సిగ్గు చితికిన కొమ్మ లెల్లను
పల్లవించెను నవ్యరంజన,
వయసు వంకర తీర్చునో !

కొమ్మలకు పగడాల సర మయి
కోయిలకు రక్తామిషం బయి
ఆశలకు ఉద్దీపమా లయి
అలరు అల రీ ప్రొద్దులన్.

అబల అధరము నంటి యంటక
ఆతిపోయెడి ముద్దు లట్టుల
తాకి తాకక ఒడలు పులకల
తడియ నొలయు సమీరములో.

*

౬

యాత్ర

కావికొంగులు లాగికొని తన
కనక భాండముతోడ బిరబిర
సాగిపోయెడు సందె చిన్నది,
సందడింపుడు త్రోవరుల్ !

మూసికొనె ఆశా కవాటము,
ముసుగుబడె ఆకాశ దీపము,
ఆలసించిన కల దపాయము
అంధకారము పైకొనున్.

బుసలు కొట్టుచు ఈ ప్రవాహము
కసరి రేగెడు నల్లత్రాచు;
దాట దలచిన తొందరింపుడు
బాటసారులు తెలివితోన్.

పల్లెవాడో క్రొత్త, నదియును
అల్ల కల్లోలముగ పొంగెడు;
ఒడలు తెలియక మిడిసి పడియెడు
గడుసు తరగలు కైపునన్.

గర్భభూత సహింప జాలక,
దుర్భరంబుగ దుఃఖపడు నీ
పుడమితల్లి కఠోర కంఠము
భోరుభో రని వినబడున్.

కాళవక్త్రము తెఱచి చీకటి
కవియుచున్నది న్రింగు మాదిరి;
వేగిరింపుడు ఏటియావలి
కేగ దలచిన యాత్రికుల్.

కన్ను లుండియు కానరా, వికఁ
తెన్ను దిక్కును తోప దాపయి,
తోడునీడలు లేని వాడలు
కూడ దందురు పెద్దలున్.

పొంగి పొరలు నదిం గనుంగొని
క్రుంగిపోవగ నేటికో యిటు
నావపయి చుక్కాని త్రిప్పగ
నావికుడు నిలుచుండగన్?

ఏటి సందిట ఆడుచున్నది
ఆటబొమ్మ విధాన నావయు;
కేకిసలు గొట్టుచు సుడిం బడు
కెరటములు పయి కెగిరెడిన్.

ఈ మహోత్సవ మధురసంధ్యల
ఏటి కోపము ఏటితల్లికి ?
దాటిపోదము రండు పథికులు
తల్లి చేతుల మీదుగా.

నమ్మనందుకు ఏమి హేతువు
నావికుని ప్రియమైన పిలుపును-
నమ్మి చెడిరే యాత్రికులు మును
ఇమ్మహీ వలయమ్మునన్ ?

*

౭

పాలబాన

అత్యంత సుకుమారి వైనట్లు కనుపింతు
వేలాగు నడిచితో ఈ దూరపథ మెల్ల ?
ఏ లీల గడచితో ఈ ముండ్ల పొద లెల్ల ?

ఆకు పచ్చని నిగ్గు లసియాడు నీ మేన
ఏ భంగి మోసితో ఈ పాల భాండంబు ?
ఏచాయ మూసితో ఈ బాలభాగ్యంబు ?

కూర్చుండు మొక్కింత చేర్చుక్క చెమ టాఱి
సోలేవు లేకున్న సురపొన్న సుమమట్లు,
వ్రాలేవు లేకున్న పసి తమలపా కట్లు.

గులక ఱా బాటలన్ మొలక పూదోటలా
గే చాయ మార్చితో ఈ మెత్తని పదాల ?
ఏ తల్లి నేర్పెనో ఈ యింద్రజాలమ్ము?

ఎవరి యింటివి ఆలు ? ఎవరు పిండిరి పాలు ?
చిన్నారి లేగలన్ కన్నె తీగల గట్టి
కన్నారి కడ కిట్లు మున్నె వచ్చితి వెట్లు ?

పా లూఱు నీ పల్కు బాలెంత పసి చిల్కు--
పా లీయ వచ్చి తీ పడరాని పా ట్లోర్చి
పా లమ్ము వ్రత మంత పరమ భగవదర్పితమె !

ర

చిల్క

పుట్టింది ఒక చిల్క
పొలము పచ్చల బైట—
పొరలు వాకల నాట—
అల్లారు ముద్దుగా – అందాలహద్దుగా
...పుట్టింది ఒక చిల్క

పెరిగింది ఆ చిల్క
పిండివెన్నెల సీమ—
పిల్ల తెమ్మెర లోమ—
పూ బొత్తికలలోన – పోకిళ్లు కల లీన
...పెరిగింది ఆ చిల్క

త్రావింది ఆ చిల్క
తళుకుతీవెల రాలు—
తరిపి రంగులపాలు—
పడుపులు పచ్చగా – పలువన్నె లెచ్చగా
...త్రావింది ఆ చిల్క

చవి జూచె నా చిల్క
చల్ల వెన్నెల రేల —

చందమామల మ్రోలా—
పండుటాకుల జున్ను – వెండిగిన్నెల వెన్న
...చవి చూచె నా చిల్క—

ఆడింది ఆ చిల్క—
అలరు మావుల నీడ—
ఆడు బిడ్డలతోడ—
ఆబాల గోపాల – మానందమున సోల
...ఆడింది ఆ చిల్క—

పలికింది ఆ చిల్క—
తెలుగు మాటి మరంద
మలుగువాఱ– నమంద
సౌందర్య మూరగా – సారస్య ధారగా
...పలికింది ఆ చిల్క—

నేర్చింది ఆ చిల్క—
నిండు కమ్మదనాలు—
పండ్లు పక్వరసాలు—
పొంగారు పదములన్ – బంగారు ఫణుతులన్
...నేర్చింది ఆ చిల్క—

వినిపించె నా చిల్క—
తెనుగు వాకిండ్లలో—

పెనుగు పూ చెండ్లలో—
మిసలాడు మవ్వాల – అసియాడు అందాల
...వినిపించె నా చిల్క
పాడితే ఆ చిల్క
పారవశ్యము పొంగు—
భావదాస్యము క్రుంగు—
తెగిపోవు వీణియల్ – దిగివచ్చు వాణియున్
...పాడితే ఆ చిల్క.

ఆ చిల్క సుతి కొఅకు
ఆరాటపడె గీత—
కారాడె నున్నెత—
రాగాల ముద్దుకో – రసపాక సిద్ధికో!
...ఆ చిల్క సుతి కొఅకు.

విన్నారు జను లెల్ల,
విన్నారు పండితుల్—
విన్నారు పాఠకుల్—
భూచక్ర ముల్కగా – ఆ చిల్క పల్కగా
...విన్నారు జను లెల్ల.

బ్రహ్మాండ మయినట్టి
భాష్యాలు తుది ముట్ట—
పఠియించె నొక భట్టు—
పాండిత్యమున వచో – భాండంబు బరు వెక్క.

ఆ చిల్క నుడికార
మా వేశ మెగబోయ—
ఆలించి వల వేయ—
పరవశంబున జిక్కె - పరతంత్రతనె మెక్కె.

తెలుపారె తూ ర్పెల్ల
తెనుగు కుంకుమ తీగ—
లనుగు కొమ్మలు సాగె—
ఎలు గెత్తె నా చిల్క - అలవాటు మెయి కుల్క.

వినువారు లే రైరి
చనువారలు హాలంత
గణపాఠము - లజంత
భేదాప వాదాలె - చాదేరు మువ్వేళ.

తన ముద్ద గీతాల
కను వైన లయ లేదు—
చను వైన శ్రుతి రాదు—
పరిశోధనమె, సంధి - సదమదమ్ములె యెందు.

తన పొక్కలను నిత్య
తరుణిమల్ పెన వోవు—
తళతళల్ కనరావు—
ఆ ధాతు దుర్గాల - నా దేశ మార్గాల.

పొడకట్ట వేతట్టు—
పొదుచు పూవులమళ్లు—
పదుచు మావికుదుళ్లు—
మారేడుతరు లెల్ల – మహనీయకుశ లెల్ల.

ఆ యగ్ని వేదికన్
ఆ శబ్ద ఘోషలో—
ఆశిష్ట భాషలో—
ఉడికింది ఆచిల్క – మిడికింది కడు నల్క.

వ్రాగన్ను పెట్టింది
మధురకంఠము మూసి—
మనసు ముచ్చట రోసి—
గాసిల్లి గాసిల్లి – ఆసించె తొలి యిల్లె.

భారతారణ్యాన
పడిపోయె నా భట్టు—
విడిపోయె వాకట్టు—
ఇదె సం దనుచు చిల్క – యెగిరిపోయింది.

దానిమ్మ పండ్లలో
తరుణ మాణిక్యాల—
నరుణ రేఖలు తేల—
తీసింది ఆ చిల్క – తేటనెత్తురు తేర.

తినబోయి తినలేక
తననోట బిగియించి—
కనుసూటిగ లగించి—
వ్రాలింది పెన్నాగ్ర - వంతిరొయ్యున సండె.
పచ్చి కెంపుల బువ్వ
భక్షింపగా నుండె—
వీక్షింప కేదండ—
ఒడిసి గైకొనె నింత - లో నెక్క తిక్కన్న.

*

సత్తాక జయంతి

ఓ సుస్వతంత్రమా ! ఓ మోహమంత్రమా !
– నీ రూపు కనబడేనా – ఎందైన – ఎపుడైన
నీ రేక తేటబడునా – ఓ సుస్వతంత్రమా...

నీ నామ జపమాల నిష్ఠతో త్రిప్పితిమి
– కంటక పథాలలో కటికిచీకట్లలో –
కక్కసల చెఱిలలో – ఓ సుస్వతంత్రమా...

నీ మోము భయభూత ధూమాగ్నివలయమో
– కళ్యాణ పాత్రమో – కనక శతపత్రమో –
కనుపించునా మాకు – ఓ సుస్వతంత్రమా...

నిండి తొణికిసలాడు నీ భుజా భాండంబు
– మము బలిమి లాగేను – మధురరస మున్నదో –
మరులవిష మున్నదో – ఓ సుస్వతంత్రమా...

నీ కుశలఖేలనము నిఖిల సుఖరూపకమె
– జగడాల జూదమో – జాతర్లు సలిపేరు
జాతులును రాజ్యాలు – ఓ సుస్వతంత్రమా...

నరుని స్వాతంత్ర్యమై నారీ స్వతంత్రమై
– అర్థ స్వతంత్రమై – వ్యక్తి స్వతంత్రమై
తెగునె నీ సూత్రంబు – ఓ సుస్వతంత్రమా...

జన్మహక్కుల చిక్కి స్వార్జితంబుల చీలి
రాజ్యసీమల నిరికి – పూజ్య మగు నీ పొలము
పండునో ఎండునో – ఓ సుస్వతంత్రమా...

స్వకుటుంబ కలహాలు – జాతి మత భేదాలు
– నీ తలకు చుట్టేరు నీతివేత్తలు నేడు
నిజమో అబద్ధమో ఓహో స్వతంత్రమా...

పంచభూతంబులును భాగాలు పంచుకొని
– తెగి స్వతంత్రించితే – ది క్కేది ఈ లోక
తీర్థయాత్రకు రేపు – ఓహో స్వతంత్రమా...

స్మారక దివసము
30.1.1951

సమాప్తము

జడ కుచ్చులు

nb

శ క్తి

వా జ్మయ మహోదధిం బడి ప్రాకుచుందు
రాగతరణిలో, శ్రాంతి విశ్రాంతి గాగ
తారకలు సూపిన దిశాపథంబు బట్టి
రాగిణుల కాళ్లయందెల రవళి నెనసి.

నీరదములు నృత్యము లాడుదారులందు
కాలఖేలన మెం దెందు కలయ లాగె
అందు నం దెల్ల పారవశ్యమున బోదు
పరిమళము త్రిప్పు తుమ్మెదపడుచు పగిది.

లేదు లేదు నిర్బంధపాలిత పథంబు
నా సువర్ణతరణి కీ విలాసమణికి.

ఒక్క వీచి ముంపగ మఱి యొక్క వీచి
తేల్పగ, నగాధ పాతాళ తిమిర మొక్క
మా అపార నభం బొక్కమాఱు చూతు
పగలు రే లుపలక్షించు ప్రాణి పోల్కి.

కాటియందలి ధూమాంధకార భరము,
పడకటింటి కర్పూర దీపపు మెఱుంగు,
ఒక్కగతిని నా నావకు దిక్కు తెలుపు;
లేదు వ్యక్తికి ఛాయావిభేద మతము.

పోయి పోయి సంపాదింప నాయె నాకు
ఒక్క శ్రావణ రజనీ వియోగవేళ
చినుకు వన్నెల ముత్యపుజిప్ప యొకటి;
తొలగి పోని తారకలె యిందులకు సాక్షి.

కడల కరడులు కరడులై వెడలుచుండె
మధుర జలధర పంక్తులు, మాతృగర్భ
కుహర మెడలెడు వాత్సల్య లహరు లట్లు;
హ్లాదసౌందర్యముల వియ్య మంద ప్రకృతి.

లస దుషఃకంత ధవళ మాలలు గనబడె
నెలల బాలెంత స్తన్యధారల విధాన,
భావ రేఖయు కుటిల కంపనము మానె
సుప్త విరహిణీ భ్రూలతా క్షోభ బోలి.

ఆ మధుర శుక్తి హస్తము నందగింప
కడలియొ డ్డెక్కితిని; కాని కాన నైతి
కలయ వెదకియు నెందును తొలుత నేను
దిగిన సన్నంపు రే, వేమి దృగ్భ్రమంబొ?

తీరమునకు మా బొడ్డి యుద్భిన్నము లయి
క్షుభిత కల్లోలగతి కొట్టికొనెడి యలల
గాఢ కోలాహలం బింత కానరాదు
మెత్తని యిసుక పడకల నొత్తిగిల్లి.

అతివిశాల, మతిస్నిగ్ధ, మతిమనోజ్ఞ
మయిన యా తీర సికతా పథాంచలమున,
ఒకని యడుగులజాడ వే ఱొకడు వచ్చి
వఱకె నిలదు; పారావార పాలనమున.

లేచి పడి నశించిన ప్రతిపీచియందు
ఉదయ మొందును వేఱొక్క ముదితపీచి;
చెరిగిపోయిన ప్రతిపాంథు చరణచిహ్న
ములను వేఱొకనికి శుద్ధతలము దొరకు.

ఆ విలాసము నా హృదయమును కలచె
రజని సంధ్యాకషాయ చిత్రమును బోలె;
తిరుగువాడ స్వచ్ఛంద సుందర విపంచి
కా లతావశ మగు స్వరగతి విధాన.

ఏను తెచ్చిన మృదుశుక్తిలోని జాతి
ముత్యములను లోకముముందు పోయువాడ;
హృద్యమై యొప్పువానిని నేరికొనుడు
అభిరుచికొలంది కౌద్ర సౌమ్యముల నరసి.

సొగసు హృదయము సుకుమార సుమము బోలె
చేతి కందించువాడ రసికజనులకు;
కంఠమాలల ధరియింత్రో! కౌతుకమున
రేకులను చించి యవల పాఱేయ నెంత్రో!

రుచిచకిత మైన హృదయ సరోజగర్భ
మం దనాహత మగునాద మంద మొంది
వాణియై యెప్డు వెలువడు వదనమందు
అపుడె సుకవి కస్వాధీన మయ్యె కవిత.

*

పూజ

చందమామ వెన్నెల పూల జల్లులాడ,
బీళ్ళ పులకరింపగ, సెలయేళ్ళ పాడ,
విశ్వమున పచ్చతోరణాల్ విరిసియాడ,
వ్రేలవే! తల్లిమెడను మాలా లలామ!

బెదరులేళ్లును వెఱ పేది పొదలు వెడల,
చిన్ని మొక్కలు సైతము చేవ గ్రక్క,
జీర్ణ మురళియు మ్రోగ నుజ్జీవరుతుల,
వ్రేలవే! తల్లిమెడను మాలా లలామ!

పొంగి పొడిచిన నదు లెల్ల క్రుంగ చూచి,
ఆకసము బ్రాకు వరదగూళ్ళనగ గాంచి,
త్రుళ్ళి త్రోపాడు మేఘముల్ తొలగ నరసి,
వ్రేలవే! తల్లిమెడను మాలా లలామ!

సస్యములకు పా లిచ్చు వాత్సల్యవతులు
మంగళ తరంగిణులు ధీరభంగి బాడ
భారతీయ గీతా మహాభావ నిరతి,
వ్రేలవే! తల్లిమెడను మాలా లలామ!

చెరిగిపోని చక్కని లిపిన్ చెక్కినారు
ఆల భాగ్య భారత శాసనాల ఋషులు;
వానదెబ్బల త్రుప్పుడు వాయ చదివి
వ్రేలవే! తల్లిమెడను మాలా లలామ!

తెలుగునెత్తుట వెలిగిన దీపకళలు
తెలుగుపాల బేరిన మిగడల తరకలు
తెలుగుతేనె తీయందనమ్ములను తనిసి
వ్రేలవే! తల్లిమెడను మాలా లలామ!

భక్తు డొక విగ్రహము తలపయిని నిలుప
వీరు డొక ఆయుధము మీద బెట్టి కొలువ,
కర్షకుం డొక కాడికిన్ గట్టి మ్రొక్క,
వ్రేలవే! తల్లిమెడను మాలా లలామ!

కన్నె పసుపచుతలు స్వల్ప గారిపేర,
దేవిపేర కుంకుమను శాక్తేయు లీయ,
విప్రులు సరస్వతీదీక్ష విరు లొసంగ,
వ్రేలవే! తల్లిమెడను మాలా లలామ!

కవులు కవితామధువుతో జగమ్ము తడుప,
శిల్పకులు వన్నెకుంచెల సృష్టి దిద్ద,
గాయకులు గాత్ర రక్త రాగముల నెత్త,
వ్రేలవే! తల్లిమెడను మాలా లలామ!

పంజరములోని చిలుకల పాటలందు,
అడవిలోని గోర్వంకల నుడులయందు,
ఒక్కటే శ్రుతి చెదరక పిక్కటిల్లె;
వ్రేలవే! తల్లిమెడను మాలా లలామ!

*

విరహ వీధి

హేమపాత్రల చందన మెండిపోయె,
ద్వారములు మోయుచున్నవి హారములను,
సానలం దింకె స్నానకషాయ గంధ
మబల ! యెవనికోసము సగ మయి తపింతు ?

చెక్కు చెదరని పాపట చిక్కు వడియె,
వేణిబంధము శిథిలమై పిరుదు లొరసె,
కరిగి చెరిగిన తిలక రేఖలను తుడువ
వతివ ! యెవ డాహరించె నీ యార్ద్రహృదిని ?

పాలు పొంగిన గతి పొంగు ప్రణయర్ద్రకి
నాపుకొనలేని పడుచు ప్రాయంబు వగల
నమ్మి యెవనికి నీ మన మమ్మికొంటి
వువిద ! యీ మేఘుమాస నవోదయముల ?

*

పిలుపు

నిశలు పులకించె, కనులకు నిదుర రాదు;
పైదలీ ! యేమిటికి నన్ను బాధపెట్ట ?
ఏ పొదల దాగి పాడె దీ హృదయదళన
దారుణము లైన నగ్నగీతమ్ము లెత్తి.

నా విరహగంధ గీతి కన్వయము చెప్ప
శిరసు లెత్తుచు నున్నవి చిగురుపొదలు,
నవ్వుచున్నది కడల నందంపు సంజె
కావిరంగుల రం గైన మోవి విరిచి.

కొసరి యాకుంబసపు చెఱగులను లాగు
గంధవహుని కౌగిటనుండి కరుణపదము
లల్లుచున్నది శ్రుతుల ప్రాయంపు వంశి
నా హృదయ వేదనాలాపనముల కరిగి.

వలపు పచ్చని దని రక్తి మొలవ బాడి,
విరహ మరుణ మని యెద తపింప విసివి,
చెలిమి నలని దని నిరసింతు విపుడు
ప్రేమ ధవళం బనుచు నింక వినుతు వెపుడు ?

*

మధుమాలి

ఆకసమ్మున పూవులే యందగించె,
వసుధకడుపున పూవులే పవ్వళించె,
ఆలయమ్మున పూవులే యాట లాడె,
ఏల పాడదు తుమ్మెద పూలపాట?

పవనుకౌగిట పువ్వులే సవదరించె,
హృదయమందున పువ్వులే రేకు లెత్తె,
తోటలోపల పువ్వులే తొలకరించె,
ఏల పాడదు తుమ్మెద పూలపాట?

ఎన్ని యెన్ని భవంబుల నేమి యేమి
పూజలను జేసి పట్టి తీ పూలనోము?
చైత్ర సహవాస సుఖము లే చాయ నబ్బె?
తేట సేయుము తుమ్మెదా! పాట బాడి.

తుమ్మెద

కష్టములను శారద చంద్రికల విధాన,
దుఃఖములను తొల్కరి వాన తునుక లట్లు,
అనుభవించితి—చిత్త మాహ్లాద పులక
వివశ మయి సేయు నృత్యమున్ విడువనీక.

స్తన్య భార శీతల మైన జనని యొడిని,
పరిమళ దుకూల మగుభామ పాన్పునందు,
వేదబు క్పాత మగు యజ్ఞ వేదిమీద
నిలిచి – నాదు కౌమారమే నిలిపికొంటి.

ఆట లాడితి వెన్నెల యలల పోల్కి,
పాట పాడితి తెలిసెలయేటి పగిది,
సంకెలల కాళ్ళయందెల చాయ గొంటి,
అన్నిటను – బాల్య లీలలే యనుభవించి.

పాటలు త్తలాడగా గొని పవ్వళించి,
పాటలను చెలికత్తెల భాతి పిలిచి,
పాటలే జీవయాత్రకు బాట చూప
వచ్చితిని, అప్పగింతల పాటతోడ.

ఇంతకన్నను నోము లే నితర మెఱుగ,
ఈశ్వరు డనుగ్రహించె నా కీ భవంబు,
నవ్వుచును పుట్టి, నవ్వుచు నవక మొలయ,
నవ్వుచును పోదు – ఇదియె నా నగ్నలీల.

పాంథుడు

మధుప! యేటి కీ చంచలపథము గొంటి
వొక్కపువునకు పెట్టుదు "చక్కిలింత"
లొక్కపువున పానీయమ్ము గ్రుక్కగొంచు
వొక్కపూవును గీత్రితో నుత్సవింతు.

అంతు లేని యాకసమున కొంతసేపు,
కుటిల పవన వీచికలపై కొంతసేపు,
కువలయో ష్మిలరేఖల కొంతసేపు,
త్రుళ్ళిపడుచు తిరిగెదు మత్తుని విధాన.

తుమ్మెద

చంచలుడ నౌదు నవనికి చలన మొసగ,
విరహి నగుదును కృశులకు వేడి దార్ప,
మత్తుడ నగుదు జతలకు మత్తు వెట్ట,
లేదు లే దనృతం బిందు లేశ మయిన.

ఒక్క పువుపొంత నాడుదు, నొక్కపూవు
పజ్జ పాడుదు, నొకపూవు సెజ్జమీద
శిశువువలె నిదురింతు నీ జీవయాత్ర,
చక్కదనములు లేక నా జన్మ మేది ?

చిత్తచాంచల్య మన్నను సిగ్గు లేదు,
మతిభ్రమణ మనినను నవమాన పడను,
నన్ను నా పూల నెడదీసి భిన్నభిన్న
మార్గముల కీడ్వకున్న నమస్కరింతు.

తార లన్నను మణు లన్న, తనయు లన్న,
పులుగు లన్న, గీతము లన్న, పువ్వు లన్న
నామవాచక భేదముల్; నాకు మాత్ర
మన్నియును పువ్వులే యగు నాత్మసరణి.

పూలకొఱకయి పుట్టితి, పూలలోని
తీయ తేనెను తీయుచు తిరుగువాడ
ఎపుడు నాడుచు పాడుచు; నిదియె నిజము;
భ్రమయొ యున్మాదమో కైపొ వలపొ సొలపొ!

ఈ మధువ్రతమును తుద కెల్ల జరిపి
వదలుదును తేనెపెరలతోపాటు పృథివి;
పిదప నరయుడు చంచల హృదయ చంచ
రీక గీతి సంగ్రహమును ప్రీతితోడ.

ప్రేమచే చెమ్మగిల్లిన హృదయ రాగ
ములను నడిపింప కాల్వ లెందులకు త్రవ్వ?
నడువనిమ్ము నచ్చినభంగి నొడుపు లొలయు
వాలకముతో నెడాపెడ వాక లట్లు.

*

ప్రవాసరాధిక

చదలు పయోదమాలికల శ్యామల మయ్యె, తమాలపంక్తులన్
కొదమవనమ్ము చీకటులకున్ నెల వయ్యె, కుమారభీరు డీ
యదుసుతు డిల్లు జేర్పు మని యాడెడి నందనిదేశ మాలకిం
చి దెసలు సూచుచుం జనియె స్నేహతపస్విని రాధ యొంటియై.

కడలన్ కాల్నడ నేగు త్రోవరుల సైగల్ కానగా రావు, చే
పెదుపాలిండ్లరుచుల్ మరుల్గొలుపగోబృందమ్ము పోలేదు, పెం
పుదు లే ల్లైన కదంబకుంజములదాపుం జేర, వీ సంజ రా
యిడి వీధీముఖమందు నెం దలసితోయీ! ముగ్ధగోపాలకా!

బెదిరి చెదిరిన ఆబెయ్యకదుపు లెల్ల
మంద గొనగ నాకర్షించు సుందరాను
రాగ రాగగీతిక లైన రావు కృష్ణ!
ఎంత చెవి యొగ్గి విని నీ ప్రాంతమందు.

పచ్చనియాకుజొంపములపై బడు నందపు సందెవన్నియల్
విచ్చిన నీ సిగన్ ప్రతిఫలించిన మించులునేని దోప వీ
ముచ్చట యైనతోపున విముగ్ధుడ, దట్టపు చెట్లనీడలన్
చొచ్చితో? యల్లికొన్న సొగసుంబొదలం గనుచాటు లైతివో!

పొనపొనపూలపిండికణముల్ కణముల్ దొరలంగ పూత మో
చిన యెలదీవయిండ్లకడ చిక్కని నీ చరణాంక రేఖికల్

కనబడ, వార్ద్రిదర్భలు సగమ్ము సగమ్ము గ్రసించు చావలన్
జనిన కురంగపుత్రికలు సైతము చూపవు నీదు జాడలన్.

పాదము లొత్తుకో నిసుక వాగుల రేవుల కాల ద్రిప్పి, యా
యా దరులన్ ప్రదోషసమయ ప్రియరాగము లాలపించు వే
ణూదయభాగ్య మెం దణగెనోయి కుమారయశస్వి! చూప వీ
పాదపపంక్తులున్ తలలు వంచి భవత్ భ్రమణాంకసూచనల్.

*

సఖీ సంవరణము

ఎంత వింతలె నాదు కాంతుని వగలు :
సెగ లయి నా యెద తెగ దహియించు !
కనికర మెఱుగడె ? కపట నాటకుడె !
ఆడుదాని రహస్య మారయ లేడె ?

అబలల కతిథిగా నరుదెంచు ప్రియుడు
సందెలు గ్రుంకక ముం దేల రాడో ?
చీర గట్టక, మెయి సింగారములను
సవదరింపక, పూల సరులు ముడువక,
స్రాలుమాలికతోడ పవళించియుండ
బిరబిర వచ్చునే ప్రియవల్లభుండు !
ఏ మని వల దందు నా మోహసఖుని ?
కాదని పల్లెత్తి వా దాడలేనె.

దిన మంతయును తటితీపితో గడపి,
సందెల పిలుచుచు సఖులను పంపి,
నగలు పెట్టుకొని, యందమ్ములు దిద్ది
సన్నని పావడ చక్కగా గట్టి,
కర్పూరపుం దీపికలు వెలిగించి,
పరిమళములు చిమ్ము పానుపమర్చి,

పన్నీరు వర్షించు పందిలి చాయ
రాయంచ లాడు సరస్సుల కెలన
వీణతంతుల మేలవించుచు కొంత,
వేణుగీతుల వలపించుచు గొంత,
తనకోసము విరాళి తాళంగ లేక
ప్రణయ వేగము మది భరియింప లేక
బేలతనంబున వేచిన నాడు
నాచాయ రాడేమి నా నాయకుండు,
నన్ను జూచుచు వదనం బటు త్రిప్పి
తొలగి పోవును, "చీరతోడె" ఓ చెలియ!

సెప జాలక తమి, దీపము తీసి
శయనింప బోయెడు సమయమ్మునందు
చోటి మ్మనుచు సోలుచును వచ్చు సఖిరో!
లేదని పల్లెత్తి లేనప్పుడైన.
వాకిటి పొంత నా వల్లభుం డుండ
చూచి సైపగ లేదె సుదతి! నా మనసు.
తోడివారలు నేను త్రుళ్లుచు నుండ
పెడత్రోవలను తాను నడచునే ప్రియుడు!

వంచిన మొగ మెత్తి కాంచడే యొరుల;
పరితాప మించుక పలుకడే హితుడు;
నాథుని చేష్టల నామది జూచి
ఆనందమే మిథ్య యని తలపోతు.

ఒకొ్కక్కమాఱు వియోగపు వగల
హృదయ మిం తింతలై చెదిరి తపింప,
తీయని ప్రేమకు దోయిలి పట్టి
ఆస వెట్టిన యడియాసకు మ్రొక్కి;

"అబలల హృదయము లధివసియించి
పాలించుచుండు నో ప్రణయతపస్వి!
పరుల ప్రేమించుట పాపమ్ము సుమ్మి!
అంతకన్నను కష్ట మవనిలో లేదు.

"జగముల నేలెడి సర్వమయుడవు,
సొగసుల కరిగెడి సుందరాంగుడవు,
ఆనంద సాగరమం దంద మయిన
గడుసు బంగరు నావ నడుపంగ లేవె?

"అన్నెమ్ము పున్నెమ్ము నారయలేని
ఈ యబలల భ్రమియింపగ నేల?
నీవు నీ వని లాలనీయంపు గతుల
నమ్మువారిని వగ కమ్మంగ నేల?

"ఈ యాడుబుట్టువు లిక చాలు నాకు
పూలదండగ నను పుట్టింప వోయి!
తమ్మిపూవుగ నను దయ జూడ వోయి!
కనక చేలముగ నన్ కరుణింపవోయి!"

అని తలపోసెడి యర్ధ రాత్రముల
విసివి వేసారిన విసమంపు నిశల
పాణముపై కాంక్ష పదలిన వేళ,
ప్రేమపైని విరక్తి ప్రామిన యెడల,
కిలకిల నవ్వుచు క్రీడానురక్తి
అందగాడై చెలువ చిందెడు వగల
నను డాయగా వచ్చి నా నిద్ర లేపి
నను పరవశ జేయు నానా సుఖాల.
తహతహ దార్చు విరహబాధ లెల్ల
అప్పు డసత్యము లని యెంచికొందు.

ఎన్ని తిప్పలు వెట్టి యెంత వేచినను
ఎడబాయజాల దీ హృదయము విభుని!
పలు భవములయందు పలు వేసములను
నను కరగించిన నాయకుం డితడె.

అభిమాన మెడలిన, అవమాన మయిన,
అఖిలలోకమ్ములు ఆడిపోసినను,
నాథునిపై నిల్చి నగ్నమ్ము లయిన
నా యనురాగముల్ మాయవే చెలియ!

ఒకవాటి

పుస్తకము హస్తభూషణంబుగ ధరించి
నడతు వీవీధి నెవడ వో పడుచువాడ!
మృదులముఖియు, నర్ధోన్మత్త హృదయ యైన
ఈ పరవశగాయని పిల్తు రేమి పేర?

పంకబద్ధము లయి దిగబడెడు త్రోవ
లందు కా ల్వెకలింపలే కలసి సొలసి
పోవు పాడియావులు తలంపులకు తెచ్చు
భావగర్భ నిర్భరములౌ పద్యగతుల.

వృక్షమున నిగ్గుచేవ లూహించి గొప్ప
గంద్రగొడ్డంద్ర నటకేటి కాష్ఠ పతులు,
స్మృతికి దెత్తు రయోమయ శ్లేషకుటిల
కవచములు చీల్చు గడ్డు వ్యాఖ్యానములను.

హరిత శాటీకషణ మనోహర నితంబ
యయి ధరణి మేఘదాత్యము నాదరించు,
అమృతరసవతు లై యొప్పు నఖిలవికసి
తార్ద్ర సుమములు బాలెంతరాండ్ర పోల్కి.

పచ్చగిల్లిన వసుమతీ భాగ్యసీమ
నెల్లయెడల కన్విందుగా నుల్లసిలుచు

పసుపు బూసిన ముత్తైదువల మొగాల
ననుకరించి గుమ్మడిపువ్వు లంద మయ్యె.

కలికితీగెల ప్రణయమున్ చిలుకరించి
శ్రావణ వనస్పతులు పచ్చిరసికు లైరి;
ఱెక్క లెత్తని బాలశారికలు కూడ
నీడముఖముల గుసగుస లాడ దొడగె.

పలికించిన పలుక డితడు
చెలిగా, యని తెనుగు మీఱి చెడె నేమొ సుశీ
తల సుభగంబుగ నాతో
పలుకుము నీ వైన చెఱుకు పా లొలుకంగన్.

మేళవించిన తీగెలు మెలపి మీటి
ఈ జగన్ముగ్ధపదము వాయింతొ ? లేక
సఖుడు బెజ్జాలు వేసి సాజంపు విరతు
లొదుగ తీర్చిన వేణు వూదెదవొ చెలియ!

శ్రుతికి జెవు లొప్పగించి రుచు లుదయించు
స్వర కలాపమ్మునకు మదిన్ వశముచేసి
బాహువులు సాచువాడ నీ ప్రణయసుఖ సు
గంధబంధుర మగు భావబంధమునకు.

చనవులు, విలాసములు, మనోజ్ఞములు నయిన
భవదమృత రాగభోగ బాంధవము లతివ!

నాకు బొడగట్టుచున్న వింత యెడ ముండి
నను నతిస్పష్టముగ దర్పణమున బోలె.

పెదవి కదలించి పలికిన పొదలపొంత
త్రెంచిపోసిన ముత్యాలతీరు దోప
కదలుచున్నవి నవ్వు లింకను శుభాంగి!
సూత్ర మెచ్చట వైచితో చూప వమ్మ!

*

తిలకము

కలిమి కన్నియ కలికి నుదుటను
కళలు చిమ్మే కనక తిలకమ!
వలపు కృష్ణుని వయసు తేనెకు
పాత్ర మయ్యే తిలకమా!

పార్వతీ సతి ఫాలతలమున
గర్వ రాగము గ్రక్కు తిలకమ!
ధూర్వహుం డగు ధూర్జటికి ధృతి
దూల ద్రోసిన తిలకమా!

పలుకు పడతుక పసుపు నొసటను
మొలక జీవము లొలుకు తిలకమ!
కలిసి బ్రహ్మను కంఠ మొత్తగ
కౌగిలించిన తిలకమా!

కన్నె రోహిణికయి మరు ల్గొని
యున్న చంద్రుని కన్ను చెదరగ,
ఎన్ని తారల కెల్ల దక్షుడు
వన్నె దీర్చిన తిలకమా!

పెడమొగమ్మగు ప్రియుని హృదయము
నుడియ కున్ముఖశోభ లొలయగ

తడవి, అల జమదగ్ని తన సుత
కిడిన మోహన తిలకమా !

కురులు ముడువక కోక విడువక
చెఱల చీకిన సీత ముఖమున
మెఱయుచును మిసిమించి నెలలును
చెఱిగి జాఱని తిలకమా !

రచ్చ కీడిచి రమణి ద్రౌపది
కుచ్చెలలు కొని కోక లూడ్చిన
చిచ్చువలె నా చెలువ మొగమున
విచ్చి మండిన తిలకమా !

నరకు సేనల కఱకు కోలల
సరకు సేయక సాహసముతో
నరక సాగిన నాటి సత్యా
ననము నంటిన తిలకమా !

వెడద కత్తులు వేటలాడే
కడిది ఘోరపు కదన సీమల
తడిసి వీరుల పదుచు నెత్తుట
ధన్య మయ్యే తిలకమా !

పరిమళమ్ములు పంత మూడగ
పరువపుం జిగి పైకి పొంగే

సరస కాముక శయన గృహాముల
చక్కబెట్టే తిలకమా!

ఇనుపసంకెల లేయ వనరెడి
వనజముఖి దేవకి లలాటము
నెనసి కంసుని హృదయ శైలము
మొన పగిల్చిన తిలకమా!

సిగ్గు వల దని చెక్కిలంటగ
భగ్గు భగ్గను పచ్చి వలపును
బిగ్గ నిలిపే పెండ్లికూతురు
నిగ్గు లేలే తిలకమా!

*

గీతాందేహి

కన్నమీరా బాయి

ఇంత తపించెద వేమిటి కింతీ!
కాంతి విరహమున కగ్గి కృశింప;
వలపులు వాడిన ఫలములు గలవె?
వాసన వోయిన ప్రసవము లేల?

ప్రేయసి వని నడి రేయిని వచ్చి
వాకిట నిలిచిన పలుకకపోతి!

సందెకడల నిండు సందెడు కురులు
దువ్వుకొనుచు నున్న మవ్వపు సొగసు
చూచి చూచి సకియా! సోలిన మనసు
ఆపజాలక విరహంబున వెడలి
మెల్ల మెల్లన నును పిల్లన గ్రోవి
వాయించితి నీ వాకిలి ముందు;
కడగన్ను లనురాగ కళికలు కురియ
చూడవైతివి నను సుందరి యపుడు.

చెదరిన పయ్యెద చెంగులు గనక
చెమరించు చెక్కుల చేష్టలు గనక
ఉయ్యెల లూగెడి యుత్సవవేళ
శయ్యలు సవరించు తియ్యని వేళ;

నీ హృదయము కరుణించునె యనుచు
నీ రాగము రమణించునె యనుచు
అలత "గీతాం దేహి" యని పాడినాడ
"ధన్య మీరా" యని తలపించినాడ.

నాగర♦ గురు చరణంబుల మరిగి
లోకాపవాద విలోలిత కడలి
ననుజూడ లజ్జించి తనుపమగాత్రి!
నను గూడగ ననుమానము పడితి.

దా సి డ్డే వు

సాధింపు లే లోయి సావాసకాడ!
ఈ దీనురాలితో నేమి వాదాడ,
నీ రూపురేకల నెమ్మది వలచి
ఎన్ని వెన్నెల రేల నీడ్చితి వగల.

మబ్బులు గ్రమ్మిన మానులయందు
పులుగులు పాడిన తొలి జాములందు
నీ నీడలే భ్రమలోన నీక్షించి
నీ యడుగుల జాడనే యాలకించి,
నడిరేయి యనకయె నకనక పడుచు,
పడకటింటి తలుపు ఫక్కున తెఱచి,

♦ నాగరు డను తాపసి మీరాబాయి గురువు.

త్రుళ్ళుచు నటు నిటు త్రోవలు సూచి,
అడియాస పా లయి ఆరడి కడలి,
అందెలు మ్రోగునో యని జంకి జంకి,
కుచ్చెళ్ళ పెళపెళకును క్రుంగి క్రుంగి,
సిగ్గున మ్రగ్గుచు చింత కమలుచు
ఎన్నెన్ని సారులు చిన్నవోయితిని !

మీరా బాయి

నీతి మాలిన దని నిందించెదరు
జాతి జాతీన దని శాసించెదరు,
సిగ్గు వీడిన దని చిన్నమా టాడి
పరవశురా లని పాపముల్ పలికి,
వీధుల బోవగ వ్రే లెత్తి చూపి
నొవ్వ జేసిరి నా మవ్వపు మనసు
విసపు గిన్నియ నా పెదవిని జేర్చి !
కసి దీర్పుము "నాగర" గురు మూళీ !

*

[మీరాబాయి, క్షేమ—వీరు ఉత్తర హిందూస్తానపు భక్తురాండ్రు. వీరు పాడిన గీతములు ఇప్పటికిని అచట భక్తి పరవశముగ గానము చేయబడు చున్నవి. ఈ పై రెండు పాటలు హిందీ పదములకు యథానువాదములు.]

ధ్యాని బుద్ధ ప్రతిమ

బహుళాంతఃకరణ ప్రసన్నసుషమా భారమ్మునన్ దృక్పథో
రుహ పాళీయుగళంబు యోగనియమారుఢస్థితిన్ మూసి, దు
స్సహ బాహ్యస్ఖలితప్రపంచ దురవస్థాదూర సంసిద్ధికై,
యహహా! చూచెదె యాత్మబోధన నిరీక్షాపేక్షశిక్షావిధిన్.

బయలన్ గాంచిన గాననయ్యెడు జరాభారవ్యథా దుస్సహా
ర్తి యుతక్షోభ లటంచు నెంచి పటువక్రీభూత దుష్కాలసం
చయ సంచారవికార మారసి, యపస్మార క్రియావృత్తి రో
సియె, నేత్రంబులు మూసితే! హృదయవంశీగీత మాలింపగన్.

సమసెం బ్రాచ్యమహత్త్వతత్త్వము,కళాచాతుర్యము ల్మాసె,బా
సె మహోధ్మయుతప్రశస్తమతముల్, జీర్ణించె సౌందర్యభా
వము, క్షీణించె స్వధర్మభాగ్యమిక సైపన్ జాల నంచార్తి నే
త్రముల న్మోడ్చి హృదంతరంగమున స్వారాజ్యంబు నీక్షించెదే!

నటనం బాడెడు నెమ్మొగంబున చిదానందప్రభాలక్ష్మి సం
ఘటిత ధ్యానవిలాసమూర్తి హృదయాకాశంబులన్ వెల్గు ప్ర
స్ఫుట విజ్ఞానకళాంకురస్తబకిత జ్యోతిఃప్రకాశంబు ము
చ్చటగా జూపెడు సాధుమాగ్ధ్యగుణగుచ్ఛవ్రాతమా!గౌతమా!

ఆసల బో నడంచి, విషయాది శరీరసుఖంబులన్ నిరా
యాసమునన్ ద్యజించి, పరమార్థమెఱుంగ మనం బలంచి, వి
శ్వాసము నించి, సర్వసమభావన మించి, విశుద్ధతన్మయా
భ్యాసముపెంచి, దివ్యపరమావధిజూపెడు నీదుమూర్తియున్.

ధ్యా న గీ త ము

ఋషులు మేల్కొ-ను సుముహూర్త మీ యుషస్సు,
లేచితిని నేను ప్రార్థన లాచరింప,
సృష్టి పసిబాలపగిది నిద్రించుచుండె,
విశ్వవిభుని బాంధవము భావించె నాత్మ.

విరులలోపల మధువు స్రవించు వేళ,
పుడమి నలమిన దోషము సడలు వేళ,
ప్రాణి కర్మాభిముఖ మగు భద్ర వేళ
అబ్బె బ్రాహ్మీముహూ ర్త భాగ్యంబు నాడు.

కామ్య నిష్కామ్య కర్మాను గమనములను
వే అయిన చిత్తవృత్తు లభేద పడియె
మిట్టపల్లము లనక భూమిపయి బడిన
జలము లొక్కటే చదరమై నిలుచునట్లు.

తల్లిఱెక్కల క్రింద మెత్తని సువర్ణ
తూలికల మై మఱచి నిద్దురలు వోవు
కన్నె పారావతముభాతి కదల దాయె
నా యహంకార, మేమి బంధంబొ కాని !

హృదయ మొక 'ఏకతార' పగిది, తనంత
నిఖిల లోక రాగోన్ముక్తసుఖద మయిన

శ్రుతికి మేళన మయ్యె; విరోధములును
ద్వంద్వములును కరిగి యేకధార కాగ.

అంతరిక్షమం దున్న అనంతకోటి
తారలును నిశ్చలధ్యాన ధారణా ని
మగ్నము లయి యోగానంద మధురగీతి
నాలపించె మనఃశ్రుతి కనుగలముగ.

లేత వరియెన్నులను పవళించి లేచు
చవయవ విలక్షణన్యాస మభినయించి,
నేర్పుచుండె జగత్ప్రాణనేత యపుడు
శైత్యశైలూషికి ప్రభాతచాలనమ్ము.

తమసముననుండి జ్యోతిష్పథంబునకు, అ
సత్యముననుండి సత్యసాంగత్యమునకు,
మృత్యువుననుండి మమ్ము అమృతమునకును,
చేర్పు మని ఉపనిష దుక్తిచే స్తుతించి.

రమ్య మయిన దేవీ పంచరత్నములను
కంఠ మెత్తి పాడితి నెడల్ గగురుపొడువ;
సగము విచ్చె పచ్చని వనస్పతుల తలల
నుదయ రేఖలతోపాటు మృదుసుమాళి.

కౌగిలింతల నూగెడి క్రౌంచ మిథున
హింసతో ఆర్ద్రికవితా రిరంస వొదల,

మధుమధుర మైన శ్రీరామకథ నదించు
సుకవి వాల్మీకి చూడగా సొగసె మనసు.

గండు దోపిడికాండ్రతో నిండియున్న
పూర్వరంగము కర్మచాడ్పున నిలబడ,
అశ్రుధార ఛందోధార ననుసరింప
కొండవలె గానబడియె నెక్కండు నాకు.

శివధనుర్భంగమును నెనర్చిన మనస్వి
పెండ్లికొడుకును చూడ తపించె నెడద;
కాని బాష్పస్ఫటికమాలికను ధరించి
విభుని భజియించు పరమసాధ్వియె కనబడె.

కేకయ కుమారి గర్భపంకిలతలిన్ మొ
లచిన పుండరీక మరయ వలచితి; గాని
మగతనమ్మును కత్తిని మడిచి వినయ
కోశమం దుంచు తమ్ముడే గోచరించె.

శుకము కడుపున బుట్టి, వ్యాసునకు కడుపు
చుమ్మలన్ తార్చినట్టి శ్రీ శుకమహర్షి
ధీర మయిన దిగంబరాకార మపుడు
వ్రాయ దొడగితి భావాంబరమును కడిగి.

స్తన్యమును బోలె శుచి యైన శైశవంబు,
మాటు లేనట్టి నగ్న శర్మస్వరూప,

మింద్రియ తురంగ బోధనాభీష్ట ముద్ర;
అందదుకు లట్లు కనుపట్టె నల్పముగను.

యుగ యుగాంతరములుగా పెనగబడిన పు
రాణ గహనమున బడి, ప్రమాణసీమ
లను వెదికి విభాగించుచున్న నిరవధిక
భాను వ్యాసుని చూడగా నాస గొంటి.

గర్భపాతము లగు మాంసఖండములకు
ఘృత ఘటీతంత్ర గోపనక్రియ లొనర్చు
బలవదంతఃకరణ రాగ పాశ బంధ
వేదనా కంపిత కరంబె వ్రేలె నెమట.

క్షత్రియుం డయి బ్రాహ్మణ సహజ మయిన
బ్రహ్మచర్యమున్ బట్టిన భద్రపురుషు
బాణమోక్షణమును, కర్మబంధ మోక్ష
ణమును వలచితి నేకలక్ష్యమున జూడ.

కాని, వేదాంత చీవరకము తొలంగి
డేగవలె నహంకృతి విజృంభీగి యూడ,
హరుని నరుని చెండాడు భయంకరాకృ
తియె స్ఫురించె రజోవాంత మయిన చాయ.

పిదుకుచున్న గీతా క్షీర బిందువులను
శాంతితో త్రావు పాండువత్సమున కెలసె

బుద్ధి; వేదసాగరమందు శుద్ధశుక్తి
నరయ బోవు మహాభాష్య తరణి పోల్కి.

కాని, కాయము నెత్తుట నాన అంప
సెజ్జ నున్న భీష్ముని యభిషేకమునకు,
ధాత్రి విచ్చి స్వచ్ఛంద పాతాళగంగ
యెగయ శర మేయు విలుకాని మొగమె కంటి.

మయుడు సృజియించిన అపూర్వ మణిసభా శు
భా వరణమందు, కృష్ణతో అనుజసహిత
మోలగం బున్న ధర్మభూపాలు దరిసె
మనసు; భారతైశ్వర్య దర్శనము గోరి.

కాని, త్రిజగతీ దుర్లభ మైన ఆ మ
హాభ్యుదయ రంగము తొలంగె; అరయ నయ్యో
ఉభయవంశ వధాభయక్షుభిత హృదయ
యాతనా చ్ఛన్నముఖు డైన యమసుతుండె.

సత్యకు పతివ్రతా సూత్ర సామరస్య
మెఱుగ జెప్పు ద్రౌపదిత్రోవ కెగిరె మనసు;
కాని, ప్రశ్నించుచుండె నఖండ మయిన
వీరసభను ధర్మాధర్మభేద మామె.

అగ్నివలె నధోముఖము కానట్టి బ్రాహ్మ
ణ మహనీయ వర్చస్సునకోసము తివిరితి;

కాని ధనురనురక్త రక్తమున జివికి
తెగియు తెగని జందెములె వ్రేలగ దొడంగె.

అన్నదమ్ము లేకోదర న్యాయ పంక్తి
దాటిపోని రామాయణ ధర్మ మరసి,
ఆసకైపున అనుజు లన్యోన్యకంఠ
ములకు తెగిన భారతనీతి నులికె మనసు.

అట్లు చెదరిన చిత్తలక్ష్యాగ్ర మెట్లో
త్రిప్పికొంటిని మరల వైదిక మహర్షి
భగవ దుపదిష్ట మంత్రానువాకములకు;
ఛాయ లేగె రూపములకు స్థాన మిచ్చి.

వెలుగుచున్న ఆదిత్యులున్, వీచుచున్న
వాయువర్గమున్, పూత ప్రమేయము లగు
సుజల దేవతలును ఏకసూత్రమునకు
కట్టుబడిరి ధర్మమున జగత్తువోలె.

అక్షు లజువాల్చి, హస్తము లంజలించి,
దేవ దేవ! మహాప్రభో! దివ్యతేజ!
ఇవి విరాడంశ లనుచు నూహింతు; నింక
చూపుమీ పరమాత్మ స్వరూప మంటి.

నిశిత నీవారశూక సన్నిభము గాగ
అసిత ధారాధరాంతర మందు వెలుగు

వహ్నిశిఖను సర్వాంతర వ్యాప్తమయిన
జ్యోతిరణువులు లీన మౌచుండ గంటి.

ప్రతి విత్తు దుకూలమై పరిణమించు
మాద్రి, పచ్చిక పాలుగా మాఱురీతి,
సృష్టి బహురూపముల ఫలియింప, కర్మ
లమృత భాగ్యానుభవమున కగుచు నుండె.

వినబడియె నొక్క సూక్తి హృద్వివరమందు;
స్మృతులు మూసి, ముక్కోటి దేవతల వదలి,
బ్రహ్మ విష్ణు రుద్రుల పరంపర త్యజించి
అగ్నిముఖమందె అమృతమ్ము నందు మనుచు.

*

వసంత వికాసము

తరుణ కుసుమ శిఖా సూత్రధారి వగుచు
ముదురు లేతల భేదము లొదవనీక
నిఖిల తరు జగతికిని సంధించినావు
సహృదయానందరాగ రంజనము చైత్ర!

కలికి కోయిల గొంతులో మొలక గీతి,
సోయగపు బూలపొత్తులన్ తీయ తేనె,
పోసితో యెప్పు డప్పు డే పులకరించె
నా హృదయ శయ్య కవితోపగూహనమున.

కొమ్మ కొమ్మన, ఆకు నాకున నలంది,
పూవు పూవున, చివురు చివురున జింద
చిలికితివి నూత్న చైత్ర కాశ్మీర రుచులు
పుడమి నవకమ్మునకు వన్నె లిడ వసంత!

మోళ్ళు మోసెత్త గా మూల మూలలందు
నంద మెగబోయు చైత్రుని యాగడముల
కీడ్వబడి మేలిముసు గింత యెత్తె గగన
భామ, తన కన్నెతప సెల్ల భంగపడగ.

మోదమున మోజుపడి కుసుంభా దుకూల
మందగించిన యవని నానంద బద్ధ

నయనముల చూచి చూచి యున్నాది యయ్యో
మధుతపస్వి కిం కేభవ్యపథమె నడవ?

పొదల వాకిండ్లు తెఱచి తుమ్మెద కుమారు
ల కుపదేశించె గీతా సులభపదమ్ము,
ఆర్ద్రరాగాక్షతలు సల్ల నవని మీద
ఎందుమోళ్ళును చిగిరించె నిండు పసిమి.

ఏమిటికి పొంచి పొంచి లాలించె దోయి!
బాళి బాల గులాబీల జాలి మాలి
మొగము లెత్తవు; లజ్జచే మొలక వలపు
దాటి రాలేక ఱెప్పల దాగు లాగు.

చక్కని నభంబు రంగుల పిక్కటిల్లె
నిండు జవ్వని యరుణంపు గండమట్లు;
రాగగీతల జెలరేగె భోగ పవను
డప్సరసల నృత్యోత్సవ లిప్స లీల.

వీధి కడపటి వ్యాకుల వేణు కుంజ
మాలపించెను సుమనోజ్ఞ మయిన పాట,
కోమల సమీరు డాడించు కులుకు కొమ్మ
త్రిప్పులను గూడ గానమే రేకు లెత్తె.

పవను నడుగుల రవళిక బట్టి కెరలి
కెవ్వు కెవ్వున నవ్వు పక్షి నిచయంబు,

తల్లి పాలకువ నాలించి దాది డోల
గిలకీలల మేలుకొను బాలికల విధాన.

పత్ర వస్త్రాపహరణ విచిత్ర డయిన
శిశిరు వివృత విజిజ్ఞాస సీదరించి,
చిగురు చెంగావి కోక లిచ్చితివి శుభ వ
నీ మత్తుల సంవృతనీతి నెఱిగి.

మొగలి రేకుల మును వర్ష పుత్రకుండు
వ్రాసిన శుభాంకురంబులు మాసిపోయె,
అధర రేఖవంటి కషాయ మధుర పల్ల
వమున నీ వైన చెరగని పంక్తి నిలుపు.

ఏడెసను ద్రెంచితి జగంబు నేమరించి
మధుర గీతా సరసి గట్టు మధుపిపాసి!
అఖిల మానంద సుఖ సుప్త మయ్యె నింక
మేలుకొలుపు వైతాళికు లేల రారు!

తేనె త్రావి నర్తనరక్తి తిరుగు తేంట్లు
పాయలై పాయలై గానబడియె గడల;
స్నాన గంధవాసనలు సాంద్రముగ బెరయ
నాఅవిడిచిన మధులక్ష్మి యలక లనగ.

ఇగురుమావుల కోడెకోయిలల లేపి,
మిసమిసల పూల చెఱిగులన్ పసపు బూసి,

పచ్చి వలపు కాకల నెట్టిపడిన రాగ
సరళి బాడించెదు వసంత ! జగతిచేత.

సమద పికములు పాడు స్వచ్ఛంద గీతి,
దక్షిణ సమీరు డేగు స్వతంత్ర వీధి,
స్వేచ్ఛగా పూచె మంగళగుచ్ఛ లతలు,
జగతి నేల నూత్నప్రాణ మెగయ దింక ?

సుఖ నిశీథము, గీతికా ముఖర పథము
సరస పవనము, సుమదళ చకిత వనము,
పెనగి నిలువగ నీయవు మనసులోని
ప్రియగతుల గంతముఖమున పెకలకుండ !

చచ్చిపోవు కారాకుల స్థానములను
చివురు చేవలు మొలుచు సౌష్ఠవము గనుచు,
మృత్యువున కేలొ భీతి వహింత్రు జనులు
అవల స్వచ్ఛంద సౌందర్య మబ్బుచుండ.

*

శేష చైత్రము

ఇగురు పుట్టిండ్లలో నెదిగిన యెలమి,
కొమ్మల రెమ్మలలో కులికిన కలిమి,
మృదు వనస్పతులలో మెలగిన చెలిమి,
వైశాఖమును జూచి వదలదే చైత్ర!

పూల కొగిండ్లలో నోలలాడితివి,
సరసుల పొత్తులో సఖ్య మాడితివి,
పసి పైర గాలిలో పరువు లాడితివి,
మండు టెండల నివి మానెదే చైత్ర!

రమణుల చరణాల రాచిన లాక్షు,
అబలల యధరాల నంటిన కావి,
కన్నెల నుదురుల కరిగిన చాదు
ఎన్నాళ్ళ మురిపెమో యెఱుగుదే చైత్ర!

కోయిల గొంతులో కోమల శ్రుతులు,
మలయ మారుతములో మధుర వాసనలు,
కలికి పూగుత్తిలో కమ్మతేనియలు,
అనుభవిం తెందాక అందాల చైత్ర!

పత్రాలు రాల్చితి పచ్చని చెట్లు,
జీవన శ్రీమమ్ము జేర్చితి నదుల,

పనిపాట లావల బంపితి విండ్లన్,
చాలదే నీ రాజ్య జయ మింక చైత్ర!

మధుపాతమున భూమి మఱపించినావు,
సుఖర క్తి ప్రజలను సోలించినావు,
పగలు దీర్ఘములుగా పాటించినావు,
చాలవే యీనాళ్ళ చక్కని చైత్ర!

కష్టమో సౌఖ్యమో గడపితి విచట
నీ మంచి కాలంబు నీటుగో చెగయ;
దుఃఖింప కవసాన దురవస్థ కిపుడు-
కాలచక్రము నాపగా లేము చైత్ర!

నవనవ లాడేటి చివురాకు లెల్ల
కఱు కెక్కి నెండ కాకలుబోలె ముదిరి;
సవ్యవాతములు దుస్సహాములై రేగె
నిప్పులు గ్రక్కుచు నెయ్యంపు చైత్ర!

నీ సౌఖ్యసంపదల్ నీ భోగరుచులు,
గ్రీష్మున కిట్టు లర్పింపగా వలసె
నంచు నాకులపడ కవసాన చైత్ర!
ఉదయాస్తమయ తత్త్వ మిదియె సుస్మిలను!

*

పూవు

చెలియల సిగలలో చెలువారు పూవ!
పడతుల జడలపై పవళించు పూవ!
సఖుల ముచ్చటములళ్ళ సవరించు పూవ!
లలనా వతంసమ్ములను గుల్కు పూవ!
పోవకే! మా తల్లి పూజ కో పూవ!

అఱ విచ్చి సిగ్గులన్ కరిగేటి పూవ!
మొగ్గవై మోజులన్ మొలిపించు పూవ!
పూచి శోభనములన్ పొందించు పూవ!
దళముల కౌగిలింతల చొక్కు పూవ!
పోవకే! మా తల్లి పూజ కో పూవ!

చిగురాకు మరుగున చెలువారు పూవ!
కొమ్మల సందిళ్ళ కొన లెత్తు పూవ!
ఎండల కుడుకని యెలపూత పూవ!
వెన్నెలన్ పేరని వెలుతురు పూవ!
పోవకే! మా తల్లి పూజ కో పూవ!

కడుపులో తేనెలు గల కన్నె పూవ!
తనువున గంధాలు దయివారు పూవ!
రెక్కల నందాలు గ్రక్కేటి పూవ!

మోమున లావణ్యములు రాలు పూవ!
పోవకే! మా తల్లి పూజ కో పూవ!

పసుపు కేసరములన్ మిసి మించు పూవ!
నిగనిగ సొగసులన్ బిగివోని పూవ!
పెండ్లిండ్లు పాలించు ప్రేమంపు పూవ!
వీరుని కంఠాన విప్పారు పూవ!
పోవకే! మా తల్లి పూజ కో పూవ!

కాపు కన్నియ కొప్పు కైసేయు పూవ!
ఉపవని నయ్యాల లూగేటి పూవ!
తోట కంచెల వన్నెతో పూచు పూవ!
అడవి డొంకల నంద మయి యొప్పు పూవ!
పోవకే! మా తల్లి పూజ కో పూవ!

సెలయేటి పాటకున్ చెవి యొగ్గు పూవ!
తుమ్మెద సఖులతో త్రుళ్లేటి పూవ!
పైరగాలికి విచ్చి వర్ధిల్లు పూవ!
రంగుల రాశివై రాణించు పూవ!
పోవకే! మా తలి పూజ కో పూవ!

కళల కళ్యాణివే కమ్మని పూవ!
సౌందర్య సరసివే చక్కని పూవ!
భావాల బరిణవే బంగారు పూవ!

చిన్నెల చిలుకవే సింగారి పూవ!
పోవకే! మా తల్లి పూజ కో పూవ!

పెరిగినా, తరిగినా ప్రియమేనె పూవ!
తొలగినా కలసినా తోడేనె పూవ!
ఓడినా, గెలిచినా యొప్పేనె పూవ!
చచ్చినా, బ్రదికినా స్వర్గమే పూవ!
పోదాము ఆ తల్లి పూజకే పూవ!

*

మేఘము

ఆకాశంబున జీఱుకాడె సొగసై యాషాఢ యోషా నితం
బాకీర్ణాలక జాలకంబు లన పాయల్ పాయలై మేఘముల్;
రాకాచంద్రవిలాసముల్ ముసుగువాఱన్ నైల్యమాల్యంబులై
ప్రాకెన్ చీకటిచెట్ల సోయగపు పూరంగుల్ దిశాంతమ్ములన్.

చినుకు చిన్కానకు చీలిన చిన్ని రేకుల
తోడ పద్మంబు లల్లాడ దొడగె;
ధార ధారకు మాపు తగిలిన చిగురుల
తోడ కొమ్మలు సొంపు లోడ గడగె;
జలు జల్లునకు తృష్ణలు సళ్ళ తీయమ్ము
తోడ చాతకము లట్లాడ సాగె;
ఊరు మురుమునకు నంకుర మైన మొలకల
తోడ వేణువులు తూగాడ నయ్యె;
ఖేదమును మోద మవనికి గీలుకొలిపి
ప్రౌఢ వయి నటియింతు వాషాఢ లక్ష్మి!
పల్కలేక ప్రాల్మాలు నా నాల్క గూడ
క్రొత్త చక్కిలిగింతల గుస్తరింప.

ఎండిన బీళ్ళయందు నుదయించిన పచ్చిక కండ్ల పండువై
యుండగ చూడియాలు తల లూపుచు బోయెడి, క్రొత్తనీటిచే

నిండె తటాక గర్భములు, నిష్కుటముల్ కడుశ్యామలంబు లై
మెండుకొనెన్ వనిన్ మొగిలుమేసె బ్రభాతములందుగొండలన్.

నీడల్ గట్టగ భూమియందు, చదలన్ వ్రేలాడు కాదంబినీ
చూడాకృష్ణకలాపగుచ్ఛములపై చూడ్కుల్ కటాక్షించి, లీ
లా డోలాసుఖలాలనీయరతి సోలన్ సాగె నృత్యోత్సవ
క్రీడోన్మాదము లై మయూరములుసారెన్ పింఛముల్విప్పుచున్.

కడలిమూలల నుండి పిక్కటిల లేచి
బొబ్బరిల్లుచు మబ్బులు పోవసాగె
తొలకరి వయఃపయస్సు పొంగుల విధాన
గుబ్బెతలు విప్రలంభ వాగురుల జిక్కె.

*

కవిత

తేట లయిన పుణ్యారణ్య వాటికలను
పుట్టితి నుషఃకుమారి తోబుట్టు గాగ.

ఇగురుటాకు నెలల పచ్చి యెండలందు
అంద మెగబోయు లావణ్య మూహరించి,
పసితనం బసియాడు జీవనము త్రావి,
పెరిగితిని నిత్యకోమల స్ఫురణ లొలయ.

గ్రీష్మమాస వేణికల తేటిన జలాల
స్నాన మాడి శిరోజ గుచ్ఛములు కడిగి
సంజె కుంకుమ తిలక లాంఛనము తీర్తు.

నింగి బాలెంత నడికట్టు కొంగు లనగ
జాలు నతసీపయోద ప్రసన్న రేఖ
లందికొని లాగి చీరెగా నందగింతు.

క్షాళిత విశాల విశ్వరంగంబునందు
నిండువెన్నెల తెలిచాందినీలు గట్టి,
మొలక పచ్చని మ్రుగ్గులు పుడమి దీర్చి,
శారదోత్సవ భోగముల్ సలిపి తనిసి,
పచ్చి ముత్యాల వాయనాల్ పంచిపెట్టు
ఉదయసతి కాకుపచ్చ పయ్యెదలు సాతు.

పత్ర వస్త్రాపహారణ పాపంబుకతన
చిన్నవోయిన కొమ్మల సిగలమోద
ఋతు హితస్నాన శోభన మెదుగ జూతు.

తడిసి తడియని నాజూకు త్రాళ్ళ వలల
భావశుకములు బందాలు పడ రచించి,
ప్రాణిలోకమ్ము నానంద పథ విలీన
మహా దనంత సౌందర్య సామ్రాజ్యమునకు
పెనువలపు గొన నారాట పెట్టుచుందు.

చిక్కిన శకుంతములకు సచిత్ర మయిన
అమల వాగర్థ కేళీ రహస్య మధువు
నామెతలు పెట్టి సాకుదున్ ప్రేమ విరియ.

నాదు సౌందర్య విభవము, నాదు రేఖ,
నాదు కన్నె సింగారంబు, నాదు చేష్ట,
నాదు నడకల పొందిక, నాదు గీతి,
సుమధురం బైన పూజా ప్రసూన మట్లు
అస్ఖలిత మైన కన్నె సోయగము చాయ,
కనుల పూజించి మనసుతో గారవించి
వాణి ద్రావుచు నుందు రరీణభక్తి
పరిపరి విధాల శోభా తపస్వి జనులు.

బాలపుష్పము నంటిన పాప మనుచు,
ముగుదవలె రేకు జెఱగుల మూసికొనిన

మధుర తారుణ్య మర్చనామాత్ర మనుచు,
అడుగు సోకినకడ నెల్ల నణువు లణువు
లగుచు ప్రాణకళలు రాలు నంద మెంచి
కొలుచుచుందురు భావకోమలులు నన్ను.

నిత్యకౌమార తరుణాభిజాత్య నగుచు
నింత స్వర్నాకలంకము నెఱుగ నేను.

*

ఎవరు

౧

ఆఱుచున్న కలంకారి చీరచెఱగు
లనగ ఆశాముఖంబుల నందగించె
భాద్రపద నీలనీరద పంక్తి లపుడు,
వ్రాలుచుండె నభోమణి వాడురుచుల.

తామ్రపర్ణి ప్రవాహంబు దరులు దాటి
వఱద బెట్టినయట్లు చూపట్టె నండె;
మఱలి చనుచుండె పశువులు మార్గలక్ష్మి
వలచి పులకించు నెయ్యారి వగల నడల.

కృష్ణ యెడ్డున నేకాంతకేళి గోరి
కూరుచున్నాడ నొకచోట, కొండనీడ
లొలయగ, కుమారకోమల మలయపవన
మల్ల నల్లన కెరలి యుయ్యాల లూప.

ఎఱుపు విఱుగదయ్యె ఏటి నీట, నొకింత
మునిగియుండె జెల్లు పూల పడక,
దరుల నలుపు మిగుల దర్శనీయమ్ముగా
అచ్చ టచట కానవచ్చు చుండె.

కృష్ణవేణి యందెలమ్రోత యింపు వోలి
లాలిత తరంగ భంగి మాలాపసరణి
శ్రవణలాలన మొనరించె, పరిసరమున
వేణువు లనుశ్రుతుల మురిపెములు గొలుప.

నిండికొన్న సంధ్యారామణీయకంబు,
పొంగి పొరలు స్రవంతీ తరంగ శోభ,
ఒండొరుల ముద్దులాడుచు నుల్లసిల్లె
లస దపూర్వ ప్రణయలగ్న లాలనమున.

ఇంతలోన రక్తిమ కృశియించి పోయె,
చీకటి జడల్ ముసుల్ విచ్చి చిందులాడె;
కావి విశ్రాంతి గనలేదు కర్ణపర్వ
లలిత మైన వీచీ వేణు మిళిత గీతి.

పొదలయం దెందొ కనరాక పూర్ణపరిమ
ళమున త్రోవరులను లాగు సుమము లట్లు;
కటిక చీకటిలోపల కానరాక
పాడుచుండిరి గంధర్వ భామ లెవరో.

హొయా రనుచు ఘోషిలెడి యేటి దారి జూడ,
చూపు దగులవు పాల యిసుక పడకలు
గాని, నును తెల్లు పాన్పులు గాని, మునుగ
నట్టి గట్టుల నలుపు చిహ్నములు గాని.

చాకిరేవున కాలెడు శవ మొకండు,
మినుకులాడు దీపముతోడ చనుచునున్న
నావ యొకడు మాత్రము దోచె నాకు ముందు;
హృదయ మేదో కలస్ఫూర్తి ముదిత మయ్యె.

అపుడు చప్పుడు గాకుండ నడుగు లిడుచు
ఎవరో నడయాడ సడిసన్న లేగుదెంచె;
తొణకి యలసాలసము లయి తోచు నూర్పు
తెమ్మెరల బట్టి వలగొనె గమ్మదనము.

స్ఫుటముగా కానరాని యా సొగసు రూప
మెట్టు చనునో యన్న యనుమాన మెత్తె నాకు,
తదభిముఖుడగా నూరించె నదియు నన్ను;
సంవృతం బైన కవి కావ్య శైలి వోలె.

'ఎవ్వ రీ చిమ్మచీకటి నేకతమున
పోవువా' రని యడిగితి ముందు నేను;
ఎడతెగని వేణుగానమం దడగిపోయి
నాదు కంఠస్వరంబు సన్నగిలె నపుడు.

ప్రకృతి సాక్షిగ ప ల్లెత్తి పలుక లేదు
తన యుదంత మావంతేని చనువు పెనగ;
పరిచయము లేని వారల వరుస లేడ
కాని వాడల నని యైన కసర లేదు.

చుట్టు చెంగావి చీర యంచులు బిగించి
పిరుదు లసియాడ గట్టిన వెలది యొ ర్తు
మేలిపూదండ యొకటి నా మెడను వైచె
భ్రాంతి నా మనోపీచికల్ అంపిలంగ.

మగువ హస్తమ్ముతో తన మస్తకమును
నా భుజస్కంధమందు ఆనగ తవిల్చి,
చేరెడేసి కన్నులనిండ ధార గట్ట
విడిచె నశ్రులు పయ్యెద తడిసిపోవ.

పద్మముఖి నోటి తాంబూల పరిమళంబు,
తరుణ మగు పాణి మంచిగంధంపు పూత,
ఫాలతలి నున్న కస్తూరి వాసనలును
నాదు హృదయ మాకర్షింప లేదు మొదల.

సగము తడిసిన పైటయు, సగము వ్రాలి
యున్న కనురెప్పలును, సగ ముడుకు రక్తి,
మనసు సగము, సిగ్గు సగము పెనగులాడు
నాయమ యవస్థలే సగ మాయె నాకు.

వింతపై వింత మంచు కప్పిన వితాన,
నను చెనకి యాక్రమించె కృష్ణా తటాన,
అకట! యేటి యానంద భిక్షాటనంబొ!
కృష్ణ సంకేత వాటీ నికేతనముల,

ముదిత పెదవి నిగారింప ముత్య మంత
మాట లాడని కొఱత యారాట పెట్ట,
పైటతడుపు కన్నీళ్ళతో పాటు నాదు
మనసు తడిపె ననేక భావనలు నపుడు.

కాంక్షలే నిన్ను విడిచెనో కలికి ! లేక
నీవె కాంక్షల విడనాడినావో తెలుపు
మీ నిశీథితారల తోడు ! కృష్ణ తోడు !
చెడ్డ యొట్టున్న దికమీద చెప్పవేని.

అనుచు దూరమునకు వినవచ్చి వినరాని
యెలుగు బెట్టి యామె బలుకరించి
ఊరకుంటి నంత, నొకకొంత నేపటి
కబల యిట్టు లనియె నమృతఫణితి !

౭

ఓర్వ లేనివా రెవ్వరో యొకరి నొకరు
పోల్చుకొనకుండ క్రిందకు వాల్చినారు,
నీకు నాకును నడుమ నీ నీలితెరలు
సెజ్జపయి ప్రణయులమధ్య లజ్జ లాగు.

ఎవతె వనుచు న న్నడిగితి వీవు ముందు ?
ఎవడ వని నిన్ను నడుగరా దేల యిపుడు ?

సందియం బందితోటు నాయందె రవళి?
ఏల నీ వాలకము సంశయింప రాదు?

ఎవతె నని స్పష్టముగ వచియింప గలనె?
అనువుగా కన్నవారింటి యాడుబడుచు
నీడుగా కొన్నవారింటి కోడ లగుదు
నని గ్రహింపుము యువకుడా, మనసులోన.

ఒకనికి కుమారితను, మఱి యొకనికి సతి
నింక నొకనికి తల్లిని, ఇందులోన
నెవ్వరితనో భావింపుము హృదయమందు
వావివరుసలు రూపింప వశములేని?

నన్ను గని పాఱవైచి ప్రాణములు విడిచె
అనటిచందాన మాయమ్మ, అది మొదలుగ
పెంచి రఱచేతులం బెట్టి పిన్నితోడ
సకల బాంధవజనులు వాత్సల్యదృష్టి.

వెన్నతోడ వండిన ధవళాన్నములను
ఎండ బడి భుజియించుటే యెఱుగ నెపుడు;
పూత నలుగుల తలయంట్లు పోసికొనక
శుక్ర వాసర ముఖములు చూడలేదు.

ఆకుమరుగు పుష్పముపోల్కి నందముగను
నన్ను బెంచుచునుండి, నైనను మదీయ

తరుణ సౌందర్య రేఖలే యిరుగు పొరుగు
ఆడిపోతల కాకర మాయె నోయి!

చదువు చెప్పెను నా కొక సాటి యింటి
చిన్నవాడు నేరుపులు పుష్పించు భాతి;
అలవడియె కొంత చక్కని యన్వయంపు
పాటవమ్ము, అలంకార పరిచయమును.

అంద మయిన పద్యంబుల నల్లు నతడు
నునుపు పోగుల పట్టు నేసిన విధాన;
పాడగలడు తీయని యష్టపదుల నెలమి
సందెలందు గలకల కషాయఘణితి.

పాడుచుండు నే నాతడు పాడినట్లు,
చదువుచుండు నే నాతడు చదివినట్లు,
ఇరువురము గూడి యొక్కప్పు డేకకంఠ
సరళముగ నాలపించు ముచ్చటలు గలవు!

తేటలారెడు శుక్ల చంద్రికల మాద్రి
మా వయసుతోడ చెలిమియు తీవ సాగె,
ఊరివారల దృష్టులు గోరగింప
నాల్క లపవాద రచనల చిల్కరింప.

కొమ్మకొన నందగించిన క్రొత్తపువ్వు
ఎంద ఱెందటి కెన్నెన్ని చందములను

భిన్న భిన్నాశయములు మొల్పించు నవుర!
ఐక్యగతియె ద్వైతాద్వైత మైన రీతి.

కావ్య కలలలో నెదిగిన కవుల మనసు
నళి మధువునుబోలె స్వదింతు మభిమతముగ,
నవరస సుధా ప్రమేయ పానమును మరిగి
తనివియే యెఱుంగము స్తనంధయుల యట్లు.

చదివిన కొలంది నాత్మల నుదయ మయ్యె
భావములు స్వాతిముత్యాల కోవ లటుల;
బాల్య సంలగ్న మైన ప్రపంచరక్తి
పాలు విఱిగినగతి యయ్యె పడుచువాడ!

3

పగలు రే లిట్లు దిన మొక యుగము గాగ
గడుచుచుండ కొండొక స్రాద్దుపొడుపు వేళ,
బిచ్చ మడుగుచు బైరాగి పిల్ల రొకతె
వచ్చె పాడుచు గోయిలల్ మచ్చరింప.

మాసిన మొగాన చెక్కిళ్ళ మవ్వ మొలయ,
పచ్చ తంగేటి పూరేకు వంటి మేని
పసిమి మురికి పేలికలలో బయిసిమాలె
ధూళి మునిగిన బంగారు తునుక బోలె.

ముదిత యింతంత వాల్గనుల్ బెదరి బెదరి
యెంతవఱకు కటాక్షించె నంతవఱకు
నల్ల కలువ పూవుల తోరణములు వ్రేలె,
పెండ్లి వాకిండ్ల పగిది శోభిల్ల వీధి.

అబల యలుగులు తీసిన యమృత సరసి
సరణి కలకంఠ మెత్తి కూర్చనలు నింపె,
ఎన్ని విసరులు విసరె నా కన్నె గేయ
మన్ని విసరుల పారవశ్యములె గురిసె.

పూరిగుడిసె ముందట దివ్య పారిజాత
సాలము పరీమళమ్ములు చల్లు చాయ,
ఎక్కడ ఘటిల్లెనో యెల్ల చక్కదనము
లా దరిద్ర కుమారి మోహనపు బాణి !

కడుపు నిండ కమ్మని యన్న కబళములకు
నోచు కొనని యాకన్నె కే నోము లిచ్చె
రాలు గరగించు గంధర్వ లాలనమ్ము ?
జన్మవాసన లెంత నైజములో జగతి !

మలిన వసనమ్ము గట్టిన మలిన తనువు,
మలిన భిక్షాన్నములు తిన్న మలిన వాణి,
నెట్టు లాసించె నౌర ! యమృతము గురియు
అఖిల కిన్నరీ దుర్లభ మయిన గీతి.

తీవ లెగలాగి దిగలాగి తీవరించు
వైణికులకున్, చిరంతనాభ్యాస కలన
స్వరములను ప్రస్తరించెడు పాటకులకు
అమృత సదృశ మ్మయిన గీతి యబ్బ దేమొ!

మొగము నవనీత మృదులమై యెగయు సతికి
మనసు నవనీత మయి యుండ దనుట నిజమొ!
వన లతలకును ఉద్యాన వన లతలకు
భేద మరసిన కవి యెంత వేత్త యగునొ!

గాత్ర మెత్తి యా బైరాగి కన్నె యట్లు
పాడుచుండెను వాకిండ వాడ లెల
చిత్తరువులతో రాణించు చెలువు దోచె
ఎచటివా రచ్చటనె చలియింపకుంట.

వీధి వీధుల బొరలె నాబిడ విలాస
రాగ లాలిత గాన తరంగ భరము
తెలి తమలపాకు తీవ పాదులకు పాఱు
ధవళ జలకుల్య భాతి నార్ద్రింపు గతుల.

ఆమె పాడిన పాటల నాలకించి
అందు ముకుళించియున్న ఇష్టార్థ మెంచి,
ఒక విధం బైన యున్మాద చకిత దశల
కగ్గ మైతి మే మిరువుర మద్భుతముగ.

ర

పున్నమ జాబిలి నో భామా !
పూచిన వేళల నో భామా !
నెవ్వగ తారలు ఓ భామా !
నిదురింపని నిశి నో భామా !

పవనుని లాలన కో భామా !
పువులు వేచెడి సంజె నో భామా !
మొగలి పూరేకులు ఓ భామా !
మొగము లెత్తెడి తటి నో భామా !

నీపయి మోహము నో భామా !
నిలిపి యోపగ లేక ఓ భామా !
వెన్నెల చూపగ ఓ భామా !
సన్న త్రోవల బడి నో భామా !

తీయని గీతము నో భామా !
తీసిన తెన్నుల నో భామా !
సాగను ప్రేమదీప మో భామా !
చూపిన జాడల నో భామా !

భావోత్తరీయము నో భామా !
పటిచి చేసిన దారి నో భామా !
ఎవరును గనకుండ నో భామా !
యేకాకినై లేచి యో భామా !

కాళ్ళ నొప్పులు పుట్ట నో భామా !
కడు వడిన్ వచ్చితి నో భామా !
నీ పడకటిగది నో భామా !
ఓపిక వెదికితి నో భామా !

వేసిన వాకిలి నో భామా !
వీడగ దట్టితి నో భామా !
సుఖ శయనంబున నో భామా !
సోలిన సుప్తిని ఓ భామా !

కాటుక రెప్పలు ఓ భామా !
కదలక నీ వుంటి వో భామా !
మీటిన కిన్నెర ఓ భామా !
పాట నాపగ లేదు ఓ భామా !

ఏ బంగరు కల నో భామా !
నీ వుంటివో యప్పు డో భామా !
కనురెప్ప లైనను ఓ భామా !
కదల లేదే యప్పు డో భామా !

బొటన వ్రే లయినను ఓ భామా !
చిటు కనలే దప్పు డో భామా !
ఆ పరవశదశ నో భామా !
యదలింప రాదని యో భామా !

అడుగు కదపకుండ నో భామా !
ఆవల వచ్చితి నో భామా !
నీ ప్రేమ యారాట మో భామా !
నీ కొప్పగించితి నో భామా !

సందె రంగుల ప్రాయ మో భామా !
యందంపు వాకిండ్ల నో భామా !
స్వర మధుధారలు ఓ భామా !
జల్లు లాఅని చోట నో భామా !

ఆనంద సూత్రము లో భామా !
అల్లు తెల్లని బైట నో భామా !
నా యాటపట్టులె యో భామా !
నను పున్న ర మ్మట కో భామా !

౫

అతడు వలచిన ప్రేయసి యన్య యనుచు,
నేను వలచిన వన్నెలా డితరు డనుచు,
వేఱు వేఱైతి మంతట, చారు జలద
గర్భమును వదలిన జలకణము లట్లు.
ప్రేమపుష్పమ్ముపై కాంక్ష బెట్టి, మనసు
లుత్కట మ్మగు విరహాన నుడికి కమల,

చీలిపోతిమి త్రోవలన్ చిర విలీన
మధురమైత్రి శరన్మేఘ మాల గాగ.

అంద మైన చందములన్ ప్రియమ్ము లయిన
యాటపాటలన్, భక్తి లీలానురతుల,
ప్రియుని సుఖశోభనమ్ము కోరితిని నేను
సరస సుమముల ప్రియు బొందు చైత్రి చాయ.

కర్కశము లగు నియతులన్, కష్ట మయిన
జపతపంబులన్, నిష్ఠా ప్రచార గతుల,
ప్రియ సమాగమ సుకృత మర్థించె నతడు
భీష్మతపన రోహిణి బొందు గ్రీష్మ నట్లు.

ప్రొద్దుపొడుపుల కమ్మని పూలజతల,
సందెవేళల చల్లని చందనముల,
నిశల మధుర వీణా లాలనీయ రుచుల,
అది మొదల్ ప్రియు కాంక్షించి వెదకుచుంటి.

పైర దిరిగి కళ్యాణంపు పాట బాడు
పచ్చి వంశిని బతిమాలి భంగపడితి
"ముందు ముం" దని వినబడ్డ మోహనోక్తి
సూత్రములు లాగినట్టు లంచులను నడచి.

సంకెలలు త్రెంచి పోదు పూసంకెలలను
ప్రియుని బంధింపవలె నంచు పిన్నవాడ !

నాకు సహకారి వగుచు నీ నావ నిచ్చి
కృష్ణ దాటింపు, మవల సుఖింప నగును.

నావ నడియేట వర్తించె నటివిధాన
నిష్క్రమించిరి పాత్రల నియతి వారు,
అలలచేత పాడించె పాటలను ప్రకృతి
అపుడు నిమ్ముకు నీ రెత్తినట్లు లుండి.

*

కో యి ల

ప్రమదరసాలసోదయతరంగములన్ తగిలించి; పారవ
శ్యమున నయాల లూపెద వయారె! అచేతనచేతన ప్రపం
చము బహిరంతరస్థలన సంగతి మాని ప్రశాంత మయ్యె, నే
త్రములకు కానరావు మధురమ్ముగ పాడెద వెందో కోయిలా!

శాంతి సాగర మగ్న మా జగతియందు
తావకీన సరస ఘోషయే వినంబ
డెడు; నడికిరేయి గుజ్జు కారడవి కెలన
వినుచు నెలసోన బిలబిల ధ్వనుల బోలి.

మాదు సుకృతంబువలన నీ మధురసూక్త
లింత వినబడు కాక ద వ్వింత యున్న,
ని స్తరంగానిలాబ్ధి సంధించి యణగి
పోక పఱతెంచు చెట్లు నీపోక లిటకు.

చదలనుండి చల్ల నగు తుషార కణము
లురులు నట్టుల హాయియే మురియు నీదు
కలకల కషాయ మాధురీ విలసన లలి
త పదజీవనం బయిన గీతములయందు.

పిలపిల మంచు మంచు గురిపించెడి వేగున లేచి చిన్ని గం
టలు మెడలందు ఘల్లనిస్ఫుటమ్ముగమ్రోయగ మేయుగొట్టెమం
దల నరికాచు గొల్లని యుదారపు టీలలలో ప్రతిధ్వనుల్
మొలవగ జేసి మైమరపు ముంపుల ముంచెదు నీదుపాటలన్.

కిన్నెర లొయారముగ పలికించు మించు
బోణు లదె యపస్మార నిద్రాణ లగుచు,
పలుకుబడి యింపు, సన్నంపు పెలుగు కళుకు,
మృదులతాగతి, నెఱుగ కానుదురు మూర్ఛ.

ధవల చిరత్న రత్నరచితం బగు సౌధము నగ్రమందు పూ
నవకపు సెజ్జపై వలపునన్ తన వీణియ మేలగించి, మో
హ వశముగా ప్రపంచమును నాకులవెట్టు కుమారివోలె నీ
భువనము లెల్ల నాదమయయముం బొనరించెద వౌర కోయిలా!

పొరలు పగులని మొగ్గలు పరిమళింప,
బాలభాషల పగిది నవ్యక్త మాధు
ర్ీ ధురీణ సారళ్య సంప్రీణనమ్ము
క్రుమ్మరించెడు నీ గీతి కోకిలంబ!

రతనపుముక్కలట్లు రుచిరం బగు పల్కుల యందచంద మం
చితముగ నేర్చి కూర్చి విరచించెదు నీ మృదుగీతి, నింతయున్
యతనపు పాటవంబును బయల్పడనీవు పికమ్మ! నీదు గు
బ్బెత నయగారపుం గయిత విశ్వము మూర్ఛిలజేయు టబ్రమే!

చినుకులు చిక్కులై మధువు చిందెడునట్లు, లలంతియంత లౌ
తునుక నుడుల్ జతించి, కలదోమటి లేదొ! రసంబొ! భావమో
యని యెది యెద్ది యంచు కవు లబ్బులు సాచగ మబ్బునీడ డా
గిన నెలరేక సోకు లొలికించెదు నీ కవనాన కోయిలా!

మఱచిపోయిన యే రసమయ సజీవ
గీతికలు మాకు విన్పెదవో తలంప;
శాంతి యెఱుగని యీ మనుసంతతులకు
తెలియబడ దించుక తదర్థముల మఱుంగు.

తగులపుం దీపియును, బిడ్డ మొగమునెడల
తెగని కాంక్షయు, స్వార్థవృత్తి నిరతియు, త్య
జించి, తన దేశమాత సేవించు వీరు
నెవని మఱచితిమో స్మరింతువు పికమ్మ!

నిండు కవుగిండ్ల కెడబడి, మండు విరహా
మున తపించెడి యే ప్రవాసినుల గాంచి,
మెత్త నగు గుండె జాలి రేకెత్త వచ్చి
తెలుపుదో నాయికాదేశములను పికమ!

అకట నిషాద, చేతు లెట్టు లాడెగదోయి! యభేదమోహకా
తుక వివశాప్తి మై మఱచి స్త్రుళ్ళ కపోతిక నేయగా! వధిం
పకు వధియింప కంచు పికమా! యనుకంప తొలంక సాశ్రుగీ
తికలను వేడుకొందొ! కలదే తెలియంగ కవిస్వరధ్వనిన్?

ముత్తెపుటశ్రువుల్ నయనముల్ డిగజారగ మాటరాని డ
గ్గుత్తికతోడ అంపకపు కూతు కవుంగిలి బాయలేని యే
మెత్తనితల్లి కన్న చెలిమిన్ మధురమ్ముగ కీర్తింతువో
క్రొత్తయిగుళ్ళ మేపరి! యెఱుంగముగా భవదీయవేదనల్.

ప్రణయగాథయొ? దారుణ రణకథా క
థనమొ? లేక గాంధర్వ గాయనకళా క
లాపమో? తేటపడదు నీ లలితగీతి;
చంచలత నూగు మర్త్యప్రపంచ మగుట.

పలు తెఱంగు, లనేక భావములు, భిన్న
రుచులు, కల యని కళలు రేగుచు చలించు
విశ్వ మిదె విశ్రమించి నీ విమలగీతి
వినియెడిని తదర్థ మెఱింగికొనెదు నాస్థ.

పవలు తే లన కెపుడు గోవాళ్ల చెలిమి
కాగిళ్ళుల చొక్కి సోలెదు కామకులకు
బోధపడ దింతయును నీదు సాధు సూక్తి,
సొలపులను మాన్ప కలజడిన్ కొలుపు గాని.

తర్కముల బోధ గాక, సూత్రముల విడక,
భాష్య మీమాంసలను తేట పడని, తాత్త్వి
కుల రహస్యము లెటు తీర్పగలవో పికమ!
ఆలకించుచున్నారు వేదాంతు లదిగో!

"కో" యనెదు నీదు మేలొక్కల్పు హాయి కలరి
ఎలుగు లిచ్చు పుల్గుల కలకలము వినెదో!
స్వకుల సందేశ మని వాదు సలిపి, యన్య
యించు నీ గీతి నెటు సమర్థించుకొందు?

సెలవి నురువులతోడ పచ్చికలు రాల
నిలువబడు మోమునను సాచి నెమరు మఱచి
పాడియావులు నీ ముద్దు పాట వినెడు;
ఎదియొ తమయిష్ట మందుల నొదవు నోటు.

పసితనమందు నుయ్యెలలపై ననుబొత్తుల పండబెట్టి పో
రు సడల మాదు తల్లు లలరుంగతి నేనయగీతి పాడిరో,
అస లది విస్మృతంబు గనె నప్పుడె మాయెడ; నిల్చియుండె నీ
దు సుకృతి, లేకయున్న కలదో కలమాధురి యింత నీరుతిన్?

పెండ్లికుమారుడై చిగురు విందుల కేగు వసంతు రాక నిం
డ్లకు పోయి తెల్పెదు పయింబయి కొమ్మల నంటి కన్నెపూ
బోండ్లకురాయబారములొ, మోహబుతూదయపూతగీతమో
పండ్లను చెండ్లునున్ పసపు పంచెడు పూవులనోము పాటలో!

పూలపూజలు సలిపిన మోహనుడు వ
సంతు; డాతని రాక నీవింత చాట
నేల? కేవల నాంది కా జాల దిదియు;
సుప్తకల్ప మీ మాధురీశ్రుతి పికంబ!

మెలమెలబ్బాలు కాలువ సమీపమునన్ కడు మెత్త నైన శా
ద్వలముపయిన్ శయించి,మమతం బొలివోనిప్రియానురాగ ని
ర్మల మదిరారసాలసభరంబున తూగు కురంగదంపతుల్
చెలిమి ఘనంగ పాడుము ఫలించును నీశ్రమ మెల్ల కోకిలా!

పలికించిన దారువుల రు
తులకు చెవులు కోసికొను నధోగతులకు సి
గ్గులమగ కలకంఠమ ! నీ
కలకంఠ రవామృత మొలుకగ పాడెదవో !

పిదుకు వెన్నెలపాలు జే మొదవు; కమ్మ
కప్పురం బిచ్చు ననటి; చిక్కని మరంద
మొలుకు పూగుత్తి కడుపున తెలియరాదు
నై జశివశ క్తి సృష్టి సంతానమందు.

పవనమును తియ్యగించి, మార్దవము పెంచి,
నవ నవం బగు రసము మొలవ రచించి,
చిత్ర కులకును కవుల కుజ్జీవమును ల
గించు కోకిలా, నీ పూత గీత మవుర !

మినమినలాడు క్రొన్నురుగు మీగడ తెప్పలు తేలుచుండ కొం
డ నెరసి పాఱు కాలువ కెడాపెడ మొల్చిన చెట్లగుంపులో
వినబడు 'గింగురుల్' చెవుల పీడ యొనర్పకమున్న నీ మృదు
స్వనమున వెల్లిగొల్పి కవి సంతతులన్ కరుణింపు కోయిలా !

చెలిమి మా నుడు లాలకించినను సరియె,
విప్పి నీ భావములను చెప్పినను సరియె,
కాకయుండిన ఫల మేమి కోకిలమ్మ,
త్వ దుపదిష్ట గీతా మహోదయమువలన !

ఇం పగు నీదువాణి నుదయించెడి యొక్కొక పల్క ఒక్క ప్రా
ణంపు సుధాకణం బయి మనమ్ముల నువ్విళు లూర జేయు, దా
హంపు భరంబు దీర్పక ప్రియంపు తలం పెటిగింప, కింక శా
తింపుల జోల లేల వినుతింపుల లీల ల వేల కోయిలా !

వినబడ లేదు కృష్ణు వలపింపుల పిల్లనగ్రోవి పాట లిం
కను, జనియింప లేదు కలికాలమునం దల రాధ లెందు, చ
ల్లని యమునా నదీజలములన్ మెడ లెత్తుక నీదులాడ వా
లును, భవదీయగీతములలో ధ్వనియించునె యేతదర్థముల్.

నవరసంబులు పోషించినారు కవులు
నవరసంబులు నీదు కంఠమున తొణకు,
తన్మయానంద మధురిమోదయ పదమ్ము
కుదురు నీగీతి నేమి పల్కుదును పికమ !

దివ్యసందేశ మనుచు సందియము కొంత,
కలల కలగీతి యను కలకలము కొంత,
నైజ కంఠస్వరం బను మోజు కొంత,
కలిపి కలచెదు మమ్ము పాటల పికమ్మ !

విసువక యనేకవత్సరాల్ కొసరి కొసరి
బుతువు తప్ప కాలించిన నేని నీదు
పాట కర్థంబు సుంతయు తేటపడదు;
తన్మయానంద మెఱుగు సాధనము లేదు.

*

కనకము

(స్వప్నము)

ఎండం బురదం బడి రొ
క్కండనె కా ళ్ళీడ్చుకొనుచు కడు నలసటతో
రెం డామడలు నడచి తప
నుం డస్తాచలము చేరను దరిసితి పురిన్.

పెరుగు నన్నంబు సాపడి ప్రియము లాడి,
తూగులాడెడి నిద్దుర నాగలేక
పవ్వళించితి నొక్క తల్పంబునందు
ఎచటికో పోయె ప్రాణంబు లింతలోనె.

కోడి కూయుచునుండె 'కోకో' యటంచు;
అపుడు మెలకువ గదిరె 'ము ద్దాడుచున్న
సొగసు పిట్ట' చివాలున నెగసిపోయి
నటుల నెదిరొ స్వప్నస్మృతి యందు నాకు.

నేను శయించి యున్న కమనీయకుటీరమునందు, మెత్తనౌ
పానుపులందు నిద్దురలు వాయకయుండి రనుంగు చెల్లెలున్
జ్ఞానవతీశిరోమణి ప్రసన్నగుణోదయ నాదు పిన్నియున్
మేను లెఱుంగకుండ నలమెన్ పెనుమైకము వారి నయ్యెడన్.

పడమటిదిక్కునన్ మునుగు వాల్పకయున్న గవాక్షవీథులన్
నుడివడిస్రుక్కి యొక్కపదుచుం బులుగయ్యెడ దూతివచ్చి,డా
కడ ననుమద్దిగుజ్జుపయి కాళుల నానిచి నిల్చె, జంకెనల్
కడగనులన్ దొలంక, నయగార మవస్థల యంటు దోపగన్.

వలపు చిగిరించె నా ముద్దుపులుగు కనుల
బడినయంతనె, 'యెటులేని పట్టుకొనెడు
నాస యంకుర మయ్యె నా యంతరమున'
కలదు నా కిట్టి నైజచాపలము కొంత.

నిదుర లేపితి పిన్నిని, వదలె నుప్పి
చెల్లియును, వన్నె లొలికించు చిన్నిపులుగు
కై కొనల చూపితిని; వారు కనులు విప్పి
నలిచికొనుచును నటు నిటు కలయ జూడ.

ఆ రతనాలఖేటము నుపాయముగా గడియించుకోలునన్
మీరలు తోడు కండనుచు మెల్లన వారికి చెప్పి, జాలకో
దారపటంబులన్ దిగిచి, దగ్గరియున్, పెడపోయియున్, కడల్
దూతియు,వంచి పొంచి, యెటులో చేయిసాచిపులుంగుబట్టితిన్
మిసమిసల పుట్ట, మవ్వంపు పసల గుట్ట,
సొగసు రతనాల తట్ట, సోయగపు కట్ట,
ప్రియములకు మెట్ట, యీ మురిపెంపు పిట్ట
చెలువముల పట్ట మే మని పలుకవచ్చు!

పసుపు చాయ కలదు పెక్క కొసలయందు
కదలు పున్నాగ పుష్పరేఖలను బోలి,
పద్మదళఖండ మన సోగ పాటి యమ్రుత
నలుపు మచ్చయు నొకటి సొం పొలయుచుండె.

మెత్తని పట్టుకుచ్చువలె, మేచకరోచుల పూలగుత్తి నా
అత్తరుణంపుపుల్లు కడు పచ్చపు పొందికతో నెసంగు, కెం
పెత్తిన దొండపం డనగ నిం పగు దిద్దిన కోలముక్క, ఆ
ముత్తెమువంటి పిట్ట పొలుపుం జెలువుం దరమే వచింపగన్!

కొనగోరులు నును పయి వం
గిన మావిచిగుళ్ల పగిది కెం పెగయగ వా
డిని నతినిశితములై మలి
చినగతి గనుపట్టె కొంత చీలి నిడుపులై.

నడల కుల్క బెడంగు, అందంపు మెడను
పెడల ద్రిప్పుచు పెక్క లార్చెడి సొబంగు;
కళుకు తులకించు నొడలి యొప్పుల తెఱంగు;
కలదు కల దెందులేని యా కనకమందె.

అలతలు వాయగా, జడుపు లాఱ, బ్రియమ్మున దువ్వుచున్ కర
మ్ముల ననుకూల పంజరముపోలిక జేసి, వినోదభార వి
హ్వలమతినయ్య్వ నెయ్య మొలయంగను బ్రాణములొక్క యెత్తుగా
వలపున చూచుచుంటి బలవంతము మాని విహంగరత్నమున్.

పెనగులాడుచు కొంత, వ్రాగనులు వెట్టి
కదలకయ నిల్చి కొంత, చక్కని నఖాగ్ర
ముల నెఱికలు దువ్వుచు కొంత, కలగి తివ్వు
న నెగసి యెగసియును కొంత, నటన జూపె.

ఇటు లొకకొంత యాటలపయిన్ మమతం గనకంబుతో బెనం
గుట కనులార నారసి యిగుళ్ళయెడందను జాలి మోస లె
త్తుట వచియించె పిన్ని కలదో! సుకుమారమణీ! వినోద లం
పటమతివై పులుంగునకు బాములు వన్నియు,వింతసూచుటల్.

ఒడ లెల్ల చెమట లెత్తగ
కడు శ్రమలం బడితి వేమి కనకము కలదీ
'కడగండ్లమారి పులుగున'
కుడిచిన గూర్చుండ బోవు కొంచెము కుట్రా!

వదల దగు నీ పులుంగును
సదయుడవై యాట పాట సయ్యాటల కో
మృదుల ద్విజ మోపదు, పం
పెదుగా కల యత్తవారి పిల్లను బోలెన్.

అని యాడువారి మెత్తని
గొనముల సారళ్య మలమికొన పలికిన నా
పినతల్లి మాటలను చెవు
లను బెట్టక యిట్టు లంటి లాలితఫణితిన్.

పిన్నీ ! పుల్లును బట్టకూడ దని యే వేదాంతమో చెప్పి న
న్ను న్నెప్పించితి వింతదాక,యెటులూనున్ డెందమానంద శాం
తి న్నిత్యంబుగ నిర్వికల్పకసమాధిన్ దక్క, తత్ప్రాప్య ము
త్పన్నంబౌ ననపాయఖేలన సుఖాప్యాయంబు లౌ వేళలన్.

తల్లీ ! ప్రాణులకున్ నిసర్గ మగు నంతఃకోమలానంద తృ
ష్ణల్లీలాదృతి గాని చల్లబడ, పుత్సాహ ప్రవాహంబునన్
కల్లోలం బగు నింద్రియంబులు తదేకధ్యాన సంధాన భా
వోల్లాసంబును కూర్చు శాంతి నన వోయుం బిమ్మటం బెల్లుగన్.

అవనీమోహన మైన యీపులుగు మై యందంబు నానందముల్
మివులన్ జూచియు కేల నూచియు శ్రవోలీలోత్సవం బైన మం
జు వచో ధోరణి నాలకించియు, హసించున్ నా మనోవల్లి ప
ల్లవమై, కోరకమై, ప్రసూన మయి లీలాగుచ్ఛమై స్వేచ్ఛగన్.

నునుపుల్ దేఱు మెఱుంగుఱెక్కలను నిండుంగౌగిటంబట్టి యొ
త్తినయుత్సాహముసోయగంపుమెడ వాల్చిప్పుల్లుకాంక్షించి చూ
చిన యుల్లాసముస్రాయపున్ హొయలమైసింగారమొప్పింప పం
చిన సంతోషము చెప్పగా నలవియే! పిన్నీ! విచారింపగన్.

గరువపు నడల బెడంగును,
మురిపెపు బంగారు పక్షముల యందంబున్,
సురుచిర తారుణ్య ప్రియ
తరళం బగు పులుగు సొగసుదనమున్నే కంటే!

అజమోదువ్వె వెట్టి తెలి కను
లరుణిమ దల మెక్క ఱెక్క యంచుల స్వేదాం
కురములు దొరయు నెయ్యారపు
సరణి ననుభవింప తృప్తి చాలదు పిన్నీ!
కాటుక రేక పొందికల కానగవచ్చెడు గుత్తపుమ్రోడన్
బాటిలు తీవెమచ్చలను, బాగుగ దీరిచి దిద్దినట్టి లా
లాటిక చంద్రఖండము విలాసము, నాసలు దీఱ జూచి యీ
నీటుపులుంగు బోవిడువ నేరదు నా మమకార మమ్మరో!

పలుకలే దింక 'రవ్వలు రువ్వు' గల మెత్తి
జిలిబిలి పలుకు ముద్దులు నటింప
చిలుకలే దింక, ఱెప్పలలోన చిగు రెత్తు
నగవు వెన్నెలవన్నె సొగసు లెసగ
మెలగలే దింక గోమల పదంబులు గుల్క
నడక పొందికల యందములు వెలుగ
చెలగలే దింక నాటల యలంతలు వాసి
చనవు మాలిమి తీపి ననువుపడగ
తనియలే దింక ముద్దాడికొను ప్రియంబు,
తీఱలే దింక పట్టిన కోరికయును,
వదలు వదలు మటంచు పల్కెదవు పిన్ని!
ఎటుల నెడబాయ జాలుదు నింతలోనె?

అని యిటు లెదు రాడెడు నను
విని, యనునయ మొలుక పలికె పిన్నియు మఱలన్,

కనికారపు టివచినుకులు
కనుగొలకుల నిండి తొలక గద్గదికోక్తిన్.

నా ప్రాణమ్ములు తల్లడిల్లెడిని, డెందం బాకులం బయ్యె, క్రీ
డా ప్రీతుండవు గాక యీ పులుగుబిడ్డన్ వేపె దెందాక, తం
డ్రీ! ప్రేమార్ద్రిము లైన చూపులను దీనిం జూచిపోనిమ్ము, బా
ల ప్రాయమ్మును పాయమిన్ కనులు తేలన్ వైచె సోలింతలన్.

తల వాల్చి యలంతలు చూ
పుల కనబడ ఖిన్నభావమున కదలదు నీ
పులుగుం జిన్నది, వలపిం
పుల మరగిన నీదు మనసు పొందదు తనివిన్.

పసికూనల విసివించిన
ఉసురు మహాఘోర మగు గదోయి కుమారా!
వ్యసనంబుల తగిలితి వీ
మిసల పులుం గేల వచ్చె మిడిమేలమునన్?

నేత్రాంతంబులు సొమ్మసిల్లినగతిన్ స్విన్నంబు లయ్యెన్, కృపా
పాత్రం బీ నయగారిపాప విడిపింపంబోలు నీపాటి కో
పుత్రా! భూతదయాసుధాసుభగమై పుష్పించు నీ చేత మే
మాత్రంబున్ చలియింపకే తగిలె హింసారక్తి నిం కేమనన్.

ఎపుడో విన్నటులన్ స్మృతిందగులు నోయీ! నాయనా! చిన్నప్రా
యపు రాచిల్కల పట్టరా దనెడి న్యాయంబున్, విచారింప కీ

యపరాధంబున కేల పాలుపడె దీ యణ్వాది వేధోండ మా
యపర బ్రహ్మ కళామయంబె గద ఛాయల్ మాటి భాసించినన్.

కడుపుండీపినొ హాహా! కుమార! యని కేకల్ వెట్టవ్యాసుండు, నె
క్కుడువై రాగ్యమునూని, సర్వసముడై 'కోహ' మ్మటంచున్ పరుం
గిడు నా శ్రీశుకు జూచి చెట్టు లనురక్తిం బిల్చుచున్ సాధ్వసం
బడరన్ ధన్యము లయ్యెనంచు మును నీ వాలింపవో పుత్త్రకా!

గొనములలోన భూతదయ కోమల మంచును నెక్కి చెప్పి, చే
తనము సమస్త వస్తు సముదాయమునందును భిన్న కాంతులన్
పెనవడి యుండు నంచు మురిపెంబులగీతములన్ రచించి, మో
హనముగ పాడుచుండు వదియంతయు నెం దరిగెన్ కుమారకా?

అల నలచక్రవర్తి కలహంసము నాచిన యప్పు డామె శీ
తల వచనంబులన్ చదువ తల్లిరొ! ఆ లయినన్ గరంగు నం
చెలమి పఠించుచుండు వది యెట్టులు మాఱెను పుత్ర! ఆటపా
టల మమకారమున్ విడ వెడందను మార్దవ మెంత గల్గినన్.

కొడుకా! చెప్పినమాటలన్ వినవు నీకుందోచ దే మందు, నీ
పడుచుంబుల్గును బట్టినంతటనె యే భాగ్యంబు నీ కబ్బె, నె
క్కుడు ముద్దాడి వినోద మారసితి, సంకోచింపకే వీడుమా!
అడియాసం బడ చూడగూడ దట యే ప్రాణంబునేనిన్ భువిన్.

వెన్నం బోలు గదోయి నీ మనసు; తీవెన్ వంచి పూ ల్గోయ లే
వెన్నం డైనను; బౌద్ధ గేయముల హాయిన్ పాడి విన్పింతు, వీ

కన్నుల్ విప్పనిరక్తపోతమును చిక్కం బట్టి బౌధింపగా
జన్నే! గాదిలిపుత్ర! చెడ్డపనులం జాలింపలేవే యికన్?

పాలు గారెడు నీపిట్ట ప్రాయ మైన,
అలసి సొలసి యవస్థలన్ లలిత లలిత
మగుచు కనిపించు వగచిన్నె లైన గాని
తరుణ కరుణాస్వభావ పాత్రములు గావో!

కల నయినన్ వికారమును గానక, ప్రాణము లెల్ల నీపయిన్
నిలిపి, తదేకనిశ్చలత నింపుమనంబున నిన్ను జూచుచున్
మెలగెడు పిన్నిమాట చెవి నింపగదోయి కుమార! ఇంక నీ
పులుగునువీడినామదికి మోదము శాంతముగొల్పునియ్యెడన్.

అని పరవశమై కరుణము
తొణకన్ వచియించె నామె, తోడ్తోడన నా
మన మెదిరెయి వికారపడన్
కనకంబును నెగిరిపోయె కలలో నంతన్.

స్వప్న శాంతి

కలలో ముద్దులు సూపి యా కనక మేగన్ దానినెయ్యంపు తీ
పుల కారాటమునంది కుందహృదయంబున్ శాంతిసేయుందలం
పుల, నస్మత్కవితాశుకిన్ బనిచితిన్ భూలోక మీక్షించి యె
ద్దులనేనిన్ కనకంబు బిల్చికొనుచున్ దో తెంచునన్ భ్రాంతిమై.

*

ధ్వన్యాలోకము

స్వచ్ఛము లయి శుక్ల సుధాం
శు చ్ఛాయా ధౌతముఖరుచు లయి, ప్రపన్నా
ర్తి చ్ఛేదము లగు మధురిపు
స్వేచ్ఛా కేసరి నఖంబు లేలును మిమ్మున్ !

ధ్వని కావ్యాత్మయటంచునెన్నడో స్మరించెన్ ప్రాగ్బుధశ్రేణి, కా
దనె నొక్కండది భక్తిభుక్త మని రన్యుల్ కొందఱీవాక్కు కం
దని దం చాడిరి : కాన దాని నిజతత్త్వంబున్, స్వరూపప్రకా
శముగాచెప్పెదమియ్యెడన్ సహృదయస్వాంతప్రమోదార్థమై.

తిరుగు ధార్మికుడా ! నెమ్మదిగ తదీయ
శునకమును పరిమార్చివైచినది లే య
ఖండ గోదావరీ నదీ కంఠ కుంజ
నివసధం బైన మత్త కంఠీరవంబు.

శూరులును, విద్య గఱచినవారు, మెలకు
వెఱిగి సేవింపజాలు నేర్పరులు మువ్వు
రుర్వి బంగారు పూ ల్గోయుచున్నవారు

ఇంతి ! నీదు వా తెఱపోల్క నెఱ్ఱ నయిన
బింబఫలమును కొఱికెడి పిన్నశుకము,
ఎంతకాల మే గిరికొన నెక్కి, యేమి
పేరటి మహాతపంబు కావించె నోటు !

గుణములు గుణంబు లయి పరిగణన కెక్కు
ఎంచి సహృదయచయము గ్రహించినపుడె,
సూర్యకర సుఖానుగ్రహ శోభ నందు
కమలములె కమలములై వికస్వరించు.

భానుసంఛన్న మగుచు సౌభాగ్య మెడల
మంచు కప్పివైచిన నిజమండలమున
శశి ప్రకాశింప డయ్యె, నిశ్వాస మలిన
పవన బహుళాంధ మయిన అద్దంబు పగిది.

హాస్య మేటికి? ఇంక పోనయితి కాదు
ఇన్ని నాళ్లకు దర్శన మిచ్చినావు
కఠినుడా ! ఇంతటి ప్రవాస కామ మేల
ఎవరు ని న్నెడబాపెద రీ విధాన?

అని పలవరించుచున్ లేచి ఆ పకంత
బద్ధ బాహుబంధము రిక్తవలయ మగుట
చూచి శోకించు నీ శత్రుసుందరీ జ
నంబు స్వప్నావసాన కాలంబునందు.

విదిలింపగా చేతి వ్రేళ్ళంటి, రభసించి
కొట్టగా చీరచెంగులను తగిలి
వెలి త్రోయగా కేశముల కెగబ్రాకి, ఆ
వలనెట్టగా పాదములపయి బడి,
తెరలి కన్నీ రోడ్చు త్రిపుర పురంధ్రుల
కళవళపాటులో కాగిలించి
అపరాధకామి యట్లుపచరించిన శంభు
శరవహ్ని కాల్చు మీ దురితములను

సాంద్ర కాలాగురు మలీమసంబు లగుచు
భాసిలన్ సముద్ధారావళీ సమృద్ధి,
తనరుచున్న తన్వీపయోధర తటంబు
ఎవని కభిలాషలను పొరయింప దవని?

దేవబుషి యిట్లు పలుక, పితృ ప్రసన్న
పార్శ్వమున పార్వతి మొగంబు వంచి నిలిచి,
లీలగా నెక్క టొక్కటి లెక్క వేయు
చుండె క్రీడా కమల పత్ర మండలమును.

కనబడ దేదియున్ యదుశిఖామణి కైవస మైన నాదు చూ
పున కిట, జాతితిన్, పతితముగ్ధను నాథ! అనుగ్రహింపవో
అనయతఖిన్న లైనఅబలావళికిన్ గతి నీ వొకండవే
యనియెడి గోపికాస్తుతికి నాస్పదు డౌహరి మిమ్ము ప్రోచుతన్!

నవ్యసహకార ముఖములు, నవ నవీన
పత్ర పల్లవములు, మదవతులమోద
గురి యయిన అనంగుని శరోత్కరము నిపుడు
చక్క సవరించుచున్న దీ స్వాదుబుతువు.

ముత్తెముల సొమ్ములు ధరించి మురియుచున్న
తన సపత్నులలో గర్వమున భ్రమించు
నెమిలిపించము నాభరణముగ తనిసి
తాల్చిన కిరాతనాథుని ధర్మపత్ని.

చందనాసక్త సారాలస ప్రమత్త
భుజగ నిశ్వాసముల నాని మూర్ఛ గొనిన
మలయమారుత మీ మధుమాసమందు
దిమ్ముపో నలయించు పథిక జనమును.

మలినమై చెడలేదు తామరలకొలను
ఆతురమున నెగిరిపోవు హంస లేని
అత్త! మనయూరి చెరువులో నెత్తివై చె
మేఘమును తలక్రిందుగా మిండ డెవడో.

నీటిప్రబ్బలి పొదలోన నిక్క లేచు
పులుగుల కలకలంబు వీనులకు సోక
ఇంటి పనిపాటలుం బడి యేమరిలిన
వధువు వదనము నల్లనై వాడిపోయె.

ఏరుకొమ్మ రాలినపువ్వ లెమ్మెల కయి
దండ శేఫాలి కొమ్మన్ కదల్పబోకు
కాపుకోడల! గలగల త్రోపులాడు
నీదు గాజుల చప్పుడున్ వినును మామ.

అరులట నా క దెంత పరిహాస్యము? ఊపిరితోడ రావణుం
డరయగ నెక్కతాపసి యహా! పెకలించెడి రాక్షసాన్వయం
బెఱిగెనె యింద్రజిత్ధ్వజ, మి కెందుకు లేపితి కుంభకర్ణనిన్
సురపురవీధులన్ బొరలి జొబ్బిలె నేమిటి కీ భుజంబులున్.

అకట! మొలనూలు సవరించి, వికచ పీవ
ర స్తనోపగూహన సుఖన్యస్త మగుచు
ఊరు నాభీ నితంబ విహారవశత
తాకి నీవి వదల్చిన దీ కరంబె!

పాదములకు పారాణి కల్పమును దిద్ది
దీనితోడ నీ పతి తలమానికము స్పృ
శించు మని మేలమాడు నెచ్చెలిని గొట్టె
మాట లాడక గౌరి పూమాలతోడ.

రాజుల ననుసేవింత్రు కరాళ విషము
సైతము భుజింత్రు క్రీడింత్రు సతులతోడ;
మానవులు ప్రవీణులు సుమీ మర్త్యతలిని.

పార మందని కావ్య సంసారమందు
సుకవి యొకడె ప్రజాపతి సుమ్ము అతని

కభిరుచించిన యట్టు లీయఖిల విశ్వ
వలయమును పరివర్తం చవశ్యముగను.

సుకవి శృంగారి యగునేని సుకృతియందు
జగ మశేషము రసమయజాత మగును;
ఆతడు విరాగచేతస్కు డయ్యెనేని
కావ్య మంతయు నీరసఖండ మగును.

చేతనమ్ము లచేతనరీతి గొన, అ
చేతనమ్ములు చేతనస్ఫాతి మెరయ,
భావబంధ స్వతంత్రుడై వ్యవహరించు
కవి యథేష్టంబుగా నిజకావ్యమందు.

సుకవుల్ కొందఱు నవ్యదృష్టిని రసావర్తంబు కావించి పో
యిన వాచావిషయార్థముల్ నయవిపశ్చిద్వాణి నగ్గించుచున్
నిరతశ్రాంతుల మైతి మీ భువనవైచిత్రీ వశాసక్తిమై
తులసీతోషణ! నీదుభక్తి సమసౌఖ్యం బబ్బదయ్యెన్ గదా.

ఆ మహాకవి వాల్మీకి కవల నెవ్వ
డే నెకడు ప్రతిభానంత్య మియ్య కొనిన
ఏతదానంత్య మఖియమై తలిర్చు.

జగమున నెద్దియెద్ది అభిరమ్యముగా స్ఫురియించు, దాన మా
నసము రమించు నించుకయినన్; గ్రహియింపగనౌ తదీయ వ
స్తువును; పురాతనచ్ఛదనమేని కవీంద్రుల కావ్యకల్పనన్
నవనవలాడు నెంచు ననవద్యము లీ కవితావిధానముల్.

అమృతరసమ్ము లూఱు వివిధార్థవచస్సుల విస్తరింత్రు గా
కమలిన మైన స్వీయవిషయాదిక మాపకయే కవుల్; పరా
ర్థములు మనస్కరింపని స్వతంత్రుల కిచ్చుయథేష్టవైఖరీ
స్తిమిత కలాకలాపములు దేవి సరస్వతి సుప్రసన్నయై.

ఇటు లక్షిష్టరసాశ్రయం బగు గుణాలంకార శోభాసము
త్కట కావ్యంబున నిష్టవస్తుమయ మంగల్యంబగున్ సర్వమున్
సుఖధామంబగుకావ్యమందు విబుధోద్యానంబునన్ భాసిలెన్
ధ్వని కల్పద్రుమమే తదీయఫలముల్ భోగింపుడీ భావకుల్.

చిరకాలంబు విపక్వబుద్ధుల హృదంతస్సీమలన్ సుప్త క
ల్పముగా నున్నసుకావ్యతత్వ సరసగ్రంథిన్ సమున్మీలనం
బొనరించెన్ ముదితంబుగా సహృదయాస్వాదార్థ మానందవ
ర్ధన వాచస్పతి, అక్షయధ్వని విచక్షూలక్షణస్వామియై.

సఖి! భవచ్చంద్రికా స్ఫోర ముఖము చూచి
తామరసములు సిగ్గుతో తామరసము
లై చెరువులను బడి పంకమందు కూలి
నూఱుగా చిట్లు మొగముల జాతిపోయె.

లేగ రాలేదె, అత్తరో, వేగిరముగ
చెరువు కావల చూచి వచ్చెదను పొమ్ము
ఇంటి కని, కడ విచ్చి వాల్గంటి చనియె
సందెయీలలు వినబడు చాయబట్టి.

*

రాధపిలుపు

మూడునా శ్శాయెరా మువ్వగోపాల !
నిను జూడ కే నింక నిలువజాలనుర !

కనులలో మెదిలేవు కనకగోపాల !
నీ చక్కదన మెందు దాచుకోగలవు,
చాటుగా నిలుచుండి పాట పాడేవు,
మరుగున తల వంచి మాట లాడేవు,
మునుగులో నేమిటో ముచ్చటాడేవు,
తెరలోన రాగాలు తీసేవు కృష్ణ !

మురళి వాయించరా వరహాలకృష్ణ !
నీ జాడలను బట్టుకోజాలు దేను,
గజ్జె లండెలు మ్రోయ కదపరా కాలు,
నీ గుట్టుమ ట్లెల్ల నే నెఱుంగుదును.

నెమిలికుచ్చు తురాయి నిగనిగ లాడి
నిను బట్టియిచ్చు నంచును తీసినావె ?
నీ చుట్టు పచ్చగా పూచే నటంచు
బంగారు శాలువా పాఱేసినావె ?

ఎంతసే పాయెరా యీ వనాంతమున
నీకోస మొంటిగా ప్రాకులాడితిని,

ఎం దెందు వెదకినా యీ బృందయందు
నీ వన్నెలే కానరా వేల కృష్ణ!

పొదలలో పూవు వై పోయినా వేమొ?
తమ్మిలో తేనెవై దాగినా వేమొ?
ఆలలో లేగవై యరిగినా వేమొ?
కలికి వేణువుతోడ కరిగినా వేమొ?

ని న్నెందు చూతురా చిన్నారి కృష్ణ!
ఏమూల వెదికేదిరా మోహనాంగ!

వెన్న దొంగిలి కానిపింప కున్నావొ?
చీర లెత్తుకపోయి దూర మైనావొ?
తరుణు లెవ్వరో దారి తప్పించినారో?
మధురలో పొరులే మఱపించినారో?
ఏమి సేయుదు నోయి! నా ముద్దు కృష్ణ!
నినుజూడ కే నింక నిలువజాలనురా!

రాధను వేధింప రాదురా కృష్ణ!
రాధను కోపింప రాదురా కృష్ణ!
పిలిచి ము ద్దీయరా ప్రేమాల మొలక!
కలిసి క్రీడింపరా కళ్యాణ కళిక!

*

అమృతవార్త

సకల సంపన్న మయిన పచ్చని గృహంబు,
గంగవోలె నంతట వాసి గన్న కులము,
దోసపాదు భాతిని సర్వతోముఖముగ
పండి భాసిల్లినది వారి వంగడంబు.

వంక లేని రూపంబు, కలంక మింత
లేని నడవడి, సడి సన్న లేని మనువు,
ఇరుగు వా రిష్టు, లాప్తులు పొరుగు వారు,
ఏమి చెప్ప నా యిల్లాలి క్షేమ కథను !

పలుకులను తేనెధారలు పలుకు వాఱు,
చూపులను పాలవెన్నెల జున్ను తేఱు,
ఆమె నాటిన మొలక పా దగల కాచు,
చేయి తగిలిన మృతవల్లి చిగురు వోయు.

పడుచులకు పిన్ని - "మా లచ్చి" వాడ కెల్ల
వృద్ధ జనుల కమ్మాయమ్మ - ఇష్ట దైవ
మూరివారి కందఱకు - నా యోగ్యురాలు :
ఏమి తొలిపూజ లటు ఫలియించె నెుక్కొ !

నిత్య వినయాగ్ని హోత్రి, దాంపత్యమయ స
ర స్సహస్రార చక్రాంతర ప్రసన్న

రసపరోపాసి ఆయమ ప్రాణ విభుడు;
తేటగీతి శబ్దమున కుద్దీపనంబొ!

పండు ధాన్యము, ధేనువుల్ పిండు పాలు
నెఱుకపడ వింత ఆయమ్మ యింటిలోన,
కలిమి కయిపును; లేమి కక్కసము లేక
పెట్టిపోతల కేప్రొద్దు వెలితి రాదు.

మానస సరోవరాంగి పద్మప్రసూత
జాతసుఖ యైనరీతి, ఆషాఢ లక్ష్మి
అలరి తొలకరి నీళ్ళాడినట్టు లాకు
లీన సీమంతమణియు బాలెంత యయ్యె.

ఆఱు ఋతువుల తీరున తీరు తీరు
రూపరేఖలతో ఆ తరుణి యపత్య
కోశబంధము షడ్దళీకుముద మయ్యె,
ఆర్వ రాడుబిడ్డలుగా నపూర్వ విధిని.

అమృత పాత్రలవోలె, దీపముల పగిది,
వెన్నగిన్నెల వలె, కెంపు పిండె లట్లు
కళలు వెదజల్లు ఆ కన్యకలను తల్లి
నింపు నిపుపార చూడలేకుండ మురియు.

కాని 'ఉస్సు రటంచును' కళవళించు
తరుణి లోలోన గుప్త సంతప్త యగుచు,

నేటికో నెల తప్పిన నాటినుండి;
కుశల చింతన చింతయై కుమ్మ కవియ.

కొడుకు బుట్టు, అమ్మాయమ్మ కడుపు పండ
కొఱత తీఱు నీ మా రంచు మురిసికొనుచు
గుసగుసల బోదు రాబాలగోపకులును;
విహ్వలించు నాయమ వినీ వినని యట్లు.

ఒకటి మించి యొక్కటి శుభాధికము లయిన
ఏడువారాల సొమ్ముల జాడ నామె
కేడుగురును కూతు ళ్ళిరి ఈశ్వరేచ్ఛ!
సప్తథా పల్లవించునో స్వరము జగతి.

సప్తపదితో వివాహ సమాప్తి చెందు
పగిది సప్తమ కన్యతోపరిణతి గనె
అస్మదీయ దాంపత్య ముఖాధ్వర మని
అంతరంబున తనిసె గృహస్థ మణియు.

పండుగలును, నోములు, నుత్సవంబులును, స
మర్త వేడుకలును సాగె మమత కొలది,
ఏడుగురు కన్యలును తల్లితోడ కలసి
మెలగువేళ అష్టైశ్వర్యములు స్ఫురించు.

తమ తమ నివాసములకయి తరలిపోయి
రాడుబిడ్డ లేడుగురు యథానుచార;

మింట నిలిచిరి దంపతు లొంటరిగను;
ప్రకృతి పురుషులు సృష్టిలో బ్రమయు లాగు.

సంధ్యలు – ప్రభాతములు – దివసములు – మాస
ములు – ఋతువులు – సంవత్సరంబులును గడిచె
రాదు ఏ బిడ్డనుండి యాపాద మస్త
కమును తల్లిని పులకించు అమృత వార్త.

ఉత్తరము వీడి పితరులకో యనంగ
ఏడుమూలల నిలిచి పోయిరి పసిండి
ప్రతిమ లట్టుల భవితవ్యపార మేది;
పాలు చేపని పొదుగు లేబరమె జగతి !

మంచి శ్రీగంధ శాఖ శోభించినట్టి
ఏడుకొమ్మల నొక్క ఆకేని లేదు,
పక్షి వ్రాలదు పచ్చని పాట పాడ,
రా లయిన వేయరా డొక్క బొలకుడును !

సమాప్తము

లలిత

129

శతపత్రాయిత శుక్లపీఠమును
శింజన్మంజు మంజీర రం
జితపాదంబులు పాటలింపగ
విపంచీ జీవతంత్రీ కల
శ్రుతులన్ తీర్చి, చతుర్ముఖావతరణ
శ్లోకంబులం బాడు భా
రతి కంఠంబు ధ్వనించు కావ్య
సుకుమారద్వార మీక్షించెదన్,

లలిత

ఓ సుగుణాలవాల! కుసుమోదయచారువయోరసాల! లీ
లాసుకుమార! హారతరలస్మితపూర్ణకళాలయాస్య! వా
చాసకలాగ్రసాధనవిశాల! దయాధవళాంతరంగ! ఆ
హా! సఖి! నన్ను వీడనగునా తగునా తరుణాళి కీగతుల్?

నిను విడనాడి, ఒంటిమెయి నిల్వగలేక, భవద్వియోగసం
జనితవిషాదవేదనలు సైపగజాలక, చిత్త మూరటన్
గనక విరాలిదూల, నినుగాంచు సమంచితకౌతుకాప్తి ని
వ్వని కరుదెంచితిన్, స్వజనవారము దూరముగాగ నెచ్చెలీ!

నాటినగాటపున్వలపునంబడి, నాల్గుదినంబు లీ దురం
తాటవిలోన ద్రిమ్మరితి నంతములేని నదీనదంబులన్
దాటితి, నచ్చటచ్చట పెనంబడి కాలిడరాని కంచెలం
దోటమిలేకయే తిరుగ నెప్పితి, కప్పినమోహపుందమిన్.

తాలిమిదూలి, కన్నతలిదండ్రులమాలి, వియోగవారిధిన్
తేలి, హితాహితంబులు గణింపగనీయని ప్రాయపున్వగన్
సోలి, వచింపజాలని మనోభరమున్ సహియించి తాళగా
జాలక, ఇందువచ్చితిని జాలమికేలర ఏలరా చెలీ!

హారము భారమై, వనవిహారసుమోపచయప్రియోత్సవా
చారము క్రూరమై, మధురసాయనరుచ్యపదార్థకల్పితా

హారము కారమై, నవహిమాంబుకదంబితచందనాద్యలం
కారము వైరమై, వెతల గాసిలితిన్ నిను బాసి నెచ్చెలీ!

చెలిమి నినుగాంచి, హర్షించి, పలుకరించి
మించుకుతుకంబునించి, లాలించుభాగ్య
మున్నదో? లేదో? మునుముందు సన్నుతాంగ!
ధైర్యమా సన్నగిల్లె, మధ్యాహ్నమయ్యె.

ఎడనెడ పాఱుచున్న సెలయేళ్ళను వెచ్చనినీరు త్రావుచున్,
పొడమిన కందమూలములు భోజనవేళల నారగించుచున్,
కడయు మొదల్ గనంబడనికాననమందు భ్రమింతు నొంటిగా
జడియక, దైన్యమందక, అసాధ్యమటంచుత్యజింపకెంతయున్.

నడువగ నోపనింక, వదనంబునచెమ్మటలొత్తు; కన్నులున్
జడిగొనువేడిధారల కషాయములై కడుమండసాగె, నీ
పొడ గనరామి చిత్తమును పూనికమాలి చలించెడున్, వడం
బడితి నిరాశచేనలిగి, భారవిషాద మపారమయ్యెడిన్.

నాలుకయెండెడిన్, మనమునన్ ధృతితూలెడి, ముందు పోవగా
కాలు కదల్పలేను, వడకన్దొడగెన్ తనువెల్ల, త్రాగ నీ
ళ్ళా లభియింప వీపెడపొలాన, పురోగమనాభిలాష చిం
తాలసమయ్యె, నియ్యడవి నాతపతాపహతిన్ కృశించుటన్.

చివురుల నవకపు టడుగుల
చివికిన ములు గ్రుచ్చుకొన్న జివ్వున ప్రాణం

బవిసెడు, దిక్కఁజీస్రుక్కితి
శివశివ! భరమయ్యె నడక చింతాక్రాంతిన్.

ఫలములుగానీ! చలని
జలములుగానీ! దొరకు టసాధ్యం బీ దు
ష్టస్థలమున, ఆకలిడప్పులు
తొలగించు నుపాయ మెయ్యదో? చెలికాడా!

మధురకలమాన్న ఘృత సూప దధులు లేక
నిలువనగుగాని నిముసము నిలువదరమె,
త్రాగ చేరెడు నిర్మలోదకము లేక;
ప్రాణిజీవిత మతివిచిత్రంబుగాదె!

తలిదండ్రుల నెడబాసితి,
చెలులను విడనాడితి, ప్రియ శీలుడవగు నీ
చెలిమికి చెయిసాచితి, న
న్నలమట కగ్గంబుచేయ నగునయ్య! సఖా!

తుదయు మొదల్ కనుంగొనగదోపని యీ పెనుకానలోన నిన్
వెదకుచు నెంతదూర మిటు నే భ్రమియింతు; శిరీషమంజరీ
మృదులవసంత సుందరశరీర! సుహృద్వరణావలంబనం
బదయత్రోయనౌనె? అకటా! యిది పుణ్యజనానుగుణ్యమే?

అని వగచుచు నొక తెరువరి
యెనసిన నడకలబడలిక లెడలంగా పొం

తనుపొల్చు చెట్లచాయల
జని, కనుగొనె నొక్క విమల సలిలాశయమున్.

కని యా చల్లనికొలకున
తనివోవగ నీరుత్రావి దగబడలిక తూ
లిన కొంతతేఱి, తెరలుచు
తనలోన దొడంగె నిట్లు తలపోతలకున్.

చెఱుకుం దేటరసాయనంబొ, హిమవచ్ఛైలంగాటకానీత నిర్ఝరిణీతోయమొ, గోస్తనీఫలగుళుచ్ఛస్వాదు పానీయమో, సురమందార మరందసారమొ, సుధాస్రోతస్వినీపుణ్య పుష్కరమో, యెన్నగజాల నీ వనతటాకక్షీర ధారారుచుల్.

చలువయు తీపియు తేటయు
తులలేని యలంతి రుచుల తొడవులుగా, ఈ
వల జను పథికాతిథిజన
ముల నలరించెడిని కొలకు పొలతుక అవురా!

పాంథకుమారు డిట్లు మృదుభాషణభూషితరీతి, మత్తపు
ష్పంధయచుంబితాంబురుహ బాలమృణాలమరాళజాల సం
బంధము ప్రస్తుతించి; ఒక మావిసమీపముచేరి, పద్మినీ
బాంధవు వేడివెల్లులకు పాల్పడకుండగనుండె నంతలోన్.

వలచిన వన్నెలాడొకడు భగ్నమనోరథుడై త్యజింపగా
తలరుచు, తద్వియోగ పరితాపభరాపనయార్థ మొంటిమై

నలత వనంబుచేరి, అడియాసల గాసిలు పాంథుచూచి, శాం
తిలె ననగా, ఇనుం డలతిదీధితి వ్రాలెను పశ్చిమా ద్రిపై.

బాలకిసాలయద్యుతుల భాసిలు భాగ్యవతీపదాంఘ్రి లా
క్షాలలితప్రతీతిని వికావికనవ్వి, నవప్రసూత తాం
బూలరసారుణాధర విభూతిని కాదని, కుంకుమార్చనా
శ్రీలను నూలలాడె నట వృద్ధవికర్తన సాంధ్యవర్తనల్.

చెలిమి కులాయకూలములు చేరగబాఱె శకుంత సంతతుల్,
కొలకుల తమ్మికొమ్మలనుగూడి వయాలిని తేలిసోలు తేం
టిలజడి లేచిపోయెను, జలాంజలులై జడదారు లెల్ల వా
కలకడ సంధ్యవార్చిరి సకాలసమంజస మానబద్ధులై.

జగ మను విచిత్రనాటక శాలయందు
తరణి యస్తంగతుం డైనతఱి, విషాద
భరము నూప దించిన నీలితెర యనంగ
అంధకారం బలమె దిశాబంధురముగ.

గగనోద్యానవనోపకంఠ రజనీ కళ్యాణ రంగస్థలీ
స్థగితశ్యామవితానమందు నవదాతస్ఫాతి వ్రేలాడు సో
యగపుంజన్నియపూలునా పొదలె తారానీకమా యామినిన్
దిగపూర్వంబుగ మిన్కుమిన్నుమనుదీప్తిన్ మొల్లమై యెల్లెడన్.

ఆ పెనుచీకటిన్ బడి మహాటవిలో పథమేది, దుర్వ్యథా
దీపితతాపదూషితమతిన్ విలపింపదొడంగె నిట్టు, ల

ధ్వాపగమశ్రమంబును, యథాయథలైన మనోబలమ్ము, నా
శాపరిభావఖేదము భృశమ్ముగ ముప్పిరివోవ దీనతన్.

ఓవనవాస! దారిగననోపక యీ నిసి త్రొక్కులాడెదన్,
చేవతొలంగె, చిత్తము కృశించి కలంగె, చెలంగె గాఢ చిం
తావిధి, దిక్కుమాలి నడయాడెడి నాకు శరణ్యమేది? శో
కావహమైన దైన్యకఠినార్తియ గాక, అరణ్యసీమలన్.

ఎంతని శోకించెద, నిం
కెంతని విలపించెద, నిటులెంతని మదిలో
చింతించెద, కృశియించెద,
అంతము కనరాని యీ వనాంతరమందున్.

ప్రాణములెంతతీపొ యెడబాయగలేవు మదీయకాయమున్
ప్రాణసమానమైన సహవాసునినేస్తముపో, నదృష్ట ని
ర్ద్రాణవిధిన్ వ్యధల్గొని భరంపడి శోషిలు నామనంబు పా
షాణమొ వజ్రమో పగులజాలదు నీరయి పోవదింతకున్.

ఒడలు పతంగమండల మహోగ్ర కరాగ్ర దవానలంబునన్
బడి కడుమ్రగ్గె, దుస్సహవిపర్యయమయ్యె పథశ్రమంబు, బి
ట్టడలితి నియ్యరణ్యతలమందున నెందును దిక్కులేక, ఏ
ర్పడియెను నాకు దైన్యమె శరణ్యముగాగ, అనుంగునెచ్చెలీ!

ఆఱునినెయ్యపుంబెరిమ నాత్మవరించితి నే మనోహరా
కారుని వానిబాపి, కడగానని వంతలముంచినావె, నా

కోరికలన్నియున్ తుదకు గొంతెమకోరికలయ్యెనే, కటా!
ఘోరవనాంతరంబున తగుల్కొని గాసిల వ్రాసెతే విధీ!

చూడగదోయి, ఆపదలసోలి సుడింబడి రాలకుండ నా
జాడకు రాగదోయి, మదిజాల్గొను జాలివెలర్ప నొక్కమా
టాడగదోయి, ఈ యడవియం దగచాట్లు నడంగకుండ కా
పాడగదోయి, నెచ్చెలి! అపార కృపారస చిత్తవృత్తివై.

ఆటవికులార! నా యన్నలార! వినరె
బాట తప్పితి, నేనొక్క బాలకుండ,
అడవి నడకల బడలితి, సడలె నెడలు
నన్ను రక్షింపరయ్య యీ నడకిరేయి.

అకటా! మార్గముబాసి గాసిలి, అరణ్యంబందునల్లాడు నొ
క్కకుమారాధ్వగు నాదరించెడు సుహృత్కారుణ్యలేశైనలే
రె? కనుల్ చీల్చిన గానరానితిమిరంబే పిండెబ్రహ్మాండ, మ
య్యెకృపాశూన్యలె ఈవనస్థు; లటవీవ్యూహంబు లిట్లుండునే!

అని కాంతారముశాంతికొంతెడల గాఢార్తిన్ ప్రలాపించు పాం
థుని కష్టస్వరమాలకించి, మదియందున్ జాలి రేకెత్త, పొం
త నివాసంబుగనున్న ఒక్కముని, అన్నా! యంచుబోధించి యి
ట్లనె భీతిం గనబోకు, కానల నపాయంబంచు నూహించితో.

ఈ నిసియందు ఆపడగలెత్తిన చీకటిలోన చిక్కి లో
దీనత నందబోకుము, ధృతిన్ వహియింపు, మధైర్యవర్తనన్

మానుము, చిక్కబట్టుము సమస్త సుఖావహమౌ వివేకమున్
నేనభయంబొసంగెద గణింపుము, నింపుముశాంతి నాత్మలోన్.

రాతిరి నొంటిపాటున నరణ్యమునన్ దెసగాననంచు శం
కాతిశయాహతవ్యథల నాఅడిబోకుము, కష్టసౌఖ్య సం
జాతము భూతసంతతికి సాజమనన్ వినవయ్య? ఏల ఇ
ట్లాతురతాకులీభవ దనర్థమనస్కుడ వయ్యెదియ్యెడన్?

ఈ వనవీధియందు ఇర వేదియులేదని ఆసలేది శో
కావిలచిత్తతన్ భయమునందకు, మార్గముతప్పి, నిల్వగా
తావులులేని పాంథులకు దగ్గరనున్నది సాధునైన నా
తీవల చిన్నియిల్లు చనుదెంపు మిటన్ పవళింప నయ్యెడిన్.

కావున పాంథుడా! పథముగానగరాదని కుందబోకు, దీ
నావనుడైన ఈశ్వరు డనారతమున్ వెతలందు వారలన్
కావగనుండ నీకు భయకారణమేటికి? నన్నుడాసి నా
దీవనలంది నాయెొసగు తీయనిపండ్లు భుజింపు మీ నిశిన్.

సందియ మొందబోకుము నిశాచరుడైన పిశాచియంచు; నీ
యందలి స్నేహభావమున నాదరమారగ పిల్చుచుంటి, భీ
తిం దరిజేరనీయకు; విధివ్యతిరేకముచే నిరాశ మీ
అం దపమాచరించెడి విరకు డగాని మఱొండగాసుమీ!

కాన తమంత తామెదుగు కాయలకూరల నారగించుచున్
సోనలునించు దీర్ఘికల శుభ్రజలంబుల నాచమించుచున్

మానసవాచిక్రియ లనన్య నివృత్తిరమింప, శాఖి శా
ఖా నివహంబునీడల సుఖంబుగ ప్రొద్దులుపుత్తు మిత్రమా !

హింసయ భావ్యమంచును అహింస యభావ్యమటంచు మంజరీ
పాంసుకలాపమాంసలిత పర్ణకుటీర కురంగజీవిత
ధ్వంస మొనర్చు ఘాతుకవతంసుడగాను, విరాగముక్త దు
స్సంసరణానుబంధభయసంచితభారుడ గాని, పాంథుడా !

భూతదయానురక్తి మనమున్ తలపున్ విమలంబొనర్చి, ఈ
రీతివసింతు తాపసవరేణ్యులపోల్క, సమస్తజీవ సాం
కేతికమైన ఒక్కరుచికిన్ మదిత్రిప్పి, నిరంతమీమృగ
వ్రాత మనుంగుచెల్మి నెడబాయక శాంతిసుఖంబు నీయగన్.

చెలిమిని చెంత చరించెడి
చిలుకల కోవెలలపొత్తు చిత్తమెలర్పన్
కలిసి సతంబును పసి పి
ల్లలవలె ననుతనుపు లేళ్ళ లాలింతు నిటన్.

అని తనుబిల్చు నాపురుషు నార్ద్రిదయాభయకాంతకంఠమున్
విని, హృదయాంతరాళమున బెంగయు లజ్జయు నెక్కపెట్టునన్
పెనగొనకొంతమ్రాన్పడియె విస్మితుడై పథికుండు; ముందుకున్
వెనుకకునూగు డోలసరణిన్ తనచిత్తము తత్తరింపగన్.

ఇవ్విపినంబులోన చరియించుచు నా కభయంబొసంగు వీ
డెవ్వడొ ? యేమిచేయ మదినెంచినవాడొ, తలంపలేనయో !

ఎవ్వగ వ్రాసినాడొ విధి, ఏ గతియో, యిక నెట్టికష్టముల్
కవ్వగనున్నవో నడిమికానల నంచు తలంకు పాంథుడున్.

పోయెదగాక తాపసునిముంగిటికంచు కడంగు, ఒంటిగా
తేయిని లాతిమానిసిదరిన్ వసియింపగ ధర్మమానె? నా
కీ యటవీనితంబమున నేమిటి కీయతి దాపరించె; పో
వాయెనె యింతకైన మొదలాటి మదీయవిపత్తులంచనున్.

ఈ పగిది కొంతసే పటు
లాపాంథుడు సందియమున నటునిటు చన; కే
వ్రాపు గన, కెట్టకేలకు
ఆ పురుషుని పాలికరిగె నడకువ నంతన్.

తొలగె రథాంగదంపతుల దుస్సహ దీర్ఘవియోగ వేదనల్,
చెలగె నిశాంతమందు తరళీకృత ధూళిధళాంక రేఖికల్,
కలగె దిశాంధకారములు కాలవికార విధాయకంబులై,
మలగె సుగంధ బంధురకుమార సమీరము లల్లనల్లనన్.

తెలతెలవాఱె తూరుపని తెల్పెడిభంగి శకుంతసంతతుల్
కలకలకూయసాగె, పొదలన్ నిదురించిన లేళ్ళులేచి వి
చ్చలవిడి లేతపచ్చికల చాయలకేగె, సమస్తజీవముల్
తెలివివహించె దుస్తిమిరధిక్కరణాప్తి నుషస్సుదోపగన్.

చనవుంబెంపున రాత్రివల్లభునితో సయ్యాటలండేలి పొం
దిన యాయాసభరంబుతో నలసతల్ నిండారగా, నిద్రవో

యెననన్ కానబడెన్ కుముద్వతి సరశ్శృంగార రంగాంతరం
బున లీలాముకుళీభవన్ముఖదళీపుంజాభిరమ్యాకృతిన్.

పుడమిపడంతి కోడెతనపుంజిగినా మొలకెత్తు పచ్చికన్
ముడివడి మంచుముత్యము లపూర్వవిమోహనదృశ్యశోభలన్
కడు లలితంబుగానెగడె, గాదిలికన్నెల వన్నె చెక్కులన్
పొడము నలంతచెమ్మటల నున్ననిచుక్కల వెక్కిరించుచున్.

చిదచిదలాడు తేనియలు చిప్పిలు కమ్మని యిప్పపువ్వులన్
గదిసి, తదాసవంబు తమిగానక త్రావి మదించి, కైపులన్
పొదలి, శరీరముల్ మఱచి, పోయెడిపోక లెఱుంగలేక, సం
మదమున రేగి మార్గసలె, మత్త మధువ్రతకూట మత్తతిన్.

తెల్లని మంచిమల్లికలతీవియ లెల్లెడ నల్లబిల్లిగా
నల్లిన పూలపందిళ్ళులయందు నమందమరంద బిందువుల్
జల్లునరాల తుమ్మెదకులంబులు పర్విడసాగె నాసతో,
అల్లనవిచ్చు పద్మసుముఖాంచలశయ్యల నొయ్యవీడుచున్.

అంత పొడకట్టె నలతిచాయలను మిహిర
కిరణతరుణారుణశ్రీలు, కింశుక ప్ర
వాళ లావణ్యములద్రోసి, ప్రాగ్దిశా కృ
శోదరీ పాణిపల్లవశోభ లనగ.

గగనమునుండి క్రిందికిదిగంబడవైచిన మంచుపెండెరల్
తెగిపడ చీల్చికొంచు పరతెంచు పతంగమయూఖ రేఖికా

సుగణము లాకుజొంపముల జొచ్చి జగంబును సుప్రభాకరం
బుగ నెనరించి మించెను నభోమణినామము సార్థకంబుగాన్.

స్రవియించె సరిక్రొత్తకారుసొన మోసల్ వోయులేగొమ్మలన్
చివురుంగుత్తులు పింజరీకృతముఖ శ్వేతారుణచ్ఛాయలన్
హవణించెన్, సహకారమూలముల సంధ్యాకాల ధర్తారుణ
చ్ఛవిరాణించె; ఉషస్సఖీముఖ వికాసశ్రీ సురాళింపగన్.

ఇవతాళించు కులాయకూలములహాయిన్తూగుటయ్యాలలూ
గె వనీశ్రాంత శకుంతసంతతులు, సంగీతంబులై యయ్యెడన్
దివసారంభ మహోత్సవాభిముఖ నాందీదేవతా మంత్రణ
స్తవముల్ సల్పెడినోయనన్ శ్రుతినిరుక్తస్వాదుకంఠంబులన్.

ఆ సమయంబునందు కనులారగనుంగొనె బాటసారి ద
ర్భాసనతన్మయోపకరణాభరణున్, నవమోహనాంగ రే
ఖా సుభగాననస్మితవికస్వరు, స్రాయపువాని, నూత్న స
న్న్యాససమావలంబవినయాదరమేదురు నొక్కపూరుషున్.

కనుగొని నెమ్మది సంశయ
మును విస్మయమును జనింప మునిముఖసరణిన్
తనివి సన చూచిచూచి; అ
వనతముఖుడయి తలపోసె భావమున నిటుల్.

స్రాయము పూతజవ్వనము, భావభవున్తలపించు రూపమున్,
కాయము పుష్పకోమలనికాయము, సుందరసౌకుమార్య సం

ధాయకమైన ఈ యతివిధాన మదెంతయు చిత్రమయ్యె నం
చాయెడపాంథుడున్ హృదయమందునసందియమందుచుండగన్.

తనదరిజేరజంకుచు వితాకున దవ్వులనిల్చియున్న పాం
థునిగని ఆదరంబును కుతూహలమున్ దయివారుచుండ నా
ముని యిటుపల్కె ఏల వగబొందెదు, కుందిన కార్యమేమి? ఆ
యనఘు డనంతవత్సలు డహర్నిశమున్ జగమెల్లచూడగన్.

ఏచినసందియంబు త్యజియించి ప్రసన్నమనస్సుతోడ, కా
లోచితకృత్యముల్ నడపవోయి కుమారక! ఇందువచ్చి; స్నా
నాచరణీయ సత్క్రతుచయంబులు తీర్చెద నేనువోయి, సం
కోచము చెందబోకు సమకూరును నీదు మనోరథంబులున్.

అని పథికున కభయంబిడి
చనె నా యతివల్లభుడును స్నానాతురుడై,
పెనబడు విస్మయమున ని
ర్జనమగు పొదరింట బాటసారియు నిలువన్.

పర్ణశాలాస్థితుండైన బాటసారి
మౌనిరూపంబునకు అనుమానమందు,
సాధువర్తన మెంచి ఆశ్చర్యపడును,
నిమిసమున కొక్కగతి మతినిశ్చయించు.

అలరుటాకులవిందు లాహరించి మదించి
కొసరికూసెడి కోడె కోయిలలకు,

అమృతాంకురముల జీవము తేటలై తేఱి
కెరలి పల్కెడి మత్తకీరములకు,
పచ్చితేనెల నిచ్చువచ్చినట్టుల త్రాగి
తూగిపాడెడి గండు తుమ్మెదలకు,
నడిమి పూమడులందు నడబెడంగడర నో
య్యారంబు నెఱపు మయూరములకు,
శ్వేతశైకతసోపాన జాతశీత
చారుసరసాంతరవిహార పారవశ్య
హంసహంసీకుల క్రీడ కాత్మలోన
ఇంచుకించుక ప్రమదంబు నించుచుండె.

జడదారు లహరహం బెడనెడ పూజకై
కోసిన దర్భలు కొఱుకునవియు,
సగముమేసిన కుశచ్ఛదము లల్లనరాల
చిఱుపచ్చికబయళ్ళ తిరుగునవియు,
పాలుత్రావెడి బిడ్డప్రక్కలు నాకుచు
దెసలెల్ల మెలమెల్ల మసలునవియు,
చీమ యల్కిడియైన చీకాకుపడి చెంగు
చెంగున దాటి తొలంగునవియు,

జంట లెడబోవనీక నైసర్గిక ప్ర
భవపరస్పరమృదుమైత్రి బయలుపడగ,
కలిసిమెలిసి తిరుగు కురంగముల పొత్తు
కనుల తమి తీర్చి పాంథుని కలత లార్చె.

పూచిన పూవుతీవియలు, మొగ్గలువేసిన మంజుకుంజముల్
కాచిన కన్నెమాకులు, కలాపికలాప విలాసయాన శో
భాచిర మోహనంబులగు పాదులు, పాంథకుమారచిత్తవీ
చీచపలప్రచారమును చిత్రవిచిత్రముగాగ రేచినన్.

కలగి ఋణఋణోదయవికారము నందెడు భావపంక్తి క
ర్మలి వశమైన పాంథుని నిమీలితమానససీమ నయ్యెడన్
తలపులు మేలుకాంచి అకలంకముగా బయలెక్కె, ప్రౌఢిమల్
కలకలలాడ నిట్టుల; సుఖంబును దుఃఖము మిశ్రితంబుగాన్.

కాంతిసముద్రమట్టుల ప్రకాశమనోజ్ఞమరీచికావళీ
సంతతమై, అపంకిల రసస్ఫుటసాంత్వనమైన శుద్ధవే
దాంతి మనంబువోలె భువనైకరసోదరభావ మూచు, అ
త్యంత మెలర్చు నీ వన మనంతముఖాద్భుత తత్త్వబోధమై.

అంత మొకింతకన్పడని యాకసమో యన, వెల్తిలేని వి
శ్రాంత సరస్సుమాదిరి విశాలతరంబయి, మార్గసంశ్రమా
క్రాంతమదీయమానసవికారముపోలె నగమ్యమానమై,
భ్రాంతి మయాంతరం బగుచు భాసిలు నీయటవీస్థలంబహో!

శోభనగీతిరీతి నతిశుద్ధపదార్థ రసాలసుప్రసూ
తాభినవీనమై, శుకముఖాహృర రమ్యకథానులాప లీ
లాభరమై, ప్రశాంతపద లక్ష్యమునాదగు ఈ యరణ్య వం
శాభరణం బదెంత మహిమాన్వితమో జగతీమతల్లికిన్.

శరదభిరమ్యచంద్రికల చల్లనిదౌ నడిరేయిచాయ ని
బ్బరమయి, పారవశ్య పరిబంధురపాంథ జనానులాప వి
స్తరతరసాంత్వనస్ఫురణ సంతసమిచ్చు స్మరింపనౌర! దు
ష్కరశిత కంటకాగ్ర పరుషంబగు ఈ విపినోపకంఠమున్.

ఎడబాటున్నగ వేగుపాంథులకు నట్టిల్లె గతింగూర్చు, చే
రెడి సన్యస్తగృహస్థసంతతుల కర్థిన్ గూర్చు నాతిథ్యమున్
కడు కోలాహలమయ్యి శాంతిగల ఈకాంతారమున్ సృష్టిను
ప్పెడి అభ్యంతర సామరస్యము నిరూపించున్ నిసర్గస్థితిన్.

అనుచు తలపోతల మునింగె నడవి నతడు;
ఇంతలోన కాలోచిత మెల్లతీర్చి
మఱలి చనుదెంచె యతియు వేగిరమ, కంద
మూల ఫలములు కొన్నిచేబూని యటకు.

నిశి గృశించిన పాంథుని కుశలమడిగి,
అతని హృద్గతతాప సూచితవిఖిన్న
ముఖ వికారంబు నారసి మునికుమారు
డెదను కనికరమిగురింప నిట్టులనియె.

ఓయి! కుమార పాంథ! తగవో వగగూరిక్కృశింప, ఇంత లే
బ్రాయపు చిన్నవాడవు దురాసదమైన వనీవిహారమున్
చేయగ సాహసింపనగునే? తలిదండ్రుల వీడి యొంటి రా
న్యాయమె? నెయ్యమైన నుచితానుచితంబు లెఱుంగపల్కరో?

నీసుకుమారరూపరమణీయత కాంచిన, సాహసంబునన్
చేసిన కార్యమెంచిన, జనించెడి విస్మయవేదనల్, మనో
ల్లాసమునేది కట్టడివలంతివెతన్ కృశియింతువంచు క
న్నాసిన నీమొగంబుపసమాదిరి చెప్పక చెప్పెడిం జుమీ.

కలిసి మెలంగుచున్న చెలికాండ్రవలైనను వీడనాడిరో?
అలసి వియోగభారమున అక్కసమందగ నొక్కకామినీ
తిలకము మోసగించెనో ? గతించిరో నీతలిదండ్రు? లిల్లు వా
కిలి హరియించి దాయలు సకిల్బిషులై వనిపాలుచేసిరో?

చెలిమి యన పేరుమాత్రమే, చెడ్డమాయ;
నీడచందాన కృతకుల వీడకుండు,
దుర్ల్భమలు దార్చి లేని నిష్ఠురకు లాగు
లాలనా పాటవంబున జోలబుచ్చి.

పాటవమెల్ల సన్నగిల, ప్రాయపుమవ్వము చిక్కలాటలన్
గాటముగా నలంగ, దరిగానక సర్వమురోసి, వేసటన్
కాటికి కాలుసాచు సుఖగర్వితజీవను బోలె, ఇట్టు లీ
వేటికి లోకకామితములెల్ల త్యజించితివోయి పుత్రికా!

చారు సంసారముఖ సుఖోత్సవము లెడలి
అడవుల చరింప కలదె కాసంత ఫలము?
పడుచుతనపు సరాగముల్ వదలనగునె
సర్వసంగపరిత్యాగశాలి వోలె.

చిఱుతతనంబునందె వనసీమల కేగుమటంచు నెవ్వరే
గఱపిరె? లేక నీకె కుతుకం బుదయించెనె? ఏటికిట్టు లా
తురగతి నెంటిబోవ పెడత్రోవలబట్టెను నీదుబుద్ధి? సుం
దరుడవు, శూన్యమార్గకలనంబడి తెందులకోయి బాలకా!

వాడినవల్లిలోలె ససివాసిన నీదు తనూవికాసమున్
చూడగ జాలిపుట్టెడు, వినూతనచేతనశోభనంబు చూ
పాడెడి నీదు జవ్వనపుటందము నారయ వింతయౌను, మో
మోడక నీకథన్ తెలుపవోయి కుమారక ! సత్వరంబుగన్.

సహచరులబాసి, స్వజనాభిజనము విడిచి,
దూరభూముల తిరుగు కిశోరహరిణి
కరణి, దుర్గమస్థలములన్ కలయ ద్రిమ్మ
రెదవు బాలకా ! ఎచటికేగెదవు చెపుమ.

నలిగిన నలినముగతి మెఱు
గులుమాసి ముడుంగు నీదు కోమలముఖ; మా
కలికడప్పుల నెప్పుల కడు
నలసితి వందందు తిరిగి అడవుల నడుమన్.

ఏయమ పూలవూజ ఫలియించెనో నిన్ కడుపారగాంచి, ఏ
చాయ త్వదీయనామ వికచాక్షరమాక్తిక మంజుమాలికన్
పాయకతాల్చె? ఈ విపినవాటికలన్బడి యెందు నిల్వగా
పోయెదు? ఏమికార్యభరమున్ తలనూనితి వోయిపుత్రకా ?

అని తుహినార్ద్రశీతల నయానునయోక్తుల పల్కరించు నా
మునివరు నూఱడింపులను ముచ్చటతీఱగ నాలకించి, వం
చినమొగ మెత్తడయ్యె కులశీలవయోవినయాభిజాత్యముల్
పెనగొన నిల్చు ముగ్ధలవలీసుకుమారి యనంగ పాంథుడున్.

దారిదప్పిన ఆ బాటసారి నచట,
మునిసుధామయోక్తులుగాని, ముదముపొదలు
ప్రమద శుక పిక మధురనాదములు గాని,
అనునయింప లేవయ్యె నావంత యపుడు.

భ్రాంతిని మోముపాంచి బలవత్పుటపాక విషాదవేదనా
క్రాంతమనోగతిన్ కళుకుకన్నుల వెచ్చనినీళ్లుజాఱ, ర
వ్వంతయు శాంతిగానక రొయారముగా వగలంగలంగె, నా
ద్యంత విహీనమానవిపదాహతచిత్తుడు వోలె పాంథుడున్.

సాంద్ర చంద్రోదయమునందు చంద్ర కాంత
మణుల తొణకెడు మస్సృణాంబుకణము లట్లు,
బాలపాంథు నపాంగపార్శ్వములు తడిపి
భ్రూటిబొటుం జూటిపడె పచ్చిముత్తియములు.

అదిగని యమితల్లజుడును
మది నెయ్యమునునుపుసాగ మధుమధురోక్తిన్,
విదళితహృదయు విషాదా
స్పదు పాంథు ప్రసన్నచేయ సమకట్టి యనున్.

కన్నుల నీరు కాలువలుగట్టగ కట్టడిబ్రహ్మ బన్నముల్
పన్నెనటంచు లోవగవ పాడియటయ్య, సుఖంబు కష్టమున్
వెన్నెలచీకటుల్ బలెనె వీడక, ఒక్కటివెన్క నొక్కటై
క్రన్నన వచ్చుచుండును నిరాశ వహింతురె యింతమాత్రకున్.

కలిమియును లేమియును కలకాల ముండ
బోవునవికావు, వానికై పొగలబోకు;
కాలకర్మానుగతుల నాకట్టగలమె?
కడచి బ్రతికినవారలు కలరె యిలను.

ఓయీ పాంథకుమార! వ్యాకులభరం బోపంగలేకిట్లు యా
తాయాతశ్రమఖిన్నమానసమరాయాసంబునం గుంద మే
లోయీ,బుమ్మదచంచలంబులయి మాయుంగాదె ప్రాపంచికా
ధేయస్నేహవిరోధభావములు; శాంతిన్ వీడగా నేలొకో.

పవలున్ జేలు పరస్పర భ్రమల నాపాదించు నీసృష్టియం
దవలోకింపగ గోచరించెడి నగమ్యంబైన వైకల్యభా
వవిశేషంబె; ప్రమోదఖేదవిషయ ప్రస్థానమూహింప, కే
ల వృథావేగెదు సంశయవ్యధలు పాలార్పంగ నీచిత్తమున్.

తొలకరివాన చుక్కలనైత్యమున గాని
దగతీర్చుకొనని చాతకమునియతి,
చిగురుపండుగశోభ లిగురెత్తిననగాని
పలుకని కొదమకోయిల వ్రతంబు,

మెఱుగుమబ్బులనీడ లొరసినప్పుడ కాని
పురివిప్పని మయూరముల విధంబు,
కటికియెండల మండుకలిగాని కుసుమోద
యముగాని కన్నెకుందముల నోము,

స్పష్టముగ ప్రబోధించు నీసృష్టిలోన
జీవకల సమస్తచరాచరావళీ స
మంతరముల సూత్రప్రాయమయి హసించు
వింతవిధమును, తలపోయు మింతసఖుడ !

శతపత్ర జీవనాశ్రయము లయ్యును పంక
గర్భంబులగు తటాకముల వెలిత్రి,
సస్యౌషధీకుల స్తన్యదాయిని యయ్యు
చీకటిన్ తలసూపు రాకరాక,
రసగంధమార్దవ ప్రసవములై కంట
కమయంబు లగు నికుంజముల కొదువ,

ప్రాణప్రధానజీవన మిచ్చియును పిడు
గులు రాల నడుచు మేఘుని కొఱంత,
తలప నాశ్చర్యవైకల్య మిళితబుద్ధి
తనకుతాన పొసంగెడి మనుజునకును,

దైవసృష్టి అగోచరస్థాయి యగుట
శాంతిపూని ఊహింపు మొక్కింతపాంథ !

తల్లిం బిడ్డలలో విలీనమగు వాత్సల్యంబు, మైత్రీసము
త్ఫుల్లాంతఃకరణాఘ్తలా సఖుల సాధుస్నేహమున్, ధర్మసం
పల్లగ్నాధ్యవసాయకంకణుల దాంపత్యంబు, వాలారి వ
ర్షిల్లున్ ప్రేమరసాతిరేక పరిపూర్ణీభూత జీవంబులై.

ఒక విరియందు కోమలిక, మొక్కలతాంతమునందు రేకుపొం
దిక, మఱియొండు పువ్వున ప్రదీప్తరుచిస్ఫురణంబు, వేఱు కో
రకమున సారసౌరభభరం, బికనొక్కసుమంబునన్ మరం
దకణము జూవె! ప్రేమమహితప్రభ లించెసలారు భిన్నతన్.

ఉదయలతాంతగర్భమున నుద్భవమై వికసించు చిన్ని చి
న్నిదళములన్ గనుంగొనుము నిర్భరమై ప్రవహించు ప్రేమదో
హద మెటులీప్రపంచమున అంకురితాదిదశాంతరంబులన్
విదితమయై అనంతముఖవిస్ఫుటమై చెలువంబు నేర్చునో.

నవనవలాడు పచ్చిక తినన్ పరువెత్తెడి తల్లి లేడిపాల్
చివికెడి లేగలేసెలవి చిన్నెలచూడు, మదే విదగ్ధ చి
త్త! వెలిమెఱుంగు క్రొన్నుఱుగు తళ్కుల స్తన్యము, తల్లిబిడ్డలం
దవిరళమైన వత్సలత యందముచందము బోధసల్పెడిన్.

పవనతరంగడోలికలపై పవళింపగనేర్చి ప్రేమవై
భవపరిణామగీతికలు పాడెడి ఒక్కవిహంగమెందొ; పా
యవు అభిరామరాగమదిరావశవీచిక, లాలకింపవో
యి విమలమైన ప్రేమరసమే విదిలించెడి సృష్టియంతయున్.

అమలవిహాయసాంకతలి నంటి తొలంగవు తారకల్ విమో
హామున, భరింపనోప దిసుమంతవియోగము గువ్వజంటస్నే
హాముతమి, స్తన్యమోహాపులకాంకితయై సుతుముద్దులాడు సౌ
ఖ్యము విడలేదు తల్లి, జగమంతయు నిండెడు నిట్టిస్రేమమే.

భువనంబుల్ వెలిగింత్రు చంద్రరవిదివ్యుల్ రేల్బవల్, ప్రాణమున్
పవనుండిచ్చు, పయోధరంబుల రసాప్యాయంబు సిద్ధించు, శ
బ్దవదండాకృతియూ ప్రపంచమున నేతద్వ్యాప్తినై జంబు నెం
దువిచారించిన ప్రేమచోదితముగా తోచుంగదోయీసఖా

అకలంకంబగు క్షీరకంఠమున అంబాయంచు నెల్లించు గో
సుకుమారీమణి, కమ్మగాకలవరించున్ కొమ్మవీడన్ శకుం
తికయున్, నిర్మలసుప్రభాత జనయిత్రీ గాఢవాత్సల్యముల్
ప్రకటంబయ్యెడి సృష్టియం దిటు సజీవప్రేమమాహాత్మ్యముల్.

ఎనయుకరీరకాండవలయీ కృతగోష్ఠము లందు పాలుత్రా
గిన సుఖపారవశ్యమున కేకిసలాడుచు చెంగలించు గో
తనయుల జూడవోయి, విశదంబగు ప్రేమరహస్యతత్త్వ మె
ల్లను; అకలంకచిత్తకమలంబె హసించెడి తన్మయస్థితిన్.

జననివిశుద్ధదుగ్ధములసారము నానిన బిడ్డమోవి పొ
త్తున, తొలివానలన్ విఱుపుదోగిన వేవిలిపంటచేన, గు
ప్పున నుదయించి నల్దెసలు ముంచెడి కమ్మనివాసనల్ ప్రమో
దనిబిడమైన ప్రేమరసధాతసుగంధమె వెల్లడించెడిన్.

ఏ వేదాంతియు, ఏ మహర్షియు, రవంతే తీర్పగాలేని భా
వావిర్భూతరహస్యపీడనము పాయంజేయు, నిశ్శబ్దపా
రావారం బగు కాననంబున, తమిస్రాచ్ఛన్నమౌ రాత్రి, ప్రే
మావేశంబున పల్కు ఒక్కపికి 'కో'యన్ కూయినాలించినన్.

అను నాశాంతుని ఊరడింపుల యుపన్యాసంబు నాలించి క్రే
గనులం జాటి కపోలముల్ తడుపుచున్ కన్నీరు మున్నీరుగా
నెనయన్ చెంగుల నద్దుచుండె పథికుం; డెవ్వారికేనిన్ నిజా
భినివేశంబులు దాచనౌనె అవశోద్వేగంబు రాగిల్లినన్.

కనుదోయి కావి కవియగ
వనటన్ వసివాడి పొగులు పథికుంచును, మె
ల్లన నెట్టకేల, కాముని
తనయు మృదూక్తులను కొంత తాపము తునియన్.

తనవృత్తము నిత్తెఱగున
మన సాపగ లేక మందమందముగా చె
ప్పెను కనుఱెప్పలు వాలిచి,
వినయప్రియ విస్మయములు పెనవడుచుండన్.

ఓ యనఘావతంస! దయయుంచి ననుంగరుణింపవయ్య, నే
చేయగరాని కార్యమును జేసితినం చెడనాడకయ్య, లే
బ్రాయము నండె చింతలకు పాలయి, అంతములేని వంతలన్
మోయగ నోచినాను; తరమో తుడువంగ లలాటరేఖలన్.

పాపము గట్టికొంటి నెకపాంథకుమారుడ నంచు బొంకి, నీ
దాపుననిల్చి, పావనపదంబగు నీ యిదరింటిలోన కా
ల్మోపి, అనంతపాపతమముల్ భరియింపగ కొంగుపట్టితిన్
తాపసవర్య! నాదుపరితాప మికెట్లుల శాంతిపొందునో.

శరణములేమి, దైవగతిచాలమి, ఆ:ననానురాగముల్
కరకరికిక్కురింపి సుడిగాలికిపోవగ నిక్కుమాలి, ని
ష్ఠురతరదుర్వియోగమున శోషిలి గాసిలు చుంటినయ్య, నీ
వెటిగిననేమి? ఇంతదురదృష్టకలాప మిదే సుమీ భువిన్.

దాచ నేమిటి కింకనో తాపసేంద్ర!
పథికుడను కాను ఒక్క నిర భ్రగ్యరాల,
విధివిరోధవిపాకంబు వెన్నదన్న
విటిగి వెలివోయె నా మనోభీష్టవనము.

కొఅనోములు నోచితి, త
ద్దురితఫలంబుగ వియోగదుఃఖాతురనై
తిరుగుచు నిటు, పలవించెద
దరిగానక దుర్వ్యథావిదారితమతినై.

జననము రాచవాడల, యశఃపరిభాసితదిగ్దిగంత మో
హనముఖతోరణాభరణు డాజయపాలుడు నాదుతండ్రి, స
జ్జనకులగేయమానగుణసాంద్రులు తక్కిన ఆప్తబంధు; లే
మని వచియించుదాన వితవై గతిమాలిన నా చరిత్రమున్.

కడుపారన్ ననుమోచి కన్న గుణవత్కాంతావతంసంబు ఎ
క్కుడు వాత్సల్యముతోడ నెత్తికొని, ఉగ్గుంబెట్టి పాలిచ్చి ము
ద్దిడు భాగ్యంబునునోచదాయెఅకటా ! యేమంచువాకొందు; క
ట్టిడి కర్మముల వైపరీత్యములు సృష్టిన్ నీడలై వీడవో!

ఆడిగినవెల్ల నాకొదవ నాటలపాటల శైశవంబునన్
గడిపితి, ముద్దుముచ్చటలు గారవమారగ తండ్రి తీరిచెన్
నడిపిరి చుట్టపక్కములు నా నయగారము; తొలక్కరించె లే
బడుచుతనంబు నామనసుపాదుల వాంఛలు మొలక్కరింపగన్.

తనువున తేటజవ్వనము తావికొనన్ జగమెల్ల నెక్కశో
భనగృహమట్లు నాకుకనుపట్టె, అపూర్వకుతూహలస్పృహన్
మన మనురక్తిరంజనల నానె, ప్రియాభిముఖైకతత్పర
ప్రణయము నెట్టగా నలపు వాకిలి తీసెను మెల్లమెల్లగన్.

ఎడద అనంతభూవలయ మెల్లను ద్రిమ్మరి దిగ్భ్రమించి రా
దొడగెను, పద్మపత్రముల దూరి సురుంగు నళిప్రజంబు నై
వడి తెరలెన్ గవాక్షముల పాలయి కన్నులు; ఎట్టకేలకున్
ముడివడె నా సరాగ మొకముగ్ధుని స్నేహావిదగ్ధతంతులన్.

స్నేహము వెన్నవోలె శిశుజిహ్వలకున్ చవిగొల్పి, యీవనో
ద్వాహనరక్తలౌ జతల వాలకమున్ మసృణీకరించి, చే
తోహరణప్రభావములతోడయి, ప్రేమమహాధ్వరంబునం
దాహవనీయపేయరసమై మధుమంత మొనర్చు విశ్వమున్.

అది విఘటిల్లినన్ భువనమంతయు పాడఱి చిత్తపీడనా
స్పదమగు శుష్క కాననము భంగి భరంబగుగాదెసంయమీ!
బ్రదికి భరింపగాగలవె ప్రాణికులంబులు పొందుపొత్తులన్
మెదలక, తోడునీడల రమించి హసింపక శూన్యజీవికన్.

కోరిన దాది సూనశరుకోల లజేయములై అహర్నిశం
బూరక నన్నువేప, మనమూరటలేక చికాకుచెంది సం
చారము చేయసాగె పలుచాయల, నైజనయాభిజాత్యల
జ్జారుచిరావరోధములు సందిడ కెల్లెడ నావరింపగన్.

అంత నాకరగ్రహణము నభిలషించి
రాకుమారులు పలువురు రాగడంగి,
రెన్నియో కైతవంబుల నన్నుగన్న
తండ్రిపాలి కువ్విళ్ళూరు తమకమెసగ.

కాని ఆ పెండ్లికొడుకుల లోన నొకని
యందయిన నా మనసు హత్తదాయె; హృదయ
మోహనుండైన నా ప్రియస్నేహితునకు
అర్పితంబాట; అదియట్ల యగునుగాదె.

నా హృదయేశ్వరుండు, కరుణాతరుణాభరణుండు, ప్రాణ సు
స్నేహమృదువ్రతుండు, కులశీలవయోలలితుండు, సాహితీ
దోహదమాధురీహృదయతోయజు, డాసల త్రుంచి, నాపయిన్
సాహసమూని, ఈవెతల నన్ కృశియింపగ త్రోసెసంయమీ

మేలి గొనముల ఆతని మిసిమిసొమ్మ,
అమృత హృదయానురంజన మతనిధనము,
భూతదయయు, సత్యమును తోబుట్టు లగుచు
అనుగమించె, లేదాతని కన్యమిలను.

అనురాగవివశనయి అ
ట్లనయము నా సుభగగాత్రునందున డెందం
బును నిలిపి, తరుణతపనల
వనరితి దుస్సహావికారభారము పెరుగన్.

నిమిసములు దినమ్ములయి, ది
నములు యుగములయి జరుగ, మన మడలుచు వియో
గమున మునింగె, మనోరథ
సమధిక సంహిత నలంగె సంశయహతిమై.

కుసుమితవయోవచో రుచి లసిత చరితు
నా మనోహరు సహవాస మభిలషించి
త్రికరణవిశుద్ధమగు తటితీపి నోపి
మెలగుచుంటి నిశాంతపద్మిని విధాన.

హిమవదవసానమున చెలు వెనయనున్న
మారుతాగమ మిూక్షించు మల్లికవలె,
కొసరి యువ్విళ్ళ త్రెళ్లు మానసము నాచి
తరుణ మెదురుచూచుచు నుంటి తాల్మి విడక.

నెసటి వ్రాతయెు లేక నా నోముఫల మెు
గాని, చేకూరదయ్యె నా కాంతురూపు
కనులతమితీఱ దర్శించి, అనునయమున
పలుకరించు మా త్రపు భాగ్యభాగమయిన.

సిగ్గుజడియింప తండ్రికి చెప్పనయితి,
సఖుల కెటిగింపనయితిని సందియమున,
లోని కోర్కెలు లోలోన నానసాగె
నట పరస్పరస్నేహదోహదము లేమి.

కొలిచిన వంశదేవతలు కోరినకోరికె లీయరాయె, నే
తలచిన తీరులెల్లను వృథావ్యథలై విరమించె, నెమ్మదిన్
మొలచిన ఆసలన్నియును మోసలుపోయక వాడిపోయె, నే
వలచిన వన్నెలా డడవిపట్టె నటించును వింటి సంయమీ!

పూచినపువ్వు నా మిసిమిమోసిన మవ్వపుజవ్వనంపు సొం
పా చటులాంధకార కఠినాటవి లోపల పండువెన్నెలల్
కాచిన యట్లొనర్చి, నయగారపు మేలన వాంఛ లెల్ల చె
ల్లాచెదరై శమింప వనులన్ బడి నన్చు తలంతు నాతడున్.

అందని కల్పవృక్ష ఫలమయ్యది ఆసవహించె దేటికో
డెందము, వల్దటించు మరలింపగ చూచితి; కాని ఆ కళా
సుందరు వీడదాయె మది సుంతయినన్, కడుమందభాగ్యురా
లందయివారు నెకొ్క సఫలంబయి మామకవాంఛితార్థముల్.

ఆ నవమోహనాంగుడు, ప్రియప్రియశీలుడు, సత్యవర్ధనుం
డానగరాని రాగవిరహం బలయింపగ, ప్రేమసూత్రసం
ధానము నాయెడన్ విడిచి, తాను వివిక్తములైన దుర్గమా
ధ్వానము లంటనోపును, విధాతవిరోధమ దింత యొప్పునే!

పలుకుల జాఱనీక, పొరపాటున నైనను పొక్కనీక, ఏ
వలనను చిందనీక బిగబట్టితి నస్మదభీప్సితంబులన్
తొలుత; అనంతరంబు తదధోగతివృత్తము గూడ నేరికిన్
తెలుపగ సాహసింప నయితిన్ పరిహాసభయంబు పెంపునన్.

అటు లగుట నాదు వలపుతీయముల పోటు
పాటు, లరయంగ జాల రెవ్వరు నెకింత;
కుములు చుంటిని నేనుమాత్రమె; మనోవ్య
థలకు మందులు గలవె భూతలమునందు.

తానొకటి తలంప తలంచు దైవ మొకటి
అనెడి లోకోక్తి సత్యమాయెను యతీంద్ర!
పఱిలేని కొమ్మయిన నావంటి వనిత
ఏమిఫల ముండి? లేకున్న నేమి కొఱత?

మించువిధాన కోర్కివిరమించె, వరించిన వల్లభుం డుపే
క్షించె, వయోవికాసముకృశించె, వియోగపుటారటల్ విజృం
భించె, మనోనిరూఢియు శమించె, జనించె విరక్తభావ, మా
పించె విషాద; మింక తుదిచెందు మదొక్కటె తక్కసంయమా!

వలపును తలపును నాపయి
నిలిపి, వియోగహతి నడలి నీరాగహతిన్
తలరుచు, ఇందెందో ఆ
లలితుడు పడిపోయె నని విలాపింతు వెతన్.

కాన నా ప్రాణసముని నిష్కలుషప్రేమ
ధారణకు మారుగా నాదు ప్రాణములను
ధారవోయుదు నిశ్చలధ్యానకలన;
మ్రొక్కెదను నాకు సెలవిమ్ము మునివరేణ్య!

అని పరాఙ్ముఖి యయిన ఆ యబల పలుకు
ముగిసి ముగియకుండగనె నెమ్మొగము విరియ
పాంథవేషధారిణి యగు పడతి నపుడు
కాగిలించె నా యతి సముత్కంత పొలయ.

అంతట నాశుభాంగి హృదయంబు భయంబున కంపమొంద, వి
భ్రాంతమతిన్ చలీకృతకురంగికవోలె సమీపశాల్మలీ
స్రాంతము చూటునంది, హృదయాగ్రహరోషకషాయరక్తిమల్
కాంతనవారుణాధరముకాంతుల పంతము లాడ నిట్లనెన్.

వనుల తపించుచుంటి, నిరపాయకురంగకుటుంబకోటి పొ
త్తున సుఖియించుచుంటి, పెడత్రోవల పోవక ఆకలంబులన్
తిని మనుచుంటి నంటివి యతీ! కలదే అతిఘోరమింతక
న్నను, చెఱవెట్టచూచితి వనాథను కన్యను అన్యనొంటిగన్.

ఆసల చిక్కెడల్చి, విషయాదిశరీరసుఖస్పృహల్ నిరా
యాసముగా లవించి, హృదయంబును శాంతిరతిన్ లగించి, సం
న్యాసము నూనినానని పత్రార్థవిచార ముపన్యసించి తో
మోసపుకాడ ! ఈ కపటముల్ బయలెక్కక దాగనోపునే.

ఓయి కుహనాయతీ ! యిది యెప్పునయ్య ?
అబల నెకతె, ననాథయై యడవి చిక్కి
దిక్కుమాలిన దానిని చక్కపిలిచి;
నీతిమాలితి కాల్పనే నీదు వ్రతము.

చపలస్వభావ మగు విష
యపరీవాహవేగ మడ్డుకొనని తపో
జప విపిన శయన సాధన
కపటం; బది ఆత్మవంచకవ్రతము యతీ !

అనుచు జ్వలియించి కన్నుల నస్రరక్త
బిందువులు చింద పలుకు నానుందరి దెస
చూపులు మరల్చి చిఱునవ్వు చూఱలాడ
పలికె జడదారి స్వాంతనషణిక తొణక.

వనితారత్నమ దాపనేమిటికి నా వాంఛాలతాంకూరముల్
కొనలెత్తన్ విని నీమనోరథము; నాకున్నీకు సంధాన మెం
దును చేకూరమి, దైవసంఘటనతంతుల్ ఛిన్న భిన్నంబులై
తునుగన్,వచ్చితినీయరణ్యమునకాంతున్ శాంతులన్ చింతమై.

లలితరో ! నీవు మనసార వలచినట్టి
సత్యవర్ధనుడను నేనె; సాధుకులుడ
గాను; అస్మదీయాంతరంగ ప్రసన్న
ఘనరుదితపేశలస్మృతి పూర్ణసాక్షి.

అని తనపేరుపెట్టి లలితా యనిపిల్చిన ఆవనస్థి మో
మును గని రూపురేఖలనుపోల్చి, కనుంగవ వాల్చి, సత్యవ
ర్ధను డతడంచెఱింగి, అనురాగభరాగతలాలసస్థితిన్
మన సవశంబుగాగ దరిమాలిన సిగ్గెడలించి నవ్వుచున్.

చెలిమి నాతని కాగిటచేర్చి నా మ
నోహరా ! దక్కినావె ఈ మోహవార్ధి
నీద, నన్యోన్యదాంపత్య మెనయ, ననగి
పెనగి ప్రేమోపభోగంబు లనుభవింప.

అను చా మవ్వపు జంపతు
లనురాగవిహాయసమున నతిపరవశులై
తనివారగ విహరించిరి;
ప్రణయవ్రతదీక్ష తుదకు ఫలియింపంగన్.

సమాప్తము

n16

తృణ కంకణము

225

అణువు నజాండము నేక స
రణి నిండారిన మనోహరపు వాగర్థ
ప్రణయము గీర్తించెడు మృదు
గుణులను భాషాకుమారకుల నుతియింతున్.

శాశ్వత నవ్యస్మరణ ల
నశ్వర లావణ్యమై పెనగ, కావ్యకళా
విశ్వమునం దానంద ర
సైశ్వర్యములేలు కవిత కంజలి నిత్తున్.

శశి వికసించిన శ్రావణ
నిశీథమున కానబడిన నీరదసుతకున్
ప్రశమితమతినై యీ ప
ద్యశుభాంజలి నొసగితి 'ప్రణయార్పణ' మనుచున్.

తృణకంకణము

అడుగులు బొబ్బ లెత్త, వదనాంచలమందున చిక్కు చెమ్మటల్
మడుగులుగట్ట, మండుకసుమాలపు కొండ పడంతి యోర్తు జా
లెడు జిలుగుంబయంట సవరించుచు చొక్కిన యింపుతోడ కా
ల్నడకన బోవుచుండె నెడలన్ గనుపట్టెను తోటలోనికిన్.

పసినిమ్మపండ్ల ఛాయలు
కొసరెడి యా కుసుమగంధి కోమలపు టొడల్,
కసుగందిన కవటా కన
వసివాడె నిదాఘతాప పరిపీడనచేన్.

కన్నె గేదంగి చెంపనా కళుకు లొలయు
ఆ వెలంది రొమడల్ నగ లేవి లేక,
జాఱు చెమ్మట ముత్యాలజంపు సరుల
సహజ సౌందర్యమును వెద జల్లుచుండె.

పదియు నాల్గు వసంతముల్ వదలనట్టి
వయసు సొగసుందనం బొమె మెయి నెసంగ,
బాల్య మెడలిన మొలుచు జవ్వనపునూగు
ఒడలియం దందముగ నుట్టిపడుచు నుండె.

నడచుదారి పురోపకంఠంబు నొఱసి
చనుచునుండె, ఆమెకు ముందువెనుక నెవరు
వచ్చుచున్న జాడలును గన్పట్ట వయ్యె,
ఎచటి కేగునో, కారణ మేమి యగునో ?

ఇనుక దిగబడు నడుగుల నీడ్చికొనుచు,
ఉడుకు నెండకు మండునిట్టూర్పు లదర,
కాలి చల్లారు పెంపుడు కానబడిన
పడుచు జింకపడంతి నా నడుచు నామె.

ఎడ నెడ కుఱంగటను మా
మిడి చెట్టులు కలవు, కాని మెలతుక తా నా
కడలను నిలువగ నేగదు
నడచున్ తన నడక బడినె నలగి కలగియున్.

జిలుగుపూల కలంకారి చీర జాఱి
చిందు సందెడు కుచ్చెళ్ళ చెదఱనీక,
మాటికిని కాలికడియాలు మలపుకొనుచు,
కూతవే టిటు చని చేరికొనియె వనము.

పడమట జాముప్రొద్దు కనుపట్టుచునుండె, నిదాఘశాంతి య
య్యెడు మలుసంజచిన్నెల నెకింతప్రసన్నములయ్యెగాడుపుల్,
నడకల చొక్కిసోలిన నెలంతయలంతలు పంచుకోఁ బఱుం
గిడె నన నామె డాయ జనియెన్ తన పెంచినలేడి యయ్యెడన్.

తన యండెల రవళిక గుఱు
తున డాసిన హరిణపుత్రి దోడ్తో గని, చ
ల్లని చెమట లూరు హస్తం
బున దువ్వుచు నిట్లు కొంత ముచ్చట నడిపెన్.

నయనమూలాంచలములు స్విన్నంబు లయిన
వేల? చెల్లెలా! యీ ప్రాలుమాలికలకు
కారణం బెయ్యది? కఠోరకంటకంపు
వనుల దిరుగవు గద చిన్నతనపుచేష్ట!

అని నగవుంబలుకుల గను
గొనలను వాత్సల్యరసము కురియగ, నా మో
హనహరిణంబును ముద్దిడి
కొనియెను తృణపరిమళము బుగులొక్కిన మొగమున్.

నడచి బడలిన యాయాస మెడల లేదు,
చీర చెఱుగుల తడియైన నాఱ లేదు,
లేడి నరసినయపుడె ముద్దాడికొనియె,
అహహా! యెంతటిప్రేమార్ద్ర మామెమనసు!

వాలుంగన్నుల సొగసుల
లాలింపుచు తన్ను జూచు లలితకురంగిన్
కే లిచ్చి పిలిచికొను చా
నీలాలక యొక్క పోకనీడకు చనియెన్.

క్రిక్కిటియు కొమ్మ లాశల నెక్కి చలువ
లుట్టిపడు నీడపందిళ్ళ గట్టుచుండ,
కలదు చేరువ వృద్ధవృక్షం బొకండు,
సొన యొకటి పాఱు మొద లానుకొని సతంబు.

ఆ తరుచ్ఛాయ లొలసిన యంతవఱకు
స్నిగ్ధసికతాతలమ్ములు చెలువు మీఱు,
ఎండ కన్నెఱుగక, వానయేపు గనక
అలరు కలవారియింటి బిడ్డల విధాన.

స్కంధకూలంకషమ్ముగా జాలువాఱు
పొడుపు సొనపయి ప్రాగభిముఖపు సరణి,
పూలరెమ్మల నింపు సొంపులు వహించు
శాఖ యొకడు వంతెనగాగ జాగిపోవు.

గెలలు దిగిన మవ్వపు నారికేళతరులు,
పూలగుత్తులు ప్రేలాడు పొన్న చెట్లు,
మృదురవమ్ముల పిలిచెడి వెదురుపొదలు,
కన్నెగందపుమాకులున్ కలవు మఱియు.

సందె మసలినకొలది ప్రశాంత మగుచు
చలువయును మాంద్యమును తన్ను నలమికొనగ,
త్రోవసోలింపు లెడల ప్రదోషపవన
మల్ల నల్లన వీచె నా యబలమ్మీద.

ముగ్ధ మధురస్మయిన లేడి ముద్దులాట,
లోల పవనాకుల లతావలోకనంబు,
పొడుపుపుటి మెలపు, జారు ప్రొద్దు వలపు,
ఆయమ నొకానొక వికార మందుత్రోసె.

చేలచెఱంగునన్ మొగముచెమ్మట లొత్తు, చెయిం బెనంచు, నీ
లాలకము ల్లొగమ్ము కవియన్ పయి కడ్డము దిద్దు, మోవిపై
వ్రేలిడి యాలకించు, మురిపెంపు కనుంగవనిండ వాలికల్
తేలగ జూచు, నెద్దియొ మదిం దలపోయు ననేకరీతులన్.

చిటికెన వ్రేల మేలిమి పసిండిపసల్ మిసలాడ చూడ ము
చ్చటయగు ముద్దుటుంగరము, చారుకుమారమృణాలకోమల
స్ఫుటమగు పాణిబంధమున పూన్చిన పచ్చనిపట్టుతోరమున్,
కటకట వెట్టి యామె కడకంటి కొసల్ బలవంత మొడ్చెడిన్.

వెలది చిన్నె లనుక్షణ భిన్న భిన్న
మృదువు లయి తోపగా సాగె, నింతలోన
సొమ్మసిల్లిన శిశువట్లు సొగసి యామె
అడుగు లొరయుచు పవళించె హరిణపుత్రి.

తెలియరాని వికారమ్ము కలతబెట్ట,
ఊర్పు విడుచుచు తాలిమి నోప లేక,
బెళుకు కాటుకకంటిచూపులు నిగిడ్చి
ఎదియొ వినబడ్డయటు లైన నెద భ్రమించి.

చెంపకు చేరెడుకన్నులు
సొంపుల సుడియంగ నా కుసుమకోమలి కే
లింపుగ చెవిచెంగట నిడి
కంపితగతి వినియె నొక్కకంఠస్వరమున్.

రుచిర వేణునాళోదయ శ్రుతుల గలసి,
పాఱు చిఱుసోన బిలబిల ధ్వనుల నణగి,
కడల వినవయ్యె నప్పు డా క్లాంతకంఠ
గద్గదస్వర మనుతాపకలన నిట్లు:—

"కాలమా! ఆస నడియాస గాగ జేసి
వేసటల ద్రోసి యాయాస పెట్ట దలతె!
వృంత మెడ సేసి, తింక లతాంత మెంత
తడవు కృశియించి సొబగులు చెడకయుండు?

నా ప్రియసఖి! అనురూప గు
ణప్రచుర! ప్రసన్నశీల! నవనీత శిరీ
షప్రణయ మృదులహృదయ! క
టా! ప్రాణము లుండ యెటు విడంబడి సయితున్?

హృదయమా! ఆసయే లేదు మొదల పూల
మీద, నభిలషించితి వొక్క మృదు సుమమును;
చిరతరోత్కంఠ నెటులో సైచితివి; కాని
కాలము నిరాశ దాల్చె నే గతి భరింతు!

భావభాసురమగు హృదంబరమునందు
రక్తి లిఖియించుకొంటి వే రమణి రూపు,
అదియె ముద మీక యలత కాస్పదమ యయ్యె,
గ్రహణగత మైన చంద్రుని కల విధాన.

క్రమ మని అక్రమం బని పరస్పరభిన్న మనోవికార సం
భ్రమముల కొన్నినాళ్లు వలవంతల స్రుక్కుచు తాళుకొంటి వా
కమలదళాక్షిపై మమత; కాలమె యూసల త్రుంచివైచె, స్రో
యమును గ్రసించుతాపవిషమక్కట! యెక్కడిచెల్మితీయముల్!

తేటవలపులు మొలక లెత్తినది మొదలు
నిలిపితి పవిత్రరాగ మా లలన యెడల,
తుదకు భగ్నమనోరథ దోషి వగుచు,
ఏటి కారాటపడ మరులెత్తి మనస!

వలపునిండిన యకలుషభావమందు
ఎద్ది కాంక్షించి తది లభియింప దయ్యె!
కడకు ననుతాప మొకడె నీయెడల నిలిచె,
ఆమె ప్రణయ స్మరణచిహ్న మగుచు నకట!

లలిత లావణ్య పూర్ణమా లలన చెలువ
మెదుట కన్పట్టుచుండు నెల్లెడల నాకు,
కనులు మూసినన్ విప్పినన్ కలలె వచ్చు,
పగలు రే లను భేద మేర్పడక యుండ.

నిదుర లేనట్టి రేలను నెలత ! నీదు
ప్రణయ జాగరర క్తి నేత్రముల గాంతు,
నిదురపట్టిన రేల గాంచుదు సుఖంబు
స్వప్నపు టవస్థలను నీదుపజ్ఞ నబల !

హృదయ మోహన మయి, ప్రేమమృదుల మైన
తావకీన లీలాదాన దళపుటంబు,
మామకీన ప్రణయభంగ మధుకణములు
విడిచెడు—విరక్తి బాష్పముల్ విడుచుపోల్కి.

చెలియా ! యెన్నడో చేరదీసె మనలం జిన్నారినేస్తంబు, ము
గ్ధులమై యుంట నెఱుంగమైతి మపు డే ఘోషన్ రవంతైన కం
దళితస్నిగ్ధరసోదయంబగుట చేతం బిప్పు డల్లాడి యా
కులుమేయున్, బలవద్వియోగములనుంగుం బ్రేమలన్ త్రెంపగన్.

ఆశాభంగ కఠోరశస్త్రికలు కోయన్ గాయముల్ గాక, బా
ధాశోకంబున నేల యీ కటకటల్ తాళంగ ! నిర్వేదత్వ
ష్ణాశోషం బడి శూన్యమైన దురవస్థా లోకమం దేవృథా
పాశంబుల్ బిగగట్టి నిన్ను త్యజియింపన్ లేవు నా ప్రాణమా!

అకట ! వంచించె విధి మోహమా ! విఫల మ
నోరథుడు వీడు నీ వింక చేర నేల ?
భావమా ! వేపె దేల యీ ప్రణయ కృపణు ?
శూన్య మగుచు నెందేని గాంచుము ప్రశాంతి.

ఎద కృశించెడి నీ యరుంతుదవియోగ
దహన దందహ్యమానమై దైవమా ! వి
కాసపతన మ్మగు ప్రపంచకమ్మునందు
హేయ మగు కాయ మేల మోయించె దింక ?

తన గుణలతలు పూచిన శోభలో యన
చిఱునవ్వు వెన్నెల చెండ్లు విసర,
తన మనోలీల కాంచిన రాగ మధు వన
పలుకు కొమ్మలు పూలపాలు పిదుక,
తన భావబంధ మందిన విభ్రమం బన
చూపులు వలపుటుచ్చులను పన్న,
తన ప్రేమభావనల్ గను నూత్న కళ లన
నడలు ప్రాయంపు మన్ననలు సూప

కనుల నఱవాల్చి పాతితాక్షుముల తోడ
కాంచియును కాంచలేని క్రీగంటికొసలు
పెడల వాలికల్ రాల నిల్చెదు త్వదీయ
మాగ్ధ్య మెడబాయలేదు నా మది లతాంగి !"

అని స్వగత విలాపములన్
తనికెడి హృదయంబుతోడ తరుణతనూమో
హను డొక్క యీవనుడు కం
చెను దాటుట చూడనయ్యె సీమంతినికిన్.

మిసమిసలాడు జవ్వనపుమేలిమి మేన ముసుంగు వాఱు గా
ని సొగసు సళ్ళినట్టి నలినిం దలపించెడు; నెద్దియో రహో
వ్యసన నిపీడ కానబడు నాతని చూపులయందు, ఆర్ద్రిలా
లసహృదయంబుమాత్ర మకలంకముగా కనుపట్టుమోమునన్.

అంత నా యిరువురును అన్యోన్యముఖ వి
లోకనంబులు నెయ్యముల్ కొసరికొనగ,
పదియడుగు లీవ లావలన్ కదియ నడచి
చిటికలోపల కలసి రుత్కటభరాప్తి.

కయికయి జేర్చి యొండొరు లొకానొకరీతిని మోదఖేద సం
శయముల నోలలాడుచు, ప్రసన్నము లయ్యె నీమీలితమ్ములౌ
నయనము లెత్త లేక, వదనమ్ముల నేనియు చూచికోక, సై
చియు సయిపంగజాలని స్పృశింపులు తోపగ నుండిరయ్యెడన్.

ఆజనన బద్ధబాంధవ మయిన చనువు,
చిరసమేళన కాంక్షావిచిత్ర రక్తి,
బలవ దాశావిభంగ తాపంబు; ఆ ప
డుచుజతను నేమి సేయు నట్టుల నెనర్చె.

ఆ పగిది పెదవి కదపక,
చూపులు తమకంపు శోష సుడిపడ, నిశ్చే
ష్టాపరవశులై కొండొక
సే పచ్చట నిలువబడిరి చిత్తరువు లనన్.

తుద కా తరుణుడు హస్తము
వదలుచు, నా పుణ్యవతి సొబంగుల మొగమున్
మృదులేక్షణముల విలసన
మొదవింపుచు నెట్టకేని నుదిత మధూక్తిన్.

"కుశలమే నెచ్చెలీ! అనుకూలపవన
మోహనమ్ములే యీ దినమ్ములు? మనఃప్రి
యమె సమస్తం?" బటంచు నెయ్యదియొ పలికె
నంత కంతకు గద్గద మయిన రుతిని.

అశ్రుకణికామలీమస మయిన యతని
కౌతుకాకీర్ణ నేత్రయుగమ్ము, అపుడు
తెఱచి యుండియు కనలేక తివుట లొరసె
కలికి నవఘుర్మకలుషితగండములను.

గళితవిలసన మగు మోము, ఎలుగు రాలు
పడిన కంఠము, నిర్వేదభరముదోప;
కట్టెదుట నున్న మిత్రు నుత్కంఠ నరయ
తహతహంపదు చబల నేత్రముల నెత్తి.

తమి విదారించు నవచంద్ర ధవళరోచి
రుదయములు బోని చూపులు, మృదువు లయిన
ఱెప్ప జవనిక లొత్తికొం చప్పుడపుడు
ప్రియునిపై వెల్లివిరియ త్రిప్పెను మొగంబు.

చిదికి చిదుకని వలపులన్ చెనకువగలు,
విడిచి విడువని మాగ్ధ్యంబు వడయు లజ్జ,
సమయభరమును, వ్యక్తిప్రసన్న బుద్ధి,
ఒండొరుల గడవంబడు చుండ నామె—

సోగకన్నులు విప్పారజూచి ప్రియుని,
పలుకుల హృదంతరార్థ మేర్పడగ ననియె;
అస్ఖలిత మగు ప్రేమరహస్యసూత్ర
విశద బుద్ధిన్ హృదయవాద కుశల యగుచు.

"సఖుల మనఃప్రియబంధము
లఖండము లటంచు విందు మకటా! యెటులన్
లిఖియింపక తాళితివి, న
ను ఖిన్నపడ జేయుట తగునో నీకు సఖా!

పాలును మీగడల్ మెదిపి వండినయన్నము లాఅనీక యే
వేళయు తప్పకుండ తినిపించిన మోహపు తల్లి కామితం
బేల నిరాకరించితివి; ఈసఖి, నాజననానురక్త, నే
లీల గృశింప జేసితి, చెలీ! యిటు లౌనె దయానువర్తనల్?

శైశవంబాది నిష్కలుషముగ పెరిగి
నా మనోలీన మైన ప్రాణంపు ప్రణయ
మింత తలపోయవైతి వాద్యంతములును,
ప్రేమతత్వము నెఱిగిన వృత్త మిదియె?

విడుపు లెఱుగని కోర్కులన్, ఎడలు గనని
భావపరిచయముల, నింతవఱకు తనిసి
తనియని అభేదరాగబంధములు పెనచి
యేల త్రెంపంగ నిపుడు సుహృద్వ్రతంస!"

అని యిటు లనుగుంగతి పైపై
కొన వగపులు పలికె గువ్వకుత్తుకతో నా
గుణవతి ఆకర్ణవిలో
చనముల విశ్వాసబాష్పసలిలము నిండన్.

కలిపిన గాటపుంజెలిమి కాంక్షలు పెంచగ రేల్పవల్ తలం
పులను 'మమేకమైన' వలపుల్ కడకున్ కడగండ్ల పాలుగా,
కలసిన జంటయందు, సఖికంఠ మటుల్ పెకలెన్ ప్రదోషదో
హల మయి తోడనే యతని యార్తవచోగతితోచె నిట్టులన్.

"నా యనుగుంజెలీ! చెలిమి నాటిన చిత్తమె యార్ద్ర, మందునా
శ్రీయతరంజనం బయి ప్రియం బెనయించిన యా దశల్ కడుం
దీయము లేమి చెప్ప! విడదీసిన రేకులపూవు చందమై
పోయిన మైత్రి కే గతులు పో వలవంతలుదక్క నీ భువిన్.

బాలా! యేటికి మాటలెత్తి నను నెవ్వంజేసె దింకన్, వృథా
లీలా భ్రాంతి యటం చెఱుంగక వ్యథాలీనుండ నైతిన్ తుదిన్,
చాలున్ నెయ్యపుతీరుతియ్యములు, బాష్పజ్ఞేయ విద్యార్థినై
కాలంబు న్వయసున్ వ్రయించెదను సౌఖ్యంబౌను నిశ్శ్రాంతివై.

సరసము లైన వావివరుసల్ కలుపంగ, అభేదరాగముల్
తిరముగ పాదుకో ప్రణయలీనులమై, తుద కిట్లు దైవపుం
బరుసముచే నెడాట లలమన్, తెగద్రెంపులకస్తి కోర్చి యే
కఱకు నెడందతో గడపగాగల మీ విషకాలమున్ చెలీ!

వదలని కాంక్షమై మొలక వాడిన నెయ్యము బెంచికొన్న, నీ
హృదయముకక్షసించునలయింపులుస్రాప్తములయ్యెప్రేమముల్
చెదరిన శూన్యభావము లిసీ! రుచియింపవు రక్తిలేమి, నో
ముదిత! వియోగమందమృతమున్ విషమున్ సమవృత్తులేసుమీ.

పొరు పెఱుంగక ఒక కంచమున భుజించి,
మనసు నాటిన మమతల ననగి పెనగి,
వలచుజతలను విడదీయ దలచు నేని
ప్రేమ నలయించు సృష్టి దైవికము కాదు!

ప్రియతమం బగు వస్తుసంప్రీణనమున
ప్రాణికిని హాయి కుదురు, నాపయి ప్రశాంతి
యెుదవు, నుజ్జీవశూన్యమా బ్రదుకునకును
లేదు తస్మాన్మీలనామోదసుఖము.

మృదువు లైన యస్మదుదార హృదయముల ప్ర
ణయ రసోదయ మనుచిత మయిన నగును!
శుక్తి ముక్తాఫలు పుట్టుట చోద్యమేని,
పద్మమున తేనె యూరుట పాపమేని!

కాయ మిూడ్చెదునందాక, కాల మిచ్చు
భాగధేయము లనుభవింపకయ తీర
దబల! పంచుకొన్న విధినియామములను
ఖేదమో మోదమో యగు, లేదు వేఱు.

ఉదయలక్ష్మికి నఱుత నెప్పిదము నెఱపు
మంచి ముత్యాలదండ లౌ మంచుబొట్లు,
సాంధ్య కాంతావియోగ బాష్పములు గాగ
మాఱు నెఱుగవో సృష్టిమ ర్మముల సరణి!

విగతకాలుష్య ముదిత మా జగతి విడిచి,
కాలగతి తమ శోభ లెక్కడను దాచి,
శారదశశాంకవిశదనిశాంతములను
మంచు కన్నీళ్ళ గార్చవే మబ్బ లబల!

మోహనవసంతునకు మోదమును ఘటించు
మస్మణముగ్ధం బయిన మావి పసుపుటాకు,
హిమకుమారుని రక్తి మాయింపజేయ
డే సఖీ! కాలచపలున కేది నియతి!

సరస సాంగత్య సుఖ వికాసములకన్న
దుస్సహ వియోగభర మె మధురము సకియ!
బాధ లేక వ్యసనరుచి బోధపడదు—
చీకటులు లేక దీపిక చెలగ నట్లు.

ననుపు జాఱి జడీభావమున మునింగి,
పూలతోటలలో నున్న, పూర్ణ చంద్ర
చంద్రికలు కాయుచున్న, కాంక్షావిముక్త
హృదయము ప్రసన్నలలిత మై ముదము గనదు.

కాంక్ష నశియింపని వియోగకాలమందు
సర్వమును గాంచి భ్రమియించు సఖుల పాలి
పూలదండ యటంచును; పూలదండ
గాంచి కాలపాశం బనున్ కాంక్ష తెగిన.

విశ్వంబం దుదయించు ప్రాణి యొకటం బ్రేమించి లీలావిలా
సైశ్వర్యంబుల నందు, అందక కటా! అర్థించు ప్రాణప్రబం
ధాశ్వాసాంతమునన్ తదశ్రుజల దేయాప్యాయమున్, ప్రేమపై
విశ్వాసమ్మున గాదె కోరు సుహృదాప్తిన్ జీవి విద్యావతీ!

నష్టమైనట్టి ప్రేమఖండముల కొక్క
సుకవి యమరజీవగీతికయ చాలు,
సకియ! విశ్వాసబాష్పముల్ చాలు నాకు,
లేను వేఱొక ప్రణయవల్లీమతల్లి!

మఱువంబోకుము నెచ్చెలీ! ప్రణయరమ్యం బైన యీనాళ్ళ, నే
మఱిబో కించుక జీవితాంతమున ప్రేమన్ ప్రేమభాష్పాంజలిన్,
మఱువంబోకుము ముగ్ధరాగపరిణామవ్యక్తవిన్యాసముల్
మఱువంబోకుమియీకథన్ మఱచిపోమ్మా సర్వమున్ శాంతికై!

అని సాశ్రూక్తుల నిర్గత ప్రణయమాహాత్మ్యంబు దోపంగ ప
ల్కినయానేస్తపుకానియాననముపాల్ క్రీగన్నులన్ చూచిచూ
డని చందంబున జూచి యిట్లనియె, గూఢప్రేమలీలావినూ
తన భంగీపరిపాటి తేట్రపడ, నా తన్వంగి శాంతశ్రుతిన్.

తగు నోయీ మిత్రుడ! నె
వ్వగలన్ దురపిల్ల, ప్రేమబంధము లకటా!
తెగ వోయీ తెగ ద్రెంపినన్;
మిగులగ నిత్తురె మనంబు మిథ్యాభ్రమలన్!

దైవికం బగు సుకృతిని దక్క నవని
జతల ప్రేమోదయంబు సంగతము కాదు,
అందు నష్టలిత ప్రణయానురక్తి
చిరతపశ్శుద్ధిచే గాని దొరకబోదు.

బొంది నటించుస్త్రీణి వలపుల్ సుడియించినవేళ, నింద్రియా
ళిం దనియింప కౌతుకమలీమస మా, నట బడ్డ ధర్మపుం
బందము లీడ్చి యాడ్చి అనపత్యముఖాదికమైన భూతర
క్తిం దగు లూని ప్రేమరుచికిన్ వెలియాట లెఱుంగవో చెలీ!

విషయసుఖేచ్ఛలన్ దనియ విహ్వల మైన హృదంతరమ్ము క
ల్మష మయిపోనీక అకలంక మృదూకృతసాధనన్ మనో
విషమగతిన్ మరల్చుఁ వివేకము, తన్మయ మైన యార్ద్రిమా
నుషదశలే కృతార్థము లనున్ కవివాణి యనుంగు నెచ్చెలీ!

చైత్రుతో వచ్చు పల్లవసముదయంబు
హిమవ దాగమమున నశియించునట్లె,
పదుచుదనముతో చిగిరించు వలపు లెల్ల
కళ్ళు కెడలి కృశించును జరాక్రాంతదశల.

కడలితరగల నిలకడల్ గలవటోయి?
సంజకెంజాయపూతలు శాశ్వతములె?
భంగపరిణతి యొకట, దుర్భరతమో వి
కారము మఱొకటను, తప్పగలదె సఖుడ!

వలపుమొగ్గలు దొడిగిన వయసుటనటి
అధిక మోహన మగుట సత్యంబె కాని;
అచిరశిథిలం బగుట విధాయకము; సుస్థి
కలదె నైమిత్తికముల కస్థలనవృత్తి?

కలిసినయంతమాత్రమున కామసుమీ చెలికార! మంతరం
బుల నతుకంగ జాలిన అపూర్వపులంకెయె స్నేహమా, తద
స్ఖలిత సమస్తసాధనము జ్ఞానవిదగ్ధుల మూర్ధసూత్ర, మే
వలతినినైన ప్రేమపరిపాకము లిట్టులె యన్వయించెడిన్.

పరమ ధర్మార్థ మయిన దాంపత్యభక్తి,
స్తన్యమోహన మయిన వాత్సల్యరక్తి,
సాటి మాత్రసుందర మైన సఖ్యసక్తి,
పొందు నాదిమ మగు ప్రేమయండె ముక్తి.

వలపుల పూలసంకెలలు బంధము లేయగ గువ్వజంట, నిర్మల మగు వత్సలత్వ మెద రాగిల ఆవుల తల్లిబిడ్డ, లే
కలుషము లేని సత్ప్రణయకాంక్షలు మేళన జేయ మిత్రముల్
మెలగుదు రీ రహస్యమె సుమీ! కనిపించెడు సృష్టియందునన్.

మనసుచే, వాక్కుచేత, కర్మంబుచేత
కలుషితములు కాదగిన వీ వలపు లవని,
తపసుచే, తాల్మిచే, ధ్యానధారచేత
లీనమై యైక్య మాయ జాలినది ప్రేమ.

శాంతియు ప్రేమయున్ మధురసంబులు పేశలరాగలాలిత
స్వాంతదళీపుటంబులను అయ్యవి యస్ఖలితంబు లై మనున్,
అంతరముల్ పెనంచిన ప్రియప్రణయంబులు మాయబోవు, వి
భ్రాంతియె గాక ప్రేమ గలుపన్ విడదీయ నిమిత్తసాధ్యమే.

కామము లేని మేళన సుఖంబునగ్రాలు లతాసుమంబు లా
రామములందు నుండియు పరస్పరమున్ విడనాడ, వెట్టు లీ
ప్రేమతపఃఫలంబును లవింప తెగించితి విప్పుడే చెలీ!
ఏమిటి కీ చిరప్రణయవృంత నికృంతన పాపకర్మముల్!

నిమ్మచెట్టు లేగొమ్మ పందిళ్ళక్రింద,
పుస్తకపు పేటికలను, నా హస్తగదిత
చిత్రసూత్రమునందు వసించియున్న
దోయి! యిందాక మనప్రేమయును సఖుండ!

వీసఱవోని కాంక్ష వలపించి మదిన్ మది జేర్చినట్టి సా
వాసపుపున్నెముల్ పడయవచ్చునె స్వప్నమునందునేని ? మా
యాసముపేత మైన భ్రమ లారట బెట్ట నిటుల్ కుమారులే
కోసిన ప్రేమగర్భమునకున్ గతు లెయ్యవిపో సుహాస్యణీ!

వలపులె రహస్యములు, తద్విఫలదశలు ని
గూఢములు, తదర్థములును గోప్యములు, వి
దగ్ధుల కనుభవైకవేద్యంబు లివియె;
ఏల మాతృగర్భవిమర్శ యిపుడు సఖుడ!

కనుల నొండొరులను చూచుకొనుటకన్న,
మనసు లన్యోన్యరంజనల్ గొనుటకన్న,
కొసరి 'యేమోయి' యని పిల్చుకొనుటకన్న,
చెలుల కిలమీద నేమి కావలయు సఖుడ!

భావబంధంబుగా మణిబంధమందు
తొలుత గట్టితి వీ పట్టుతోర మీవు,
విప్పెదవె యిప్పు డనుచు చూపించి, కనుల
నశ్రువులు నిండ పలుకలే దయ్యె నామె!

కనులు వాలిచి, తేట మొగమును వంచి,
సమయ నిఃస్పృహాయై యున్న సాధ్వి నతడు,
నెమ్మి గదుర స్పృశించి, పాణిం దెమల్చి
పలుక నుంకించె నెద్దియో పలుక లేక.

అంసముల జాఱు నుత్తరీయంబు నప్పు
డవల నొత్తి, గుత్తపు కడియాల కరము
సొగసు కన్నుంగవకు నడ్డముగ పెనంచి
కొమ్మ వెన్నాత గాగ నాకొమ్మ నిలిచె.

హృదయము లగోచరములు, తన్మృదుల కఠిన
భిన్న భిన్న సంచారముల్ విశదపడని,
వేమి చెప్పంగగలమొ వాచామగోచ
రం బయిన ప్రేమ బహిరంతర వ్యవస్థ.

నిలిచిరి కొండొకవడి ని
ట్టుల నా యిరువురును పెనవడుందమి, పిదపన్
చెలియ కరంబున తోరము
వెలివటిచె నతండు మనము వెడలింప వెతన్.

చెంత లవంగవల్లికలచే కడ లల్లి, కిశోర హృద్వ్యథా
క్రాంతములైన పాదులకు కట్టెడు చల్లని నీరు వాటు కు
ల్కాంతములన్ పెరుంగు తరుణార్ద్ర తృణాంకురపాళి గిల్లి ఆ
కాంతుడు వింతయైన యొక కంకణమున్ రచియించె నింపుగన్.

నవక మెడవోని తృణకంకణమును కేల
నందుకొని యామెపయి నయనాంచలములు
మరలిచి, సకియ! మన ప్రేమ మధురలాంఛ
నం బిదియె సుమ్ము! యనుచు హస్తంబు దొడిగి—

ఈ తృణకంకణంబు భరియింపుము నీ మణిబంధమందు సం
ప్రీతిని అప్పుడప్పుడ వలపింపుల నెయ్యము జ్ఞప్తిగొన్న ప్రా
భాతికవేళ నీ ప్రణయ బాష్ప జలాంజలి నింత యిచ్చి, యే
రీతిని వాడకుండ నలరింపు, మిదే తుదివాంఛ సోదరీ!

అనుచు మొగ మావలకు ద్రిప్పి, నరుణకిరణు
డాశ మార్చినయట్లు, లా యమృతవతియు
ప్రేలి వలపుటుంగరమును వెడల దీసి
ప్రియసఖుని హస్తము నలంకరించు చనియె—

వలపు నశియించియును ప్రేమ నిలువగలద
యేని, కలనైన కలుషము గాని స్నేహ
మృదు మధు రసానుభూతిని బొందలి, మనము
నీడ లట్టుల నైక్య మందెదముగాత!

అపు డదృష్ట దేవత కర మల్ల సాచి
లలితముగ జల్లు నమృతాక్షతల విధాన
వకుళ సుకుమార తరుమతల్లికలనుండి
జలజలం బూలు రాలె నా జంటమీద.

ఆ మృదుశీలపాణి నకటా! విధిమై విడనోచి నట్టి యా
కోమలరాగసూత్రమునకున్ పరమావధి గానరామి, వీ
చీమయ మైన కాల్వ వయిచెన్ సఖు డా యమ సూచుచుండ, నే
మేమియెు పోకడత్ గనుచు నేగె న దెచ్చటికో యదృష్టమై.

పట్టుతోరంబుపై నిల్చి కట్టువడిన
చూపు లంతంతకును సాంధ్యశోభ లట్లు
వెనుదిరుగ, నొండొరుల జూచుకొనుచు వారు
నేగి రల్ల నల్లన దమ యిండ్లు సేర.

కడిగిన మృగమదపాత్రిక
విడువని పరిమళముపగిది, విధినియమములన్
విడబడియును వారల పెం
పుడు మైత్రీప్రేమబంధములు తెగ వవురా!

సమాప్తము

OSA

ಸಂ ೨೨೨ ಸಂ ೨೨೩

೧೨೮

ప్రతాయన్తాం వాచో నిమిత వివిధార్థామృతరసాః
న సాదఃకర్తవ్యః కవిభి రనవద్యే స్వవిషయే
పరస్వాదానేచ్ఛా విరతమనసో వస్తు సుకవేః
సరస్వత్యే వైషా ఘటయతి యథేష్టం భగవతీ.

కప్పకవుల

పిడికిట నొదిగెడు నడుమును
సడలని యొడ్డాణమును పసపు కంఠమునం
దిడికొని, వాఁకెడు కుచ్చెల
లడుగులపై తెరలి త్రొక్కులాడుచునుండన్.

ఒక శుక్రవారమున, క
న్యక యోర్తుక యింటివెనుక నవకమ్ముల తో
టకు చేరవచ్చె కౌతుక
చకితం బగు మనసుతోడ సంభ్రమమతియై.

మాపుల నీరు గట్టకయ మానిన చెట్లకు శిష్య డొక్కరుం
డోపికతోడ దీర్ఘికల నూఱుజలంబులు పోయుచుండె, నా
దాపలి మల్లెపందిలి కతంబున నొండొరు జూడరైరి వా;
రాపె సమీపమందు పురు గైనను లే దదియేమి చోద్యమో!

పెండ్లియా డైన యా పదియేండ్లపడుచు
అవయవ వికాస శోభల నంతకంటె
కొంచె మెదిగిన యట్లు కాన్పించు నవుర!
యీడు రాని బిడ్డల యంద మెంత వింత!

చెవులకమ్మలు పెట్టని చెలువు కొంత,
ముక్కుపుడకలు తీసిన బోసి కొంత
చిన్నబోయిన యా కన్నె వన్నెకొంత,
జాఱుముడితోడ వింత సింగార మొలికె.

ప్రియ మనికొని యా సుకుమా
రి యుల్లిపొరవంటి యుత్తరీయపుపయట్ట
నయముగ పొదివిన లేఖను
కయికొని, విప్పం దొడంగె కడల నరయుచున్.

కడిగిన కాటుక రేకల
రెండుపులతో చూపు మెఱుగు లొలికించుచు నా
పదుచుంజిన్నది కళవళ
పదు నెడ నెడ లేఖ విప్పు పరవశమతియై.

విప్పు తడబడుకరముల, విప్పి రెప్ప
లల్ల వాలిచి యరయు, బిట్టడరి నట్లు
కన్నులెత్తి దిక్కులు సూచు, గడియకొక య
వస్థగా బిక్కవోయి యా బాల యపుడు.

పలుచని యాపె చెక్కుల లవంగపు మొగ్గలు వోలె చెమ్మటల్
మొలిచె, కనుంబొమ ల్విరిగిపోయి యొకానొకవింతభావ ని
ర్దళనము పట్టియిచ్చెను, కరంబుల లేఖయు జాఱి జాఱి ము
గల బడె మూఁడుమార్లకట! కన్నియచిన్నెలు చెప్పలే మికన్.

కడలు తిలకించు, ముడిచిన కమ్మ మఱల
విప్ప నుంకించు, తడియైన ప్రేళ్ళ నల్ల
పయ్యెద చెఱంగుతో నొత్తు బాల యపుడు;
భ్రాంతి నేమియు దోచక; యింతలోన.

అమ్మాయీ! యను పిలు పొక
డ మ్ముగుదకు జెవులబడియె, నంతట నాందో
ళమ్మున నటు నిటు గను; చీ
కమ్మను నే నెందు దాచగల నని భీతిన్.

సుంత యోజించి, యొకమల్లెచెంత దాని
నిసుకలో మాటి గుర్తుగా నిడుదు ననుచు
త్రుంచబోయి పూవుల కెమ్మ త్రుంచ లేక
వంచి యొక చిహ్నమచట నేర్పఱచికొనుచు;

అలలకోనేట నరుగు రాయంచ లీల
ఆ మృదూద్యానమున మందయాన యగుచు
పోయె నాకన్నె, చేదుడు నూయి పొంత
పచ్చి పసపు నూఱెడి తల్లిపజ్జ కంత.

జాము ప్రొద్దెక్కె, నింకను జాగుచేసె
దేటికే? కన్నతల్లి! ని న్నెవరు పిలిచి
రింతలోన? తలంకెద నింట నున్న
మంచి నూనెను పాత్రలో వంచి తెమ్ము.

అని పలుకు తల్లిమాటల నాలకించి
బెదరుచూపుల నిలుకడల్ కుదురుపఱచి
నూనె గొనివచ్చె నాకన్య, తోన వారు
తీవ బచ్చలి యల్లు పందిలికి జనిరి.

అచటి కందిచాపుల బిడ్డలట్లు పెంప
పెరిగి కొమ్మలు సాగి పుష్పించి నట్టి
చద్ర కాంతపు మొక్కల చాళ్ళ గలవు:
అట్టి శోభ లేదు మఱెందు చుట్టుపట్ల.

అది యొక చిన్న పల్లె, మన మచ్చట జూచిన కన్నె యొక్క ప్రా
జదువులవారిబిడ్డ; కుడిచాయన తాళదళీ కుటీరముల్
కదియక దూర దూరములుగా గల, వందుల నెల్ల నందమై
పొదలుచునుండు నాముగుదపుట్టినయిల్లును తూరుపుంగడన్.

ఆ గృహలక్ష్మి పైట కరకంచు చెఱంగున నింపు లే
దీగెలపూల పోకడల తిన్ననయైన యనంటిచాలు, లీ
లాగతి సాగు కంతరళం బగు ముత్తెపుదండ నాగ అం
దేగెడి నొక్క క్రొంబొడుపుఁజిఱును పచ్చనిగట్ల రాయుచున్.

నిగనిగ లెగయు కన్నెచిగుళ్ల గుత్తుల
నీడ లారెడు చిఱు నిమ్మచెట్లు,
పురి విచ్చినట్లు చిమ్ముల కొమ్మపందిళ్లు
సాచు కుమార రసాలతరులు,

చువ్వల క్రొదిగి మంజుల గుచ్ఛముల వ్రేలు
మొలక ప్రాయపు పాల పోకచాళ్లు,
కడలెల వాసనల్ సుడియంగ విరిలెడి
పూగొమ్మ లూగు పున్నాగమొక్క,

లందు నందును పెరిగి, ఆ యందమైన
బ్రాహ్మణుల యింటితోటకు వన్నెబెట్టు,
వెదురులును గున్నగోరంట పొదలు బలిసి
చొఱ నలవి గాని కంచెగా జెరసియుండ.

పోకలను కౌగిలించు తాంబూలలతలు,
పందిరుల నెక్కు లే ద్రాక్ష వల్లికలును,
పచ్చ చేమంతి మఱులును, బంతిపూల
కుదురులును కొన్ని కలపు కన్నదరజేయ.

మవ్వ మలవోని మధ్యాహ్న మల్లికలును,
నవక మొలయు కాశీ రత్న లవలికలును
తులసితోటకు నావల నిలిపినట్టి
యలవలకు నల్లియుండె నా యనటితోట.

దక్షిణపు దిక్కునందున దట్టమైన
వ్రాటియాకుల గట్టిన దడులు గలవు;
ఆవ లీవల వార లన్యోన్య మరయ
వెరవు గల దా సమీపాన తిరుగునపుడు.

కెలకులందు లనాసమొక్కలు పెరుంగ,
కాలు నిసుకల కెంకాయ పాలవంటి
నీ శ్మైగయునట్టి దొరువు సన్నిధికిబోవు
దొడ్డిగుమ్మంబునుండి యా త్రోవబట్టి-

పదముల నందియల్మోరయ పాయలు పాయలు పోవు పెన్నెరుల్
వదనము నడ్డగింప కమలా! కమలా! యను చొక్కయాపుచి
న్నది యపుడందు వచ్చి కెలనన్ కలయన్తిలకించెగాని; యా
ముదితకు గానరాదు మనముద్దులకన్నియ లోని కేగుటన్.

అటునిటుజూచి చూచి, కమలా! కమలా! యని పిల్చిపిల్చి యె
చ్చట నెవరున్ కనంబడమి చాన గిరుక్కున మళ్లియేగె, వా
కిట నెదు శైన శిష్య తిలకింపకయే, తన కేలుదోయితో
కుటిలశిరోజపాళి సిగకున్ మెలయించుచు నల్ల నల్లనన్.

మాధవుడింట బుట్టిన కుమారుడువోలె మెలంగుచుండుటన్
సోదరి యట్లు లా కమలయున్ మెలగున్ చిరకాల మిట్టులే
భేదము లేక యుండ నడిపెన్ విధి వారలమైత్రి పూర్వపు
ణ్యోదయముల్ సుమీ! ప్రణయయోగ్యములైననిమిత్తబంధముల్.

తలలోని నాల్కవలె నిం
తల యంతల వారి కెల్ల తమవాడై
షుల్యలలోన మాధవుడు చను
వుల కలవడె; వయసు పూచి పొంపిరివోవన్.

కమలను పిలువ బంచిన కన్నతండ్రి
యానతి గృహాంతరంబున కరుగు నతడు,
మధ్య చావడిలో నెక మందసంబు
దరి కదలుచున్న ధవళపత్రమును జూచి.

దరియగా బోయి, యందు ముత్యాల మూట
గట్టినట్టుల మోహనాక్షరము లుండ
వంగి చేసేత బట్టి, తరంగితాంత
రంగుడగుచు బంధుర భావరక్తి సొగసి—

"ప్రియములో అప్రియస్ములో, భరించి భరింపగరాని వీమనో
నియమము" లంచు నెయ్యదివొనెమ్మదిలో తలపోయునంత,కం
దియ లొరయం గుమారిక విదీర్ణకలాప కచాళితోడ వ
చ్చి యొడిసిపట్టి లాగికొని చేతుల జిక్కిన శ్వేతపత్రమున్.

గురుకుమారి తీసికొనిన పత్రము మాధ
వుని నలంతివింత మునుగ జేయ
చిక్కవాటి జాజు చికుర జాలముతోడ
నున్న యామె చాయ నూర జూచి.

ఆ లీలావతి యాస్య మప్పు డొక తీరై కానుపింపన్, ప్రకం
పాలోలాలసు డయ్యె మాధవుడు, కన్యారత్నమున్ వానిక
ల్లోలం బింత యెఱింగి యిట్లనియె, వాలుంజూపు సారింపులన్
రాలన్‌చక్కదనాలనవ్వ సుకుమారంబైన మంద్ర శ్రుతిన్.

వాదులు పెంచుకొన్నయల భారవిపద్యము నన్వయించితో
యీ ! దశమీప్రభాతమున నే నొకదానిమయంటు తెచ్చి నీ
పాదులపొంత నాటితిని, పాపము శారద యిచ్చినట్టి యం
చేదియొ చెప్పబోయి భ్రమియించి మెడన్ తడవంగడంగుచున్.

'అయ్యో' యొడ్డాణమనుచు నాయబల యరిగె
జలము లొత్తిన పైటకొంగులు నడాడ,
శిష్యుడును వింత వింతలు చెనయ చెదరు
ఎడద నింకొక చోద్యంబు సుడియజేయ-

చనియె నతడును వెనువెంట సంభ్రమమున
కన్నెయడుగుల సొగ సైన తెన్ను బట్టి;
ఇరువురును చేరబోయిరి యించుకంత
ముందు వెనుకగ బచ్చలి మూలపాదు.

తల్లితీవియ కెడలి క్రిందకును జాటి
యేకతమ నూగు నెక లవలీకుమారి
యఱుత బడ్డ బంగరుత్రాళ్ళ యురివిధాన
మీఱు నొడ్డాణ మగపడె వారి కచట.

ఇటులా బాలలతామతల్లి మెడలో నింపారి యొడ్డాణ మ
చ్చట గాన్పించిన నా కుమారియు విలాసమ్మైన కెమోవి చెం
గట వ్రేలూని యొకింత నిల్చి తుది నాగన్ లేనిరాగాన ము
చ్చటగా దానినితాకి కాంచె నెరు లెంచన్ లేనిచేతఃస్పృహన్.

ఏమియును పల్క కంత నాలేమ నగను
తీయగాబోయి కుతుక్కాన తీయలేక,
మాధవుని మోము గని బ్రతిమాలుకొనియె
తెలియ వొక్కొకతటి తీపు తెఱగు లిలను!

మొగలిపూవులలో తేనె మొలవబోదు,
కర్ణికారమునకు లేదు కమ్మదనము,
శశి నిశీథిప్రియుడు, శోషణకరుండు
తరణి, యొకొక్కక కళ కొక్క స్థాయి కలదు.

నీరదకుమారు లెడలరు నెత్తములను,
తిమిర దోషము గుహల బంధింపబడెడు,
మధురఫలములు తినదు కుమార హరిణి,
ఒగరుచిగురులు కోయిల యోగిరంబు.

ఏ మృదుముగ్ధభావ ముదయించెనో యీ సుకుమార డెందమం
దా మెయి చెప్పలేము నయనాంచలముల్ చెమరింప జూచి యిం
కేమిటి కాలసించ నని యెంచుచు శిష్యుడు సొమ్ము దీసి క
న్యామణిచేతి కిచ్చె వినయమ్మును మాలిమియుం బెనంగొనన్.

అపుడు కిలకిల లాడుచు నగ్రశాఖ
నుండి దోరగా పండిన పండు కొఱకి,
మొలక కెంపులవంటి గింజలను రాల్చె
చిన్నిదానిమ్మచెట్టుపై చిలుక యొకటి.

అది గని వార లిర్వ్వురును ఆ తరుమూలము డాయ నేగి; ర
య్యదనునెఱింగి క్రెవ్వున నొయారపుకూజితము ల్వెలార్చుచా
కొదమశుకంబు వోయె నదిగో! యని వ్రేలటులెత్తిచూపుచుం
కదలక నిల్చియుండె కడకన్నుల కండెడు దాక కన్నెయున్.

మాధవుడు పండు గోసెడు మనసుతోడ
వృక్షు మెక్క బోవుచు నుండె, నింతలోనె
తోటదడికి నవ్వలనుండి తొంగి చూచి
'అదిగొ కమల' యటం చొక యాడుబిడ్డ–

పొరుగుగృహంబు నుత్తరపుమోసల నుండి యెలుంగునెత్తి చే
జఱచుచు, రమ్ము రమ్మని వెసం బిలువంగ దొడంగె,నయ్యెడన్
పరవశమై శుకంబు చనుమార్గము చూచుచు నున్నకన్నెయున్
సరసపు కన్నులన్ బిలుపు చాయలకున్ మఱలించియింపుగన్.

అక్కయ్య వచ్చెనంచును
చక్కని చే యెత్తి పిలుచు సకియను గని తా
గ్రక్కున బరువెత్తెను చెలి;
యక్కున నొడ్డాణ మింపు లాడుచు నుండన్.

ఇటు లామె వెడలిపోవన్
త్రుటితారుణ బీజ మయిన ముదురు ఫలంబున్,
తటుకున కోసుక చనె నం
తట శిష్యుడు గురుకుటీరతలమును డాయన్.

కమల యట్లు తాతగారి యింటికి పరు
వెత్తి పోయి మేనయత్త నరసె
గాని, మనసు కుదట గనమి నెప్పటి యట్లు
లామె దరియ బోక యవల నిలిచె.

పంచువంటి కుంకుమబొట్టు నింపుకొనిన
వదనమున లేతనవ్వు దోపంగ నామె,
చేర రమ్మని దరికి తీసికొని కేల
బాలచెక్కిళ్లు దువ్వుచు తేల జూచి-

ఎంత యాలసించితే తలంటునకయి ?
నాన్న యింటిలోన నున్నవాడె !
అనుచు నీళ్ళు గాఱు నాకన్నె దూముడి
విడిచి, పైట లాగి తుడువ దొడగె.

అపుడు కమలను పిలిచిన యనుగుచెలియ
వడివడిగ నేగుదెంచి యాబిడను చూచి
ఎక్కడికి పోయినావో ? మీ యింటి కేగి
పిలిచి పిలిచి వచ్చితి నమ్మ ! యెలుగు రాయ.

మేము గోరంట తోటలో మెలగుచుండు,
మీవు వచ్చిన రమ్మని యింపు లొలుక
పలికి, తనకయి వాకిట నిలచి యున్న
యీడు కన్నెలతో జోడు కూడి పోయె.

చెలియ పలుకుల కేమియున్ చెప్పలేదు,
మేనయత్తను మొగ మెత్తి కానలేదు,
ఒకపెడకు మోము త్రిప్పి, వాలికలు చిలుకు
కళుకు కడకన్నులను వాల్చి కన్నె నిలిచె.

పొత్తు కుదురని భావముల్ క్రొత్త క్రొత్త
మనసు రాపిళ్ళ కెడ మీయ, వెనుక లేని
రొక యపూర్వ శోభన రీతి నున్న కమల
చుబుకమును బట్టికొని నను జూడు మనుచు—

ఆయమ బాలికా వదనమందున చూపులు నిల్పి దృష్టిదో
పాయిత బుద్ధిమై మెటికె లల్లన దీర్చుచు, క్రిందిపెప్పలన్
బోయు నలంతిచెమ్మటలు వోదుడిచెన్, చెలి జాఱు పెన్నెరుల్
పాయక కాలసర్పము నెపాన నిజాంసములన్ పెనంగొనన్.

కమల మొగమ్మునందు కసికాటులు వడ్డ మనోవికారముల్
విమలముగా కనంబడె నవీనభరాలస మైన చూపులన్;
బొమలరొయ్యారముల్ ప్రణయపుం దొలిచిక్కులసళ్ళ వెట్టె, చి
హ్నములకుచిహ్నమై చెలువయందమెచెప్పకచెప్పెనంతయున్.

ప్రాణముకంటె నెక్కు డనురాగముతో తిలకించి పెంచు వి
న్నాణపు మోహపుత్రికతనన్ చెలికింగడుగూర్చు పూర్ణ, యొ
డ్డాణపు జిన్నదాని వికటం బగు తీరుతలంచి, కుంతల
శ్రేణి తెమల్చు చెద్దియొ వచింపగ బోవుచు నుండె నంతలో.

కమలా! యంచును కేక వేయు జననీకంఠస్వరం బాలకిం
చి మొగం బోరగ జేసి చూచె చెలి యాసీమంతినిన్ చద్దియ
న్నముపేళ్లైన నెఱుంగ వైతివికదే నాతల్లి పొమ్మంచు నా
యమయుం బంపె గుమారితీరులకు డోలాందోళయై పిమటన్.

కొడుకు ప్రవాసియై చదువుకోసము పోయెను, మున్ననెన్నడు
న్విడిచి యెఱుంగ రీ యనుగుబిడ్డ లొకళ్లొకరిన్, కుమారు డీ
బిడకు లిఖించు నుత్తరపు వృత్తము లైన నెఱుంగ రావు, నా
మెడకు దవిల్చినారు బలిమిన్ తలితండ్రులు వీరి బంధమున్.

చిలుకయు గోరువంక బలె జిన్నతనంబుననుండి యాటపా
టల నెక యై మెలంగిరి, విడంబడి పోవుచు నీదుభార మీ
చెలియనియొప్పగించివిడిచెన్సుతు డక్కట! దైవసూత్రముల్
తెలియవు, పెద్దవా రనుమతించుట మంగళ మంచుతోచెడిన్.

ఇన్నిదినాల నుండి చలియింపని ఆజననాప్తమైత్రి నీ
చిన్నది చిన్నవాడును విచిత్రపుసైక్యము, పెంచికొన్నవా
రెన్న పరస్పరంబు గ్రహియించిన యట్టుల గోచరింప, దీ
కన్నియ కాకుమారునకు కాగల కార్యము లెవ్వియో! యికన్!

అను చేమో తలపోతల
మునుగుచు పూర్ణయును కలత బోవుచు నుండన్;
చనె నా బ్రాహ్మణ వాటిక
ననుదిన గృహదేవతార్చ నాతిథ్యంబుల్.

కడ వెత్త స్రొద్దు గానం
బడని దినా లొదవనున్న బహుళాశ్వయుజం
బెడలిన శారద యగుటను;
కడల ప్రదోషంబు లలమె కడువేగమునన్.

వయసున పిన్న యయ్య, గుణవత్కులపుణ్యవతీవిభూషణం
బయి చెలువారు పూర్ణమయు, నా దివసంబున నింట భోజనా
లయిన యనంతరంబు పరమాదరు లౌ కమలాకుమారికా
ప్రియజనులన్ గనుంగొనగ వేగమె యేగెను వారియింటికిన్.

అచట నొకకొంతవఱకు ననోన్యకుశల
భాషణంబులు జరిగిన పయిన, యామె
చేత పుస్తకమును పూని చెంత నున్న
కన్నియను జూచి నవ్వి దగ్గరకు బిలిచి.

తాను గూర్చున్న ఖర్జూరదళ సుఖాస
నమున కూర్చుండ బెట్టికొంచు ముద మొలయ,
చక్కనివి పది పద్యాలు చదువు మనియె;
కమల యంత కోకిలవంటి కంఠ మెత్తి.

అజవిలాపము

బాష్పపరిపీడ నెలుఁగు రాల్పడగ నవిసి
యజుడు విలపించె సహజధైర్యమును బాసి,
తప్త మయిన లోహమును మార్దవము నంద :
క్షితి శరీరధారుల నింక జెప్పనేల !

పూలదండ దేహముమీద వ్రాలి యట్టె
ప్రాణములు తీయజాలిన దక్కటకట!
తెగి వధింప దలంచిన జగతియందు
వనజగర్భున కేది సాధనము కాదు?

అకట! మృదువస్తువును తెగటార్చ యముడు
మృదు వయిన సాధనంబునే వెదక బోలు;
కలదు పూర్వనిదర్శన మిలను నలిని
చెడి కృశించుట హిమకణ సేచనమున.

చంపగలదేని యీ పుష్పసరము సకియ
నెద ధరించిన నన్ వధియింప దేల?
విషమె యమృతం బగును నొకవేళ, నమృత
మే విష మగు మఱొకవేళ నీశ్వరేచ్ఛ!

నా మహాభాగ్య విలయంబునకు విరించి
వెదకి యీ మాయపిఱుగు గల్పింప నోపు!
లేకయున్న కొమ్మలపైన ప్రాకు లతను
త్రుంచి మూలవృక్షము పడద్రోయ దెట్లు?

అనుచు మంజుల మంజుల మయిన కంఠ
మంత కంతకు భరమున నణగిపోవ,
అతి కరుణ మైన యజ విలాపాశ్రుగీతి
చదివె కన్నియ ప్రణయ విషాదరుతుల.

హృదయపదమ్ము వెన్న నెనరించి ద్రవింపగ జేయు నామె గ
ద్గదరుతి యార్ద్ర ఖేద నిశితం బగు శోషణ భావ మీనగా;
చదివినయంత సేపును విషాదముతోడుత గంటినీళ్ళు ప
య్యెదకొనన‌ద్దుకొంచువినియెన్ నయనమ్ములు వాల్చిపూర్ణయున్.

పండితబాల యా కమల భావము విస్ఫుటమూ విధాన పూ
దండలు ఓలె కూర్చిన సుతారపు పద్యములన్ పఠింప; రే
యెండ యలంతికోతల లయింపులు కాంచెడుచంద్ర కాంతపుం
ఖండము లట్టు లయ్యె ననుకంపమెయిన్ వినువారిచిత్తముల్.

కమల చదివెడు నజవిలాపము ముగించు
వఱకు తాళంగలే కైరి వరుసతీర్చి
చుట్టుప్రక్కల నచట కూర్చున్నవారు;
అప్పుడు వసంతశాస్త్రి యా శాంత మరసి;

కన్నతల్లీ! ప్రదోష మాసన్న మయ్యె,
పఠనయోగ్యము గా దింక స్వస్తి చెప్పు
మనుచు పలికి, శిష్యులతోడ నాలయంబు
నిర్గమించె సంధ్యార్చనానియతి నంత.

కమలకడకంటిరేకలు కంది నటి
యామె మనసు వెలార్చు టాస్యమున నెఱిగి,
పిన్నతీవచెల్లెండ్ల చూపింతు గాక
ర మ్మనుచు పిలిచికొని పూర్ణమయు నేగె.

కమలయు పూర్ణయున్ వరుసగా నెకకొంత చరించి రాప్రదో
షమున ననంటితోట, సరసం బగు చిత్తములేమి అందచం
దములకు పేరుపిల్పులకు తావల మైన లతా కుమార బృం
దములను చూపదయ్యె కలతల్ కబళింప వసంతపుత్రియున్.

కన్నియమోమునన్ కటువుగానుదయించెడు చిన్నె లెల్ల ము
న్నెన్నడు చూచియుండమి కొకింతతలంకుచు, ఆ కుమారి లో
నున్న రహస్యభావ మరయుం దలపూని వచించె నిట్టు లా
సన్నుతి పూర్ణ పూర్ణ కడు సన్ననియెల్గున భిన్నచిత్తయై.

మొగ మిటు చిన్నబుచ్చికొని మూసినముచ్చటతోడ నేటికే
పొగిలెదు చిన్నదాన! యెడమల్ విధియించినపుత్రు చెయ్వులన్
తెగియెడు నామనంబు కడతేఱగ నీయవు క్రొత్తక్రొత్తలై
యగపడు నీవికారములు నక్కట! యుమ్మలికంబె తార్చుచున్.

కొడుకుల కూతులన్ గనుటకున్ పువుపూజలు సేయనైతి, నే
ర్పడియెడు దుర్గతుల్ గడువరా దని కానగరాని వేదనన్
నుడివడి స్రుక్కు పాడుమనసున్ బిగబట్టితి నించు కంత, నా
కడుపుకొ అంతతీర్చుకొనగా మిము జూపె నటంచు బాలరో!

పుట్టితిరి కన్నతల్లుల పుణ్యలతిక
లోలి గాంచిన ముక్తాఫలా లనంగ,
కట్టితిరి నాదుమనసు కాంక్షాకలాప
పాశముల ముద్దుముచ్చటల్ వలవ జూపి.

పెంచిన యట్టిమోహము తపింపగ జేయగ నింతచేటు బా
ధించెద గాక నిన్ను గలదే! గతి యెందును దత్తకాంతకున్
వంచన జేసినట్టి భగవంతుని వ్రాతకు సోలి యేమి కా
వించిననేని శాంతి కనిపించదువో! కమలా! యెడందకున్.

చదువుల సరస్వతివి నీవు, శారదా వి
కాస వర్చస్వి యాతడు, కనుల చంద
మామ లై మాపరాని చుమ్మలకు నేల
పాలు జేసితి రీ మందభాగ్యురాలి!

దూరభూముల నున్న ముద్దులకుమారు
చూడజాలని కొఱత నిన్ జూచి తీర్చు
కొనగ వచ్చితి నమ్మ యో కనకగాత్రి!
ఏల మన సిచ్చి మాటాడ జాల వీవు.

కళకళలాడు నీ నగుమొగం బొకతీ రయి తోచు, నందముల్
నలగని యిన్నినాళ్ళ కమలం బిది కాదు గదమ్మ తల్లి! ఆ
కులపడి యేల దాచె దిదిగో! మిము ప్రాణముబోలెజూచుకొం
చలరు త్వదేకవత్సల, భయంపడ నేటికొ నాకు చెప్పగన్.

అని దత్తప్రేమామృత
యును, కోమలపుష్ప హృదయయును, నగు నా పా
వనచరిత పలుకు పలుకులు
వినుచుండె కుమారి భయము వినయము దోపన్.

తేటలు తగ్గి నిగ్గువెలితిన్ తొలకాలెడు బాలమోమునన్
పాటిలె జంకు లప్పు డవి పాయగ నక్కున జేర్చెబూర్ణ, యా
రాటము లెంతయెంతమధురంబులొ యిర్వుర నిండుకన్నులన్
కాటుకముత్యముల్ గురిసె గండతలంబులచాఱ లేర్పడన్.

పరమపావనియును అనపత్య యైన
బ్రాహ్మణీమణి యొ ర్తు; పావనకులీన
వికచగుణపూత యైన కన్యక యొకర్తు;
నిలిచియుండి రా కదళీవనీతలాన.

ఆ యమ్మయు నా కన్నెయు
నాయెడ నొక్కింత యుండి రాందోళితలై,
ఆ యోషామణి మోమున
కై యోరగ శిరసు నెత్తి కమలయును తుదిన్.

నల్లని సోగకన్నుల కొనల్ ప్రియబాంధవిమోద వ్రాల నా
పల్లవపాణి హస్తముల వాడిన తామరతూడువోలె శో
షిల్లి పడెన్ కుమారి, ఒక చెంపకు ముద్దుమొగంబు వ్రేలగా
తెల్లని లేతచెక్కిళులు తేటలు వో చెమరించుచుండగన్.

అట్లు సొమ్మసిలిన యనుగు కన్నియమోద
సుప్రసన్నుడై విశుద్ధపవను
డల్లనల్ల నొదిగి చల్లగా విసరి వే
సటల సడల నడచె సండె లలమ.

వెన్నెలల స్వస్థపడు కల్వపిల్లపగిది,
గీతి వడదేఱు పాప రా కూతుభాతి,
స్వాతి వాకట్లు విడు శుక్తిబాలలీల,
గాలిచే శోష బాసె నా కన్నె యపుడు.

పలువరుస మల్లెమొగ్గలు బయలుపడగ
పండుటధరంబు కదలించి పలుకబోయి
అనుగు మేనత్త కవుగిలి నల్లన విడి
పించుకొనుచు పూవులరెమ్మ పంచ కరిగె.

బాల యచ్చటి యిసుక నావలకు నెట్టి
యుదయమున దాచిపెట్టిన యుత్తరమును
తీసికొని వచ్చె; వింతయొద్దికలు పెనగు
మనసుతో పూర్ణ యది యెల్ల కనుచునుండె.

తెచ్చిన యుత్తరంబు విడదీయుచు చిట్లినవ్వు చెక్కులం
దచ్చువడంగ, విస్మయము నండెడి డెందముతోడ పూర్ణ మో
మచ్చుగచూచె బాలిక యొయారపుసిగ్గులచిత్తవృత్తు లం
దిచ్చెడు నేత్రముల్ మఱుల నించుక వెక్కుకులాగుచుండగన్.

ఆ దయామధురాత్మతో ననియె నిట్లు—
అత్తరో! అనిమిత్తపు వ్యథల కేను
పాలయితి నేడు, మిమ్మును పాలుచేసి
నాను ఋమియింపు మెంత విహీనమతినొ!

చినుకులకు వేచు చాతక శ్రీకుమారి
మెఱయు మెఱుపుల తెఱగు లే మెఱుగ గలదు?
వానకారును మరిగిన వనమయూరి
కార్తికజ్యోత్స్నలకు నెట్లు కాంక్షనేయు?
పూలు కోయ బోయిన ఋషి బాలకుండు
మంచి రతనాలసరులు పంపించు ననుచు
ఎదురు సూచెడు ముగ్ధ యూహింపగలదె?
నైజబంధము లట్టె మానసము విడునె?

అత్తా! మీ సుకుమారు డంపిన రహస్యమైన యీలేఖ నా చిత్తం బాకులపెట్టి పెక్కువగలన్ చెండాడె, క్రొంగ్రొత్తలై పొత్తుల్ పోవని భిన్నభావములు తెంపుల్ వెట్టి కోడాడ నా వృత్తం బిట్టుల వింతవంతవెతలన్ బింబించె చేతోహరిన్.

వినిపించెద వినుమని తన
మనసున నుత్కంఠ వెలికి మసలగ నీ, కా
కనకాంగి చదివె నీ గతి
ననుగుసఖుని లేఖ తరువు లాయమ వినగన్.

ప్రణయలేఖ

విడువక రేల్బవల్ మునుకు వెట్టెడు కట్టిడి బాష్పధారలం
తడిసినపాన్పుపై బడి, వితాకున లేచి, గవాక్షమందు మో
మిడికొని, వ్రాలు నాశలపయిన్ నయనమ్ములుపెట్టి; వీడు పూ
దొడిమలబాంధవంబరయుతొయ్యలియెవ్వతొధన్యయయ్యెడి.

ధవళచంద్రికల్ శుభ్రవస్త్రములు గాగ
నిర్మల నభంబు విప్పు పెన్నెరులు గాగ
గతరజో మలినంబు లై కడలు, కమల!
దర్శనార్హము లయ్యె స్నాతకుల యట్లు.

సంజ గైసేసికొనిన పూసరమునందు
దళము లెడరాల నిలుచు వృంతములదండ
కన్నె కంఠము విడలేదు; కాలనియతి
విడిచియును తన సగము లయ్యెడనె యుంచి.

లే దమలపాకు పాత్ర బాలిక రచింప
ఆకు నాకున మొలుచు ముత్యాల నెకడు
నింపుచున్నాడు దాని, కన్నియరో! త్రాగు
దురో! తుది నెలుక బోసికొందురో వనాన!

వలుద జడపాయల ముసుంగువడిన పువ్వు
పగిది, పలుకని కోకిలబాల భాతి,
భావ మీయని యెలగువ్వపడతి నేమి
సేయగలవాడొ? ఆచెలి చెలిమికాడు!

ఆప్తులకుగాని, తియ్యని యభిమతములు
పొదలలో పూచి జీర్ణించు పూలు సుమ్ము!
గరళ మపరంజి గిన్నెలో తెటిచియుంచి
యెట్టు లనపాయ మనుచు నూహింత్రొ! చెలియ!

ప్రియముతో పెంచికొన్న తీవియలు కొన్ని
విషలత లటంచు తోచినన్ పెరికివైతో ?
పూలు పూయవో ? పరిమళంబులను విడవో ?
చూడ సుందరములు కావో ? సొగసులాడి !

వలపులు పొంగగా పొడుపు వాకలలోని జలంబు వోసి, మి
త్రులగతి బెంచికొన్న చిగురుం బువుగొమ్మల నెల్ల డాసి యో
చెలువలచందమామరో! వచింపుము నా ప్రణయంపుటొప్పగిం
తలను ప్రవాసవాసములు దారుణదైవికపాత్రము ల్గదా !

నీవు మొదలిడినట్టి వన్నియల కృతిని
క్రింది పద్యాల నుపసంహరింపు మబల !
ఉదయ మెంత మోహనమైన, వదలదా ప్ర
దోషకబళన మవసానశేషదశను.

కృతి

మృదుమృణాల డోలిక నూగు కొదమ యంచ
నాచు కంఠాన నురివడ నవయు కరణి;
పూవులకు బోయి మము వీడి పోయినావె
పున్నెముల కల్పవల్లి! మా కన్న తల్లి!

నొసల గుంకుమ బెట్టి పసు పిచ్చి మాయింటి
పేరంటమున కని పిలిచినావో !
పచ్చని పసినిమ్మపండ్లు గంపలబోసి
'ఇస్తి వాయన' మని యిచ్చినావో !

తులసికి నిత్యపూజలు పూలతో జేసి
వలయు నుద్యాపనల్ సలిపినావో!
ఈడైన మగనితో గూడి మా నట్టింట
కుడిచి పండుగ ముద్దు నడిపినావో!

ప్రొద్దు ప్రొద్దున నుదయించి ముద్దుమొలక!
సంజకే వాడిపోతి వాశ్చర్యముగను!
ఎంత నిర్దయుడో భగవంతు డకట!
మోడులను వీడి మొక్కల జూడ వెదకు!

ఒక చనుబాలు ద్రావి, మటియొక్కస్తనంబున కాసజేయు బా
లిక నకటా! దయాలవము లేక యెటుల్ విడదీసినాడ? వే
టికి మెటిపించినావో యపుడే మటి యేటికి దాచినావో? యూ
రక ఘటియింతువే కడుపు అంపపుకోతలు కష్టదైవమా!

శాంతి

చాలునుచాలు నీ ప్రణయజాతవిషాదము మోయ మూడుప
ద్యాలు సఖీమణీ! స్పృహణ కందని యాతడిగుడ్డి కోత లీ
లాలిత శోకపాతము లిలన్ రతమైన విషాద మెందు బో
జాలదు ప్రేమతర్పణలు సల్పెడు బాష్పపుటంబు లుండగన్.

కుమార.

అక్షరాక్షర స్ఫుటముగ నబల చదివె
మాట డగ్గుత్తిక బడన్ కుమారలేఖ;
శాంతి చెదర నేమియును తోచని విచేష్ట
పూర్ణయును వెలవెలబోవ ప్రొద్దుగ్రుంకె.

అణచిన నణగక తాపో
ల్బణ మగు మదితోడ నపుడు బాలిక నా యం
గణమున విడిపించి చనెన్
గుణవ న్మణి పూర్ణ మదిని కొడుకు స్ఫురించన్.

ఆశ్వయుజ కృష్ణపుద్వితీయ యగుట నాడు,
స్నానమాడిన కన్యకాజాల మెల్ల
రాత్రి భోజనాల్ సలిపి గోరంటరసము
పాణితలముల కైసేసి పవ్వళించె.

గొడ్డురాలైన విధికయి కుతిలపడుచు
నొక కుమారు బ్రేమించిన యోగ్యచరిత
పూర్ణ యా రేయి కన్నులు మూయలేక
కడపె వేగింపరాని వెక్కసపు వెతల.

అపుడు విన నయ్యె మేల్కని నట్టి యిరుగు
పొరుగు తద్దివేరంటాండ్ర "ముదురు లేత"
లనెడు గోరంటముచ్చట్లె యన్నియెడల;
లేవు లేవు బాల్యమునాటి లీల లెందు!

అఱుగ దంచిన సన్నబియ్యంబు వండి,
పొట్లకాయలు నేతిపోపుల నమర్చి,
పేఱుబెట్టిన మీగడ పెరుగుతోడ
నపుడు తినిపించి రెల్ల కన్యలను సతులు.

ఉదయ మయ్యేసు కమల వియోగమునకు
సైప జాలని మిత్రబాష్పములు గాగ
తరులు గురియంగ, శూన్యపథంబు బట్టె
నందు నందున శోక రాగాంకురములు.

ఎ త్తయిన కొమ్మచెట్ల కాయ త్తపఱచి
రుయ్యేలలు కొన్ని; కాని శిష్యులును నాడు
గురుకుమారికినై యమర్చిరి యుయాల
నెక్కదాని వసంతుని మొక్కతోట.

నాటివేకువ కమల కన్నమ్ము బెట్టి
తెల్ల వారిన తన చెయి తీఱ దనుచు,
గురుసతీమణి పుత్రిక కురులు దువ్వి
వేణి నల్లె పైడి జడకుప్పెలు జతించి.

తనదు మెడ నున్న కాసుల దండ తీసి
కన్నె కంఠాన బెట్టి, గ్రక్కదలకుండ
చెంపలను దువ్వి రెప్పలన్ చెరుగు కాటు
కను పయట దిద్ది, పోయి రమ్మనుచు బంపె.

తోడి కన్నెలతో తమతోటలోన
వేసిన యుయాల నూగ నుల్లాసపడుచు
పోయె కమలయున్ పిఱుదులు రాయు వేణి
భరము సింగారమున కొకవన్నె నీయ.

ఆ యలివేణితో నటు లొయారపు కుల్కు-నడ లెలంగగా
పోయిన బాల లొక్కొ-కరు ముచ్చట తీఱగ నూగి, రంత యు
న్మాయితచి త్తయయ్యు కమలాంబయుయూలనునెక్కె-మాధవున్
పాయక యోరకంటగని బాగుగ నూచు మటంచుపల్కు-చున్.

మాధవుండును గురుసుకుమారి నూచె
నంత కంత కూపుల వేగ మతిశయింప,
చుక్క-లనుతన్నె కమ లంచు ప్రక్క-నున్న
కన్నె లఱచిరి; యప్పు డాక స్మికముగ.

ఆ యుయ్యాలయు రివ్వురివ్వున నభం బంటంగ బై కేగు చే
మో యై గిఱ్ఱున క్రిందకు న్నడివడెన్ పూబోణి వేణీభరం
బాయూపు న్వడి కంత మప్పు డురివేయన్ మా ర్తిడం బెట్టి చే
దోయి న్లంకెలు వడ్డ త్రాళ్ళ నడుమన్ తూగాడె నయ్యోవిధీ!

వేణి కంఠాన బిగియ పై జెనచుకొనిన
త్రాళ్ల వ్రేలాడు చెలి జూచి గొల్లుమనిరి,
యేడుపుల యెల్లు విని యిది యే మటంచు
కమల జననియు వచ్చె నక్కడకు వేగ.

తనకు శోభలు గూర్పవచ్చిన కుమా
చూడగా జాలనట్టి యా పాడునయ్యె
నంతలో బట్టి యాపి రా క్రాంతశోక
దూష్యమానమానసు లైన శిష్యబృం

MEMORIAL LIBRARY
V.R.NARLA
D.P.R.I.
Acc. No.
V.R.N

సకియ వేణిని కాలపాశంబు జేసి
శ్రుతులుతీసిన వీణియ గతి నొనర్చె,
నక్క టక్కట కొనిపోవు నంతకునకు
ఏమి నెపములు కనబడ వీ జగాన!

కడుపు ఛేదించు శోకంబు నుడుపలేక
యవయవములు నిశ్చేష్టము లయి పోకాల,
కన్నెపై బడె వచ్చిన కన్నతల్లి
మొదలు గొడ్డంట నటికిన కదళిమా ద్రి.

ఏమి చెప్పంగ గలమొ! కన్యామతల్లి
దాకొలుపుచు బోయిన విషాదంపు చిచ్చు
జనకుని వసంతుని, అనుంగు సఖు కుమారు,
అందఱకు ప్రాణ మగు పూర్ణ నాహరించె.

కన్నె మొగమున శోభలు కందలేదు,
పెదవి తాంబూలరాగంబు వదలలేదు,
కనుల కాటుకనిగ్గులు కమలలేదు,
పూర్ణ వచ్చెడు సరి కామె పుణ్య మేమొ!

లేదు లే దింక చెప్పజాలిన కథాంగ
మబల వ్రాసిన కృతి యసమా ప్తముగనె
యుండె నని పెక్కునాళ్లు శిష్యుండు పనవి
కలవరించె నను పలు కొకండు దక్క!

స మా ప్త ము

B(1)

A00AH02B112

BC

వెల రూ. 3.8

మనము ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనాపట్టిక

పుస్తకం సంఖ్య	AOUA102B112
పుస్తకం పేరు	కావ్యకుండిక
తారీఖు	31 December 2025
ముందు అట్ట	yes
వెనుక అట్ట	yes
మొత్తం పేజీలు	289
పెద్ద సైజు పేజీలు	no
ఖాళీ పేజీలు	94, 128, 224, 250,
లేవి పేజీలు	no
తయారు చేసినది	M. Raji
పేజీలు విరిచినది	M. Raji
స్కాన్ చేసినది	lavanya
పరీక్ష చేసినది	anusha
పేజీలు పరిచూసినది	
బైండింగు చేసినది	
ప్యాకింగు చేసినది	
పరిస్థితి	good